ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

ప్రభాత వార్త

శనివారం 02, అక్టోబర్ 2024 16 పేజీలు





## అంబరాన్నంటిన దీపావళి సంబరాలు

ఇంటింటా ఆనందోత్సవాలు


వ్యాపార కేంద్రాలలో లక్ష్మీపూజలు



వివరాలు లోపలి పేజీల్లో...

# సేవ్ 'షేవ్' భద్రాద్రి





- సేవ పేరుతో... వ్యక్తిగత ఆర్భాటాలు
- ఆదుకుంటారని సహకరిస్తే ... దాచుకున్నారా ?
- సొమ్మొకరిది.. సోకొకరిది
- దాతల సొమ్ముతో... సొంత వ్యాపార కార్యకలాపాలా..?
- వరద బాధితుల పేరుతో వసూళ్లు
- అభాగ్యుల దరిచేరని దాతల సాయం
- జనం సొమ్ముతో సొంత డప్పు
- మల్టీపర్పస్ బిల్డింగ్ పేరుతో మరో నాటకం
- సొంత నిధులతో నిర్మిస్తున్నట్లుగా బిల్డప్
- నిర్మాణ పనుల జాప్యం వెనుక కారణమేమిటి

## సేవ్ భద్రాద్రి చేతివాటంపై సర్వత్రా విమర్శలు

భద్రాచలం, ప్రభాతవార్త : దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రిలో ప్రజల మనోభావాలను ఆసరాగా చేసుకుని 2022 మూడవ త్రైమాసికంగా భద్రాచలంలో "సేవ్ భద్రాద్రి" పేరుతో ఒక కమిటీ ఏర్పాటు చేసి ఆ కమిటీకి ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ కమిటీ ద్వారా పట్టణంలో ప్రముఖులుగా పేరున్న కొంతమంది భద్రాద్రిలో నిత్యం సంభవించే ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయే కుటుంబాలను ఆదుకోవాలని, వారికి ఆపన్నహస్తంగా నిలబడాలని ఒక దృఢమైన సంకల్పంతో విశాల హృదయం కలిగిన భద్రాద్రి, సారపాక, ప్రముఖుల పరిచయాలు ఉన్న ఇతర ప్రదేశాల నుంచి సేవ్ భద్రాద్రి ఆశయాల గురించి తెలియజేస్తూ సుమారు రూ.36లక్షలు విరాళాలు సేకరించారు. తదనుగుణంగా మరొక సంవత్సరం కాలం తరువాత మరొక రూ.4లక్షలు విరాళాలు సమకూరాయి. అంటే సుమారు సేవ్ భద్రాద్రి కమిటీ వారి వద్ద ప్రజల నుంచి సేకరించిన సుమారు రూ.40లక్షలు నగదు ఉన్నట్లుగా కమిటీ సభ్యులే పత్రిక సమావేశాల ద్వారా తెలియజేసిన దాఖలాలు ఉన్నాయి. అయితే ఈ విధంగా సేకరించిన విరాళాలను సొంత అవసరాలకు వాడుకుంటూ భద్రాద్రిలో దాతల ద్వారా వసూలు చేసిన నిధులకు షేవ్ చేసినట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి.

8లో..



## ప్రతి విద్యార్థికి ఆంగ్లభాష పరిజ్ఞానం అందేలా చర్యలు

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

16వ పేజీలో...

## కుల గణనతో.. సామాజిక న్యాయం!



రాహుల్ చెప్పినట్లు సంఖ్యను బట్టి వాటా సాధ్యమేనా...!

ఈ నెల 6 నుంచి ప్రారంభం కానున్న కులగణన

దాదాపు 80,000 మందిని సర్వేకు వినియోగించనున్న ప్రభుత్వం

ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:

కులగణనతో సామాజికంగా రాజకీయ, ఉద్యోగ, విద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు జరుగుతాయా..! కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చెప్పినటల్లు కులాల వారీగా రాజకీయంగా, ఉద్యోగపరంగా, వారి వాటా వారికి దక్కుతుందా..! ఒక వేళ అలా జరిగితే నిజంగానే కులగణన సామాజిక విప్లవాన్ని తెచ్చినట్లే. రాష్ట్ర ప్రభుత్వం కులగణనను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటోంది.

2వ పేజీలో...

## జాతి ఐక్యతకు పునాదులు వేసిన వల్లభాయ్ పటేల్

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

16వ పేజీలో...



## పిల్లల సంరక్షణకు.. పక్కా చర్యలు

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ

16వ పేజీలో...




## కులగణనతో సామాజిక న్యాయం...!

(మొదటి పేజీ తరువాయి..)

ఉపాధ్యాయులతో పాటు ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఎంపిఓలు ఇలా అనేక శాఖల నుంచి మొత్తం దాదాపు 80వేల మందిని ఈ సర్వే నిర్వహించేందుకు ప్రభుత్వం వినియోగించనుంది. కుల గణన ఆధారంగా రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామపంచాయితీలు జెడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు రిజర్వేషన్లు మారిపోయే అవకాశాలు ఉన్నాయి. అధిక సంఖ్యాక వర్గాలకు అధిక శాతం స్థానాల్లో రాజకీయంగా ఎదిగేందుకు అవకాశాలు కలిగే అవకాశం ఉంటుందని తెలుస్తోంది.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కులగణనను ప్రతిష్టాత్మకంగా చేపడుతోంది. ఈ నెల 6 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కులగణన మొదలై మూడు వారాల్లో పూర్తి చేసేందుకు ప్రభుత్వం కార్యచరణను రూపొందించి అడుగులు వేస్తోంది. అయితే కులగణన తర్వాత ఏ కులం వారి సంఖ్య ఎంత ఉందో దాన్ని బట్టి రాష్ట్రంలో రాజకీయ రిజర్వేషన్లు గానీ, రాహుల్‌గాంధీ చెప్పినట్లు ఉద్యోగాల విషయంలో గానీ, సీట్ల కేటాయింపులు జరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు అంటున్నారు. ఆ విధంగా ఆయా సామాజిక వర్గాలకు వారి సంఖ్యను బట్టి వారి వాటాను అధికారంలోగాని ఉద్యోగాల్లో గాని ఇతర విషయాల్లో గాని వారి వాటాను వారికి ఇచ్చినప్పుడే దేశం బాగుపడుతుందని నిజమైన అభివృద్ధి ఏంటో తెలుస్తుందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ పదేపదే చెబుతున్నమాట. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కులగణన అనంతరం రాహుల్‌గాంధీ చెప్పిన విధంగా ఆయా వాటాలు ఆయా సామాజిక వర్గాలకు అందుతాయని ఆశించవచ్చా లేదా కేసీఆర్ హయంలో జరిపిన సకలజనుల సర్వే మాదిరిగా ఇది మరో ప్రయోగాత్మక సర్వేగా మిగిలిపోనుందా అనే చర్చ కూడా అప్పుడే




ప్రజల్లో మొదలైంది. వెనుకబడిన సామాజిక వర్గాలకు సరైన న్యాయం జరగాలంటే వారి సంఖ్యను బట్టి అన్ని రంగాల్లో వారి వాటా వారికి ఇస్తే నిజమైన అభివృద్ధి జరుగుతుందనే అంశంపై రాహుల్‌గాంధీతో పాటు అనేకమంది సామాజికవేత్తలు అదే అభిప్రాయాన్ని వెలిబుచ్చిన విషయం తెలిసిందే. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి గతంలో బిఎల్ఎఫ్ అనే పేరుతో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ ఏర్పాటులో ప్రధాన అంశం కూడా అదే. సామాజిక వర్గాల వారీగా వారి వారి సంఖ్యను బట్టి రాజ్యాధికారంలో వారి వాటా వారికి రావాలని ఉద్యోగ విద్య రంగాల్లో కూడా ఆయా రంగాల వారికి న్యాయం జరగాలని డిమాండ్‌తోనే బిఎల్ఎఫ్‌ను తమ్మినేని వీరభద్రం ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కులగణన ప్రతిష్టాత్మకంగా చేసి రాహుల్‌గాంధీ చెప్పిన విధంగా ఇతర సామాజిక వేత్తలు కోరుకుంటున్న విధంగానే అన్ని రంగాల్లో సంఖ్యను బట్టి ఆయా సామాజిక వర్గాలకు వారి వాటా వారికి చేరే విధంగా చేస్తే తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సరికొత్త రికార్డును నెలకొల్పినట్లు అవుతుందని పలువురు పేర్కొంటున్నారు.

## సైనిక సంక్షేమ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

### కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

### నిర్మాణ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో తనిఖీలు చేసిన కలెక్టర్

**ఖమ్మం, నవంబర్ 1, ప్రభాతవార్త:**



సైనిక సంక్షేమ భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచి, భవనాన్ని అందు బాటులోకి తేవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ జిల్లా సైనిక సంక్షేమ అధికారి కార్యాలయం సందర్శించి భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. భవనంలోని ప్రతి అంతస్తు కలియ తిరిగి పూర్తయిన పనులు, మిగులు పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. లిఫ్ట్ సామర్థ్యం, పనులన్ని ఎప్పటిలోగా పూర్తి చేసేది అధికారులను అడిగి తెలుసుకున్నారు. భవన ప్రవేశం రెండు వైపులా ఉండేలా చర్యలు తీసుకోవాలని, భవనంపైన చిన్న చిన్న కార్యక్రమాలు జరుపుకునేలా తీర్చిదిద్దాలని కలెక్టర్ అన్నారు. మొదటి, రెండు అంతస్తులో చిన్న చిన్న పనులు వెంటనే పూర్తి చేసి అప్పగించాలన్నారు. అధికారులు పనుల పురోగతిపై పర్యవేక్షణ చేయాలన్నారు. కలెక్టర్ తనిఖీ సందర్భంగా జిల్లా సైనిక సంక్షేమ అధికారి చంద్రశేఖర్, అధికారులు తదితరులు ఉన్నారు.

# అంబరాన్నంటిన దీపావళి సంబరాలు

### ఇంటింటా ఆనందోత్సవాలు

### వ్యాపార కేంద్రాలలో లక్ష్మిపూజలు

**ఖమ్మం కల్చరల్, నవంబర్1, ప్రభాతవార్త:**

చైతన్య దీప్తి దీపావళి పండుగ సంబరాలు నగరంలో అంబరాన్నింటాయి. చీకటిని పారద్రోలి వెలుగులు తెచ్చే పండుగగా విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. దీపామాలికల శోభతో వెలుగొందే గృహంగణాలు ఆనంద కోలాహలంతో వెల్లువిరిశాయి. అబాలగోపాలం, నూతన వస్త్రాల రెపరెపలు, పిండివంటల ఘుమఘుమలు, బాణసంచా చప్పుళ్ళ ఈ దివ్య దీపా సోయగాలతో గృహాలు కళకళలాడాయి. దీపావళికి ధేధావ్యమైన దివ్యకాంతుల దీపాలను అలంకరించి బాణసంచా కాలుస్తూ అందరు అమిత ఆనందం పొందారు. బ్రహ్మపిత ఈశ్వరీబాయి విశ్వవిద్యాయం ఆధ్వర్యంలో బ్రహ్మకుమారీ లు దీపావళి వేడుకలను ఘనంగా జరిపారు. చీకటిని పారద్రోలి ఏడాదంతా వెలుగులో జీవించాలంటూ ఆకాంక్షిస్తూ ప్రజలు





తమ ఇండ్లను, కార్యాలయాలను, దుకాణాల సముదాయాలను విద్యుత్ దీపాలతో సర్వంగా సుందరంగా అలంకరించారు. ఎస్ఆర్‌బిజిఎన్ఆర్ కాలేజి మైదానంలో ఏర్పాటు చేసిన మందుల షాపులు కిటకిటలాడాయి, దీపావళిన ప్రత్యేకంగా ఇంటితో పాటుదుకాణాలను మామిడి తోరణాలు, కొబ్బరి మట్టలు, పూలు, రంగురంగుల విద్యుత్ దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు. వ్యాపారులు తమ వ్యాపారం సవ్యంగా సాగాలని లక్ష్మీదేవికి పూజలను ఘనంగా నిర్వహించారు. టపాకాయల చిటపటలు, తుటాలుగా పేలిన లక్ష్మిబాంబులు, తారా జువ్వాలతో చిన్నపెద్ద కలిసి ఉత్సవంతో టపాసులు పేల్చారు. దీపావళి సందర్భంగా నగరంలోని భక్తులు దేవాలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు జరిపారు. భక్తుల రద్దీతో దేవాలయాలు కిటకిటలాడాయి. జాయ్ ఫ్యామిలీ కిట్టి ,బిజెపి కార్యకర్తల ఆధ్వర్యంలో దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. దీపాలను వెలిగించి ,టపాసులు కాల్చారు.

## ఇంటింటి సర్వే తప్పిదాలు లేకుండా పక్కాప్రణాళికతో నిర్వహించాలి

### సమగ్ర కుటుంబ సర్వే గురించి ఆర్పీసికి ఆశ వర్కర్స్‌కి శిక్షణ

### అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ అధికారులకు ఆదేశాలు

**ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 1, ప్రభాతవార్త:**



నగరపాలకసంస్థ పరిధిలో ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ కుల వివరాల కోసం సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సక్రమంగా నిర్వహించాలని శుక్రవారం అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్ మున్సిపల్ అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ సందర్భంగా డిపిఆర్‌సి భవనంలో అసిస్టెంట్ మున్సిపల్ కమీషనర్, ఆర్వో, ఆర్ఐలతో కలిసి ఆర్పీకి ఆశ వర్కర్స్‌కి ట్రైనింగ్ ప్రోగ్రాం ఏర్పాటు చేసి వారికి సర్వే ఎలా నిర్వహించాలి ఎలాంటి ప్రణాళికలు నిర్వహించి ఏ ఒక్క గృహం సైతం తప్పిపోకుండా పక్కా ప్రణాళికలతో పరిశీలించి హౌస్ లిస్ట్ ఏర్పాటు చేసుకొని ఎలాంటి గందరగోళం లేకుండా జాగ్రత్తలు తీసుకొని సర్వే పూర్తి చేయాలని ఆర్వో, ఆర్ఐల మున్సిపల్ అధికారుల కోఆర్డినేట్ చేసుకొని పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్, ఆర్ఓ, మరియు ఆర్ఐలు, ఆర్పీలు, మెప్మా అధికారులు, ఆశావర్కర్స్ పాల్గొనడం జరిగింది.

# ప్రియదర్శిని కళాశాలలో వికీపిడియా ప్రాజెక్ట్‌లపై అవగాహన

**ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 1, ప్రభాతవార్త:**

ప్రియదర్శిని మహిళల సాంకేతిక కళాశాలలో ఐఐఐటి హైద్రాబాద్ వారిచే వికీపీడియా ప్రాజెక్ట్‌పై ఒక రోజు అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగిందని కళాశాల ఛైర్మన్ తెలిపారు. కృపాల్ కశ్యప్ ప్రోగ్రామ్ మేనేజర్ ఐఐఐటి హైద్రాబాద్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థినులతో మాట్లాడుతూ ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హైద్రాబాద్ తెలుగు, హిందీ భాషల వికీపీడియాతో ప్రారంభించి భారతీయ బాషా వికీపీడియాలతో కంటెంట్‌ను మెరుగుపర్చడానికి ప్రాజెక్ట్ ఇండిక్‌వికీని ప్రారంభించిందని వికీపీడియా అనేది వెబ్‌లో ఎన్సైక్లోపీడిక్ నాలెడ్జ్ ఎడ్యుకేషన్, ఇ-లిటరసీ ప్లాట్‌ఫామ్‌లో అత్యంత విస్తృతంగా ఉపయోగించే వనరు. ఇది ఆంగ్లంలో మాత్రమే 5 మిలియన్లకు పైగా



కథనాలతో కూడిన ఉచిత ఆన్‌లైన్ ఎన్సైక్లోపీడియా అని భారతదేశంలో 90శాతం మంది ప్రజలు తమ మాతృభాష లేదా హిందీలో చదవగలరని వారి కోసమే ప్రాంతీయ భాషలో కథనాలను సేకరించడమే లక్ష్యమని తెలిపారు.తెలుగు వికీపీడియా ప్రాజెక్ట్‌ని నాలుగు విభాగాల కింద ముందుకు తీసుకెళ్లాలని నిర్ణయించారని కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కంటెంట్ డెవలప్‌మెంట్ రిసోర్స్ డెవలప్‌మెంట్ టెక్నికల్ రీసెర్చ్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ కాటేపల్లి నవీన్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులకు పరిశోధన చాలా ముఖ్యం ఎందుకంటే విద్యావేత్తలు, కెరీర్‌లు వ్యక్తిగత ఎదుగదల అకడమిక్ ఆధారాలతో సహా జీవితంలోని అనేక రంగాల్లో అన్వయించగల నైపుణ్యాలు జ్ఞానాన్ని అభివృద్ధి చేయడంలో ఇది వారికి సహాయపడుతుందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.గోపాల్ మాట్లాడుతూ విద్యలో ప్రాంతీయ భాషలపై పరిశోధన విద్యార్థులకు యాక్సెస్ చేరికను మెరుగుపర్చడంలో భాషా వైవిద్యాన్ని ప్రోత్సహించడంలో సహాయపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## బంజారా భవనంలో బంజారా హ్యాండ్‌క్రాఫ్ట్ మేళా

**ఖమ్మం కల్చరల్, నవంబర్ 1, ప్రభాతవార్త:**

ఖమ్మంనగరం బంజారా భవనంలో దేవరకొండ ప్రాంతానికి చెందిన సునావత్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బంజారా హ్యాండ్ క్రాఫ్ట్ మేళాను శుక్రవారం ఖమ్మం జిల్లా బంజారా పెద్దలు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంతరించిపోతున్న బంజారా సాంస్కృతి సాంప్రదాయాలు కాపాడే విధంగా బంజారాలు ధరించే వస్త్రాలను ఎటువంటి యంత్రాల సహాయం లేకుండా మిషన్ కుట్టు లేకుం డా బంజారా ఆడబిడ్డలు స్వయంగా వారి చేతులతో తయారుచేసిన పనిముట్లను ఆ తరం నుండి ఈతరం వరకు ఉపయోగపడేలా అందు బాటులోకి తీసుకురావడం అభినందించ తగిన విషయం అన్నారు. కావున మన బంజారా బిడ్డను ఆదరించి ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా బంజారా నాయకులు బానోత్ కిషన్‌నాయక్, బిక్షపతిరాథోడ్, హెచ్‌బి నాయక్, డిఈ వెంకట్రామ్ నాయక్, శివలాల్ నాయక్, ధరావత్ రామ్మూర్తి నాయక్, ఏఈ రాందాస్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డు ఆఫీసర్ల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తాం..

**- పోలీస్ శాఖలో క్రమశిక్షణ, సమయపాలన చాల ముఖ్యం**
**- హోంగార్డు ఆఫీసర్ల ఆత్మీయ సమావేశంలో పోలీస్ కమీషనర్**

క్రైమ్ ఖమ్మం నవంబర్, ప్రభాతవార్త : పోలీస్‌శాఖలో విధులు నిర్వహించే హోంగార్డు ఆఫీసర్ల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తామని పోలీస్ కమీషనర్ సునీల్ దత్ అన్నారు. శుక్రవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్



కళ్యాణ మండపంలో హోంగార్డు ఆఫీసర్ల శాఖపరమైన సమస్యలు నేరుగా తెలుసుకునేందుకు ముఖాముఖి కార్యక్రమం ఏర్పాటు చేసి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హోంగార్డు ఆఫీసర్లను ఉద్దేశించి



పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ... పోలీస్ శాఖలో కీలకమైన బాధ్యతలు నిర్వహిస్తున్న హోంగార్డు ఆఫీసర్ల సమస్యలను తన పరిధిలో చేయగల సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా రావలసిన ఇతర సమస్యలపై ఉన్నతాధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. శాంతి భద్రతల సమస్య తలెత్తినప్పుడు, విధి నిర్వహణలో పోలీసులకు సహాయకారిగా ఉండే హోంగార్డు ఆఫీసర్లకు వ్యక్తిగత క్రమశిక్షణ, సమయపాలన చాలా ముఖ్యమని అన్నారు. హోంగార్డులు తన దృష్టికి తీసుకొచ్చిన హస్పిటల్ ట్రీట్మెంట్ రాయితీ, కాలేజ్ ఫీజులలో రాయితీల కోసం సంబంధిత యాజమాన్యంతో మాట్లాడి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. పోలీస్ శాఖలో బాధ్యతాయుతమైన విధులు నిర్వహిస్తున్న హోంగార్డు ఆఫీసర్లు తమ సమస్యల




పరిష్కారానికి సరైన మార్గంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. క్రమశిక్షణ కలిగిన పోలీస్ శాఖలో నిబంధనలు అతిక్రమించి క్రమశిక్షణ ఉల్లంఘనకు పాల్పడవద్దని సూచించారు. హోంగార్డు విభాగం నియమ, నిబంధనలు ఈ సందర్భంగా వివరించారు. అనంతరం హోంగార్డు ఆఫీసర్ల విశ్రాంతి కోసం నిర్మిస్తున్న బ్యారక్‌ను సందర్శించి నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా హోంగార్డు ఆఫీసర్లు పోలీస్ కమీషనర్ కి వినతుల పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన పోలీస్ కమీషనర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్ రావు, ఎస్బీ ఏసీపీ సాంబరాజు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## విద్యార్థుల మెస్‌చార్జీల పెంపు అభినందనీయం



రఘునాథపాలెం, నవంబర్ 1, ప్రభాతవార్త: గత కొన్ని సంవత్సరాలుగా అలుపెరగని మెస్‌చార్జీలతో పిల్లలకు పౌష్టికాహారం కష్టంగా ఉన్న సందర్భంలో ప్రభుత్వం కొత్తగా మెస్‌చార్జీలు పెంచటం అనేది అభినందనీయమన్నారు.అందుకుగాను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,ఉపముఖ్యమంత్రి ఆర్థికశాఖమంత్రి అయిన భట్టి విక్రమార్కకు, బిసి వెల్ఫేర్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్‌కు మహాత్మజ్యోతిరావుపూలే రఘునాథపాలెం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ముఖ్యంగా విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రోడ్డుప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

కూసుమంచి, నవంబర్ 1 (ప్రభాతవార్త)



: కూసుమంచి మండలం చేగొమ్మ క్రాస్‌రోడ్డు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలు జీళ్లచెరువు గ్రామానికి చెందిన కత్తి భీష్మా కూసుమంచినుంచి ద్విచక్రవాహనంపై జీళ్లచెరువు వస్తుండగా ఖమ్మంనుంచి కూసుమంచివైపు వెళుతున్న ఆటోను ఢీ కొట్టాడు. దీంతో భీష్మా తలకు తీవ్రగాయమై రక్తస్రావం అవుతుండగా స్థానికులు 108కు సమాచారం అందించారు. వెంటనే అంబులెన్స్ సిబ్బంది క్షతగాత్రునికి ప్రథమ చికిత్స చేసి ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుని ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం.

## వ్యక్తి మిస్సింగ్ కేసు నమోదు

చంద్రుగొండ, నవంబర్ 1 - ప్రభాతవార్త:



వ్యక్తి మిస్సింగ్‌పై శుక్రవారం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కతనం ప్రకారం... గుర్రంగూడెం గ్రామానికి చెందిన బానోత్ బద్య ఇంటి నుంచి సామాన్ల కోసం బయటికి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గ్రామాల్లో, బందువుల ఇళ్లల్లో వెతికినా ఆచూకి లభించలేదు. దీంతో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై స్వప్న మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తును చేపట్టారు.

## పంచారామాలకు ప్రత్యేకబస్‌లు :డిఎం

మధిర,నవంబర్1(ప్రభాతవార్త

కార్తీకమాసంలో పంచారామ పుణ్యక్షేత్రాలను,అన్నవరం,అరుణాచలం క్షేత్రాలను దర్శించుకునేందుకు వీలుగా ప్రతి ఏడాదిలాగే ఈమాసంలో కూడా ప్రత్యేక బస్‌లను నడుపుతున్నట్లు మధిర డిపో మేనేజర్ డి.శంకర్‌రావు తెలిపారు. ఈనెల 3,10,17,24 తేదీలలో బస్‌లను నడుపనున్నట్లు తెలిపారు. మధిర నుండి అన్నవరంకు రూ.670లు ఛార్జీగా, పంచారామాలకు రానుపోను రూ.1530లు నిర్ణయించినట్లు డిఎం తెలిపారు. అలాగే 40మంది భక్తులు ఉన్నట్లైయితే వారు అడిగిన తేదీలలో పుణ్యక్షేత్రాలకు అరుణాచల గిరిప్రదక్షిణకు కూడా మధిర నుండి బస్సులను ఏర్పాటుచేస్తామన్నారు. ఇతర వివరాలకు 9959225961,9491357479లను సంప్రదించాలని డిఎం కోరారు.

## సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ భావితరాలకు స్ఫూర్తిదాయకం



క్రైమ్ ఖమ్మం నవంబర్, ప్రభాతవార్త : సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ భావజాలం భావితరాలకు స్ఫూర్తిదాయకమని అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్ ప్రసాద్‌రావు అన్నారు. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘన నివాళి అర్పించారు. పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన సేవల్ని గుర్తు చేసుకుంటూ జాతి సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ డీసీపీ మాట్లాడుతూ....దేశాన్ని ఏకం చేసిన గొప్ప వ్యక్తికి నివాళులు అర్పించేందుకు భారత ప్రభుత్వం అక్టోబర్ 31ని రాష్ట్రీయ ఏక్తా దివస్/జాతీయ ఐక్యతా దినోత్సవంగా ప్రకటించిందని అన్నారు. కష్టపడితే ఏదీ అసాధ్యం కాదని ఆయన నిరూపించారని, దేశం విచ్ఛిన్నం కాకుండా కాపాడిన ఘనత పటేల్‌కే దక్కుతుందని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు కామరాజు, శ్రీశైలం, సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ పోటీలో ప్రతిభ చాటిన క్రీడాకారిణిని అభినందించిన పోలీస్ కమీషనర్

క్రైమ్ ఖమ్మం నవంబర్, ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ (గుంటూరు) లో జరిగిన 35వ సౌత్



జోన్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో మిడ్‌లే రిలేలో పాల్గొని 3వ స్థానం సాధించి సత్తా చాటిన ఖమ్మం యూనిట్ హోంగార్డు రహీమ్ కుమార్తె షేక్ ఆఫ్రీన్‌ను పోలీస్ కమీషనర్ సునీల్ దత్ అభినందించారు. ఖమ్మం అథ్లెటిక్స్ కోచ్ గౌస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న షేక్ ఆఫ్రిన్ హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీ గ్రౌండ్స్‌లో జరిగిన 10వ తెలంగాణ స్టేట్ యూత్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్, హనుమకొండ జెఎన్ స్టేడియంలో జరిగిన 10వ తెలంగాణ రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్, కరీంనగర్ ప్రాంతీయ హాస్టల్‌లో జరిగిన 9వ తెలంగాణ రాష్ట్ర సౌత్ జోన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్స్ 200, 400 మీటర్లలో ట్రిబుల్ జంప్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలలో పాల్గొని ప్రతిభ చాటి పతకాలను సాధించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సురేష్ పాల్గొన్నారు.

## చిన్నజీయరు స్వామి జన్మదిన వేడుకలు

ఖమ్మం కల్చరల్, నవంబర్ 1, ప్రభాతవార్త:



శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నశ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామి వారి జన్మదినం సందర్భంగా వికాస తరంగిణి, ఖమ్మంజిల్లా ఆధ్వర్యంలో కాల్వొడ్డు, మోతీనగర్, ఎంఎస్ఆర్ ఫంక్షన్‌హాల్ సమీపంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ స్వామి వారికిజన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామివారి దివ్యశాసనములతో అనేక మంది భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్వామివారి కృప ఆశీస్సులు ఎల్లవేళలా భక్తులపై ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగణి ఖమ్మం అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు, 35వ డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకటరావు, కనకదుర్గ, కేసా సత్యం, వాణి, కృష్ణ ప్రసాద్, లక్ష్మీనారాయణ, కొంతం లక్ష్మణ్, పావని, బేబి రాణి, తాయారమ్మ, వికాస తరంగణి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనదారునిపై కేసు నమోదు

కూసుమంచి, నవంబర్ 1 (ప్రభాతవార్త) :

ద్విచక్రవాహనదారునిపై కేసునమోదైన ఘటన శుక్రవారం కూసుమంచి పోలీసుస్టేషన్‌లో చోటుచేసుకుంది. వివరాలు జీళ్లచెరువు గ్రామానికి చెందిన ఐతగాని వీరాంజనేయులు, అంబాల రాంబాబులు గురువారం తమ ద్విచక్రవాహనం టీఎస్ 04 ఎఫ్‌డీ 5074 నంబర్ బండిపై అగ్రహారం పనిమీద వెళ్లి జీళ్లచెరువు వస్తుండగా అదేరోజు సాయంత్రం 7గంటల సమయంలో జీళ్లచెరువు వెంకటేశ్వరస్వామి గుడి సమీపంలోకి రాగానే జీళ్లచెరువు గ్రామానికి చెందిన గండికొండ సాయి తన టీఎస్ 04 ఈపీ 1519 నంబర్‌గల బండిపై అతివేగంగా, అజాగ్రత్తగా వాహనం నడుపుకుంటూ వచ్చి వీరాంజనేయులు వాహనానికి ఢీకొనగా వీరాంజ నేయులు, రాంబాబులకు గాయాలైనాయి. వెంటనే స్థానికులు 108కు సమాచారం అందించగా, ప్రథమ చికిత్స అనంతరం క్షతగాత్రులను ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మెరుగైన చికిత్స కోసం బాధితులను ప్రైవేటు ఆసుపత్రికి తరలించినట్లు రాంబాబు భార్య పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.




# విద్యార్థులకు ఫ్యూరిఫైడ్ క్లోరినేట్ తాగునీరు అందించాలి

**-ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు శుభ్రమైన ఆహారం అందించాలి**

**-ఏకలవ్య పాఠశాలను సందర్శించిన డీఎం అండ్ హెచ్‌వో భాస్కర్‌నాయక్**

*దుమ్ముగూడెం,(ప్రభాతవార్త) ::*

దుమ్ముగూడెం మండల పరిధిలోని ఏకలవ్య పాఠశాలను భద్రాద్రికొత్తగూడెం జిల్లా డీఎం అండ్ హెచ్‌వో డా.భాస్కర్‌నాయక్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా.బాలాజీనాయక్ నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ ప్రోగ్రాం అధికారి డా.మధువరణ్‌లు శుక్రవారం సందర్శించారు. ఇటీవల ఏకలవ్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్వరాలు భారిన పడిన సందర్భంగా డీఎం అండ్ హెచ్‌వో ఏకలవ్య పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటగది, పిల్లల డార్మెటరీస్ చిక్రోం,



టాయిలెట్స్ హాస్టల్ పరిసర ప్రాంతాలను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. సిక్ రూమ్‌లో ఉన్న విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపల్ సిబ్బందితో డీఎం అండ్ హెచ్‌వో మాట్లాడుతూ ... విద్యార్థులకు ప్యూరిఫైడ్ లేదా క్లోరినేట్ చేసిన నీటిని మాత్రమే అందించాలని తాజా అయిన ఆహారం నీటినే విద్యార్థులకు అందించి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించాలని సిబ్బందికి తెలిపారు. విద్యార్థులతో మాట్లాడుతూ ... ఆహారం తీసుకునేటప్పుడు బాత్రూంకు వెళ్ళి వచ్చిన తరువాత సబ్బుతో చేతులను శుభ్రపరచుకోవాలని, ఆరోగ్యపరమైన ఏ సమస్య వచ్చినా హాస్టల్‌లో ఉన్న ఏఎన్ఎంకు తెలిపి సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చి వైద్యపరీక్షలు చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా హాస్టల్స్ పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని, శానిటేషన్‌పై హాస్టల్ సిబ్బంది దృష్టి సారించాలని సిబ్బందికి తెలిపారు.

**-దుమ్ముగూడెం పీహెచ్‌సీ సందర్శన :** డీఎం అండ్ హెచ్‌వో భాస్కర్‌నాయక్ ఏకలవ్య పాఠశాలను పరిశీలించిన అనంతరం దుమ్ముగూడెం పీహెచ్‌సీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈడీడీ క్యాలెండర్, డెలివరీ రూమ్, వార్డురూం, ల్యాబరేటరీలను పరిశీలించి ఆసుపత్రులో ఉన్న రిజిష్టర్‌లను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు గర్భిణీ స్త్రీలకు అందించే వైద్య సేవలపై వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం పీహెచ్‌సీ వైద్యాధికారి డా.పుల్లారెడ్డి, సూపర్‌వైజర్ ఈశ్వరమ్మ, వైద్యఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేను పరిశీలించిన భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం

*దుమ్ముగూడెం,(ప్రభాతవార్త) ::*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య,ఉపాధి రాజకీయ, కులసమగ్ర సర్వేను భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు దుమ్ముగూడెంలో పర్యటించి పరిశీలించారు. సీతారాంపురంలో జరుగుతున్న ఇంటింటి సర్వేను పరిశీలించి సర్వే చేస్తున్న సిబ్బందికి పలు సూచనలు, సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్, గిర్దావర్‌లు కల్లూరి వెంకటేశ్వరరావు, నర్సింహారావు, పలువురు సర్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోల్‌కత్తా జూనియర్ డా.అభయ ఘటనపై సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవాలి

*చర్ల, (ప్రభాతవార్త) :*



గత రెండు నెలల కిందట కోలకత్తాలోని ఆర్‌జీకార్ హాస్పిటల్‌లో జరిగిన అభయ ఘటనపై సుప్రీంకోర్టు సీబీఐలు సోద్యం చూస్తున్నాయని దోషులను శిక్షించకుండా కాపాడే మార్గం ఎంచుకుంటున్నాయని దీనిని ఖండిస్తూ భారత కార్మిక సంఘాల సమైఖ్య ఐఎఫ్‌టీయూ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా చర్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ట్రైనీనర్స్‌లు, వర్కర్స్‌లతో ప్రచారం నిర్వహించారు. అనంతరం ఏఐటీఎఫ్ ఆల్ ఇండియా ట్రైబల్ ఫోరం జిల్లా నాయకులు గొంది ముయ్యన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు ముసలి సతీష్ మాట్లాడుతూ .. మానవతా ధృక్పథంతో రోగులు సేవ చేయాలని ఉద్దేశ్యంతో వైద్య వృత్తిని నమ్ముకుని సేవ చేస్తున్న అభయపై కొంతమంది యాజమాన్యం వారి దోపిడిని ఎక్కడ బయటపెడుతుందనని భయంతో అతి దారుణంగా కిరాతకంగా హత్య చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఆ ఘటనకు కారకుడైన ప్రిన్సిపల్‌ని మరి కొంతమందిని వదిలిపెట్టి అక్కడ ఉండే ఒక మందు తాగే యువకుడిని కేసులో ఇరికించి చేతులు దులిపేసుకోవాలని చూస్తుందని అన్నారు. కార్మిక మహిళా ఉద్యోగులకు రక్షణ కల్పించాలని కోరారు. వర్కర్స్, ట్రైనీ నర్సులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డ్‌లో నాగుపాము కలకలం

*బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):*



బూర్గంపహాడ్ మండల కేంద్రములో గల మార్కెట్ యార్డ్ నందు శుక్రవారం నాగు పాము కనిపించడంతో హమాలీలు భయాందోళన చెందారు. నాగరాజు వెంటనే బూర్గంపహాడ్ స్నేక్ క్యాచర్ అయిన షౌకత్ అలికి ఫోన్ చెయ్యగా తక్షణమే స్పందించి అక్కడకు చేరుకుని నాగు పామును బంధించి గ్రామస్తుడైన నాసిర్, నాగరాజులతో కలిసి షౌకత్ దానిని అడవిలో వదిలేయడం జరిగింది. హమాలీలు, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, (ప్రభాతవార్త) :*



భద్రాచలం శ్రీసీతారామ చంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహావచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోక్త్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణిక, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్ఛరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## వెలుగులు చిమ్మిన దీపావళి

**-మండల వ్యాప్తంగా ఘనంగా దీపావళి వేడుకలు**

*బూర్గంపహాడ్ (ప్రభాతవార్త):*



బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా దీపావళి వేడుకలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. తిథుల ప్రకారం శుక్రవారం కూడా రావడంతో రెండు రోజులపాటు ఈ దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శైవ క్షేత్రాలలో మహిళలు దీపారాధన గావించారు. మండల వ్యాప్తంగా ప్రతి ఇంటి ముందు దీపాలలంకరణతో దీపాలను వెలిగించి టపాసులు కాల్చారు. ప్రతి ఇంటిలోను వెలుగులు వెదజల్లిన ఈ దీపావళి, పిల్లలు పెద్దలు మహిళలు అనే తేడా లేకుండా ఇంటికి వెళ్లి ఉపాధి ఆనందోత్సాహాల నడుమ దీపావళి వేడుకలలో బాణాసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. శ్రీ కృష్ణుడు, సత్యభామ స్నేహితుడై నరకాసురుని వధించడం అమావాస్య చీకటిని జయించిన రోజుగా భావిస్తూ దీపావళి జరుపుకోవడం మనకు ఆనవాయితీగా వస్తుంది. ఈ పండుగను ఐదు రోజులపాటు నిర్వహిస్తారు.

## లేబర్‌బోర్డు ద్వారా మంజూరైన నిధి అందజేత

*భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త) :*



శ్రీవేంకటేశ్వర కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ భద్రాచలం కార్యాలయంలో సర్వసభ్య సమావేశం చాట్ల శ్రీను అధ్యక్షతన శుక్రవారం జరిగింది. గత సంవత్సరం మరణించిన రాగోలు రమణాచారి కుటుంబసభ్యులకు లేబర్ బోర్డు ద్వారా మంజూరైన రూ.1,30,000లను కుటుంబసభ్యులకు యూనియన్ సభ్యులు అందజేశారు. అనంతరం యూనియన్ నిర్మాణానికి రూ.5వేల రమణాచారి పేరు మీద భార్య రాగోలు శాంత యూనియన్‌కు విరాళం ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు మధుసూదనాచారి మాట్లాడుతూ .. యూనియన్‌లో జరిగే ప్రతి కార్యక్రమం సభ్యుల దృష్టికి వెళ్ళాలని, దానికి కమిటీ సభ్యులు కృషి చేయాలని అన్నారు. అనంతరం ప్రధాన కార్యదర్శి అప్పారి రాము మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకంకు ప్రతి ఒక్కరూ ధరఖాస్తు చేసుకోవాలని, తద్వారా లోన్ పొంది జీవనోపాధి మెరుగుపరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వ్యవస్థాపకులు అనుగోజు నాగభూషణం, గౌరవ సలహాదారులు బొడ్డోజు శ్రీను, ఉపాధ్యక్షుడు ఇల్లా సత్యనారాయణ, సహాయ కార్యదర్శి చాట్ల శ్రీను, కోశాధికారి కదార్ల రామ్మోహన్, కమిటీ మెంబర్స్ కడకుదు హరిబాబు, అరటికట్ల రాంబాబు, తాళబత్తుల అనిల్‌కుమార్, అనుగోజు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధితుడికి ఆర్థిక సహాయం

*చర్ల, (ప్రభాతవార్త) :*

చర్లలోని పూజారిగూడెంకు చెందిన పున్నం రాంప్రసాద్‌కు ఇటీవల రోడ్డు ప్రమాదంలో తలకు తీవ్రగాయం అవ్వగా హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రుకు తరలించి సర్జరీ చేశారు. ఈ తరుణంలో వైద్యఖర్చుల నిమిత్తం మీ కోసం మేమున్నాం సంస్థ ఆధ్వర్యంలో ఫండ్ రైజింగ్ పోస్టు పెట్టి రూ.12వేలను సేకరించి బాధితుడి కుటుంబసభ్యులకు సంస్థ ఉపాధ్యక్షుడు దొడ్డి తాతారావు చేతులమీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ చైర్మన్ నీలి ప్రకాష్ మాట్లాడుతూ .. పేదవారు కష్టాల్లో ఉన్నప్పుడు, మిత్రులందరూ ఏకమై తలా ఒక చెయ్యి వేస్తే ఎంతటి కష్టానైనా అవలీలగా అధిగమించవచ్చునని అన్నారు. దాతలు మరింత విరివిగా స్పందిస్తే బాటుందని కోరారు. ఈ కార్యక్రమంలో దొడ్డ ప్రభుదాస్, గూడపాటి రంజిత్‌కుమార్, దొడ్డి సూరిబాబు, కవ్వాల రాము, ఇస్సారపు స్వామి, దొడ్డి రామ్మోహన్, జీ.ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీపీఐ జిల్లా కౌన్సిల్ సమావేశం - హాజరుకానున్న ఎమ్మెల్యే కూనంనేని

*కొత్తగూడెం, నవంబర్ 1 - ప్రభాతవార్త:*

భారత కమ్యూనిస్టు పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కౌన్సిల్ సమావేశం శనివారం కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని పాల్వంచ సీపీఐ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు భాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అయోధ్య పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశంలో సీపీఐ వంద సంవత్సరాల వేడుకలు, 2025 పార్టీ సభ్యత్వం, పునరుద్ధరణ, భవిష్యత్ కర్తవ్యాలు, శాఖలు, మండలాల పార్టీ ప్రజాసంఘాలు తదితర వాటిపై చర్చించనున్నట్లు తెలిపారు. సభ్యులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

## ఘనంగా బొమ్మల కొలువు

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 1 - ప్రభాతవార్త:*



దీపావళి పండుగ సందర్భంగా పట్టనంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా ప్రజలు తమ ఇళ్లల్లో బొమ్మల కొలువును ఏర్పాటు చేసుకున్నారు. బూడిదగడ్డలోని ఓ ఇంట్లో బొమ్మరిల్లు వేడుకలు ఘనంగా జరిగాయి.

## అర్హులైన వారందరికి ఆరు గ్యారెంటీలు



*కామేపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:*

అభివృద్ధి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని శాసన సభ్యులు కోరం కనకయ్య,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్,సొసైటీ చైర్మెన్లు పుచ్చకాయల వీరభద్రం,ధనియాకుల హనుమంతరావు,వైఎస్ చైర్మెన్ గుజ్జర్లపూడి రాంబాబు అన్నారు.కామేపల్లి రైతు వేదికలో కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు 10మందికి రూ.10లక్షల 1వెయ్యి 10లు, సీఎం సహాయ నిధి లబ్ధిదారులు 9మందికి రూ.17లక్షల 64వేలు చెక్కులను ఆయన శుక్రవారం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ .గతంలో తాను శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు ఇల్లందు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని ఇప్పుడు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నెంబర్ వన్ నియోజకవర్గంగాతీర్చిదిద్దుతానని ఆయన స్పష్టం చేశారు. .తహాశీల్దార్ సిహెచ్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపిడివోజి.రవీందర్,ఏవో బి.తారాదేవి,ఆర్ఐ సక్రునాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నర్సింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, రామ్‌రెడ్డి జగన్నాథ్‌రెడ్డి,సునీతలక్ష్మీనారాయణ,మాజీ ఎంపీపీ జర్పుల లక్ష్మణ్‌నాయక్,నల్లమోతు వెంకటనర్సయ్య,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ,దేవెండ్ల రామకృష్ణ,అజ్మీర రాందాసు నాయక్,అజ్మీర అర్జున్,దొడ్డిగర్ల సుందరం,రాయల లక్ష్మయ్య,అజ్మీర పాపియా,అజ్మీర కృష్ణ,భూక్యా సీతారాములు,గండు సాగర్,అజ్మీర శివ, పాల్గొన్నారు.

## మండల పంచాయితీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులుగా ఫజల్

*కామేపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:*



కామేపల్లి మండల పంచాయితీ కార్యదర్శుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారం ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు.గౌరవాధ్యక్షులు జి.శంకర్ (కొమ్మినేపల్లి), అధ్యక్షులుగా ఎండి ఫజల్ (రుక్కితండా), ఉపాధ్యక్షులుగా బి.ప్రవీణ్ (గోవింద్రాల), మహిళా ఉపాధ్యక్షులుగా ఎస్.అనిత (పాతలింగాల), ప్రధాన కార్యదర్శిగా జె.రాంలాల్ (కెప్టెన్ బంజర), కోశాధికారిగా నాగేంద్రబాబు (టేకులతండా)లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. నూతన కార్యవర్గాన్ని ఎంపీడీవో జి.రవీందర్, ఎంపీవో పి.ప్రభాకర్‌రెడ్డిలు అభినందించారు.ఈ సందర్భంగా శాలువా కప్పి అభినందించారు. తమ కృషికి అందరు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు ఎం. యాకయ్య, ఆర్. నరసింహ, వత్సవాయి రవికుమార్,నాగలక్ష్మి,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి సర్వేను పరిశీలించిన కలెక్టర్



*పాల్వంచ టౌన్, నవంబర్ 1 - ప్రభాతవార్త:*

మండలంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని కలెక్టర్ జితేష్ వి పాటిల్ పరిశీలించారు. పునకుల పంచాయతీలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని కలెక్టర్ సందర్శించారు. ప్రతీ ఒక్క ఎన్యుమరేటర్ వారికి కేటాయించిన బ్లాక్ ప్రకారంగా ప్రతీ ఇంటిని ప్రతీ కుటుంబాన్ని గుర్తించాలని, 3వ తేదీ వరకు ఇంటి గుర్తింపును పూర్తి చేసి ప్రతీ కుటుంబానికి హౌస్ లిస్టింగ్ స్టిక్కర్‌ను అతికించాలని అన్నారు. రాష్ట్రంలో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలు మెరుగు పర్చడానికి తగిన ప్రణాళికలు తయారు చేయడం, వాటిని అమలు చేయడం ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు తెలియజేసి అందరూ ఇంటింటి కుటుంబ సర్వేలో పాల్గొనేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్‌రెడ్డి, ఎంపీవో నారాయణ, బాబురావు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ ఆశయాల సాధనకై ప్రతీ కార్యకర్త కృషి చేయాలి: కొత్వాల



*పాల్వంచ టౌన్, నవంబర్ 1 - ప్రభాతవార్త:*

భారతప్రధానిగా ఇందిరాగాంధీ చేపట్టిన సంక్షేమ పథకాలు, ఆశయాల సాధనకై ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించిన భారత మాజీ ప్రధాని, భారతరత్న, దివంగత ఇందిరాగాంధీ వర్ధంతి సందర్భంగా పాల్వంచలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తలు నిర్వహించారు. గురువారం స్థానిక అయ్యప్పనగర్‌లో మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి కొత్వాలతో పాటు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ... పేదరికం నిర్మూలన, హరిత విప్లవానికి నిరంతరం శ్రమించిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ అని కొనియాడారు. గరీబీ హటావో నినాదంతో పేదరికాన్ని, అంటరానితనాన్ని రూపుమాపడానికి అహర్నిశలు పాటుపడిన వమోననత వ్యక్తి అని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, కనగాల నారాయణ, తుమ్మల శివారెడ్డి,చ ఎస్వీఆర్‌కే ఆచార్యులు, కాల్వ భాస్కర్‌రావు, చింతా నాగరాజు, వై.వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, వాసుమల్ల సుందర్‌రావు, చాంద్‌పాషా, ధర్మసోత్ ఉపేందర్, పాబోలు నాగేశ్వరరావు, పైడిపల్లి మహేష్, కాపా శ్రీనివాసరావు, మస్నా శ్రీణివాస్, పాకాలపాటి రోశయ్యచౌదరిలు పాల్గొన్నారు.

## ఎస్పీకి పండుగ శుభాకాంక్షలు తెలిపిన క్రాంతి

*రుద్రంపూర్, నవంబర్ 1 - ప్రభాతవార్త:*



జిల్లా డైనమిక్ పోలీస్ బాస్ ఎసీప రోహిత్‌రాజును దీపావళి పండుగ సందర్భంగా తెలంగాణ క్రాంతి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ పండుగ మీ జీవితంలో సంతోషాలు నింపాలని ఆకాంక్షించారు. పుష్పగుచ్చాలు అందజేశారు.,




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఘనంగా ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



*జూలూరుపాడు, నవంబర్ 1 - ప్రభాతవార్త:*

ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పాపకొల్లు అడ్డా వద్ద ఏఐటీయూసీ జెండాను ఆటో వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి నిమ్మటూరి లచ్చయ్య ఎగురవేశారు. అనంతరం సీపీఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... 1920 అక్టోబర్ 31న ఆవిర్భవించిన కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేస్తూ కార్మికుల హక్కుల కోసం తమదైన శైలిలో పోరాటాలతో హక్కులు సాధించడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులు హక్కులను కాలరాస్తే ప్రయత్నం కొనసాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గార్లపాటి శివకృష్ణ, చాంద్‌పాషా, గార్లపాటి వీరభద్రం, పత్తిపాటి మహేష్, కనకపుడి నరసింహారావు, వెంకటేశ్వర్లు,చ శివకృష్ణలు పాల్గొన్నారు.

## 6న ధర్నాను జయప్రదం చేయండి

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 1 - ప్రభాతవార్త:*



విద్యాహక్కు చట్టం 2009ని అమలు చేయాలనే డిమాండ్‌తో ఈ నెల 6న కలెక్టరేట్ ఎదుట జరిగే దర్నాను జయప్రదం చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ కోరారు. పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఏ ప్రకారం దేశంలోని 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాల్సి ఉండగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను నిర్వీర్యం చేసే కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో గంధం మల్లికార్జున్‌రావు, వీరు నాయక్, సాయి, వంగా రవిశంకర్‌లు పాల్గొన్నారు.

### నేడు భజనమందిరంలో మొక్కలు నాటనున్న ఎమ్మెల్యే

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 1 - ప్రభాతవార్త:*

పట్టణంలోని ఎంజీరోడ్‌లో ఉన్న శ్రీ పాండురంగా భజనమందిరం గాజులరాజం బస్తీలో శనివారం మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో సులోచన ఒక ప్రకటనలో తెలిపారు. 2వ తేదీ ఉదయం 10 గంటలకు ఆలయ ప్రాంగనంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేతుల మీదుగా మొక్కలు నాటుతారని అన్నారు.

## 6న కలెక్టరేట్ ఎదుట దీక్షా, ధర్నా

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 1 - ప్రభాతవార్త:*

రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారానికి నవంబర్ 6న రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టరేట్ ఎదుట ఒకరోజు దీక్ష, దర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజే రమేష్ తెలిపారు. కొత్తగూడెంలో సీఐటీయూ జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా నాయకులు శివ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏజే రమేష్ మాట్లాడుతూ... రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికులకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు చేయలేదన్నారు. కార్మికులను పర్మినెంట్ చేస్తామని, కనీస వేతనం రూ.26 వేలు ఇస్తామని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని, అనేక హామీలు ఇవ్వడమే కాక కాంగ్రెస్ మేనిఫెస్టోలో కూడా పెట్టారని అన్నారు., వీటిని వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మ, తోకల నరేష్, కాంతారావు, రోషమ్మ, వెంకట్, సత్యనారాయణలు పాల్గొన్నారు.

## రైతు భగీరధుడు తాండ్ర వెంకటేశ్వరావు



ములకలపల్లి, నవంబర్ 1 (ప్రభాతవార్త):
1500 ఎకరాల బీడు భూములకు సాగు నీరు అందించిన రైతు భగీరధుడు తాండ్ర వెంకటేశ్వరావును గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. మండలంలోని పొగళ్ళపల్లి పంచాయతీలో గల పొగళ్ళపల్లి, రాజుపేట, తిమ్మంపేట, తుమ్మలకుంట గ్రామాల్లో గిరిజన, బడుగు బలహీన వర్గాల రైతులకు చెందిన దాదాపు 1500ల ఎకరాల బీడు భూములు సాగునీరు లేక పంటలు లేక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో బాధిత రైతులు ఎన్‌టిఆర్ ట్రస్ట్ చైర్మన్ తాండ్ర వెంకటేశ్వరరావుకి తమ గోడు వెలిబుచ్చారు. దీంతో సుమారు రూ.30లక్షలు విద్యుత్ శాఖ అధికారులకు డిడిలు కట్టి విద్యుత్ స్తంభాలు, లైన్‌లు, ట్రాన్స్ ఫార్మర్‌లు ఏర్పాటు చేయించారు. ఈ ప్రయత్నంలో భాగంగా సుమారు మూడు గ్రామాల రైతులకు సాగునీరు రావడంతో రెండు పంటలు పండించి నేడు పామాయిల్, వేరు శనగ, మొక్కజొన్న, వరి, నాటు పొగాకు పంటలు పండిస్తూ రైతులు ఆదాయం పొందుతున్నారు. ఈ క్రమంలో తాండ్రను కలిసిన సంబంధిత గ్రామాల రైతులు శాలువాలతో ఘనంగా సత్కరించి తమ సంతోషాన్ని వెలిబుచ్చారు.

## మునగ సాగుపై అవగాహన సదస్సు



ములకలపల్లి, నవంబర్ 1 (ప్రభాతవార్త):
మండల పరిధిలోని జగన్నాధపురం రైతువేదికలో శుక్రవారం మునగసాగు, మొక్కజొన్న విత్తనోత్పత్తిపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో మండల వ్యవసాయ అధికారి బి అరుణ్‌బాబు మాట్లాడుతూ నీటి వసతి ఉన్న చిన్న సన్నకారు రైతులు మునగ సాగు చేసుకోవాలని కోరారు. మునగ ఆకులు, కాయలు యొక్క ప్రయోజనాలు, మునగ సాగుకు అయ్యేఖర్చుకు ప్రభుత్వం ఇజిఎస్ ద్వారా రాయతీ కల్పిస్తుందని వివరించారు. కావున మండలంలో రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అదే విధంగా మండలంలోని జగన్నాధపురం పరిసర ప్రాంతాలలో మొక్కజొన్న విత్తన ఉత్పత్తి జరుగుతున్నందున రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రైతులు తప్పనిసరిగా మొక్కజొన్న విత్తన కంపెనీ నుండి అగ్రిమెంట్ తీసుకోవాలని కోరారు. దాని వలన రైతులు పంట నష్టపోయినప్పుడు కంపెనీ వారి నుండి నష్టపరిహారం చెల్లించడానికి వీలౌతుందని అన్నారు. లేకపోతే వ్యవసాయ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేరని తెలిపారు. మొక్కజొన్న విత్తన ఉత్పత్తిని చేసే రైతులు తమ దగ్గరలోని వ్యవసాయ విస్తరణ అధికారికి సమాచారం ఇచ్చి పంట నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి బి రమేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న కొత్వాల



పాల్వంచ టౌన్, నవంబర్ 1 - (ప్రభాతవార్త):
దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని పాల్వంచ పెద్దమ్మతల్లి దేవాయలంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు. గురువారం పాల్వంచ మండలంలోని జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లికి పూజలు చేరవారు. రాష్ట్ర ప్రజలు, జిల్లా ప్రజలు, నియోజకవర్గ ప్రజలు అందరూ ఆనందోత్సాహాలతో జీవనం సాగించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కొండం వెంకన్న, చింతా నాగరాజు, వెంకటేశ్వర్లు, పాకాలపాటి రోషయ్య చౌదరి, భక్తులు పాల్గొన్నారు.

## ఆలయానికి బంగారపు వడ్డణాల అందజేత

చంద్రుగొండ, నవంబర్ 1 - ప్రభాతవార్త:



మండల కేంద్రమైన చంద్రుగొండలోని రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయానికి దామరచర్ల గ్రామానికి చెందిన సోమరాజు వెంకటలక్ష్మీ నరసింహారావు లీలా దంపతులు బంగారపు వడ్డాణాన్ని కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు. గురువారం దీపావళి పర్వదినం సందర్భంగా రూ.1.50 లక్షల విలువ చేసే ఈ బంగారపు వడ్డాణాన్ని, పట్టు వస్త్రాలను ఆలయ పండితులకు వీటిని అందించారు. తమ కుటుంబం తరపున వారసత్వంగా ఆలయ అభివృద్ధికి కట్టుబడి ఉంటుందన్నారు. అనంతరం ఆలయంలో దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

## వనవాసి కల్యాణ పరిషత్‌లో దీపావళి వేడుకలు




లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 1 - (ప్రభాతవార్త):
జిల్లా కేంద్రంలోని వనవాసి కల్యాణ పరిషత్‌లో ఆదివాసీ విద్యార్థుల మధ్య దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీనగర్‌కాలనీ మాజీ ఉప సర్పంచ్ లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కార్యదర్శి లగడపాటి రమేష్‌చంద్ ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. ప్రముఖ యోగా గురువు గుమలాపురం సత్యనారాయణ, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఎస్‌ఈ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని గత ఆరు సంవత్సరాలుగా జరుపకోవడం వారికి మిఠాయిలు, దీపావళి క్రాకర్స్ పంపిణీ చేయడం చాలా మంచి కార్యక్రమం అని అన్నారు.

## కేటీపీఎస్‌లో నిఘా అవగాహన వారోత్సవాలు




పాల్వంచ టౌన్, నవంబర్ 1 - (ప్రభాతవార్త):
సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని పాల్వంచలోని కేటీపీఎస్ 5,6 దశల్లో అక్టోబర్ 28వ తేదీ నుంచి నవంబర్ 3వ తేదీ వరకు నిఘా అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం పాల్వంచలోని అనుబోస్ ఇంజనీరింగ్ కాలేజీలో విద్యార్థులతో కేటీపీఎస్ 5,6 దశల సీఈ ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో విజిలెన్స్ అవగాహనపై ప్రతిజ్ఞ నిర్వహించారు. విద్యార్థులకు అవినీతి నిర్మూలన అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఈతో పాటు కేటీపీఎస్ కాంప్లెక్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ రమేష్, సునీల్, అనుబోస్ ప్రిన్సిపాల్ రవికుమార్, విజిలెన్స్ సిబ్బంది మధుకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## అమరవీరుల ఆశయాలపై పోరాడుదాం

పాల్వంచ టౌన్, నవంబర్ 1 - (ప్రభాతవార్త):
భారత విప్లవ ఉద్యమంలో ఎందరో అమరవీరులు భూమికోసం భుక్తి కోసం, దేశ విముక్తి కోసం అనేక మంది కమ్యూనిస్టు విప్లవకారులు తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించారు. వారి ఆశయ సాధన కోసం న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు అన్నారు. పాల్వంచలో అమరవీరులను కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేసుకొని బైక్ ర్యాలీగా అంబేద్కర్ సెంటర్‌కు చేరుకొని సంస్కరణ సభ నిర్వహించారు. మంకెన వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించగా ఆయన మాట్లా డు తూ.. అగ్రశ్రేణి నాయకులు మెరికల్లాలంటి కార్యకర్తలు ఎందరో ఈ నవంబర్ నెలలోనే ప్రతిఘటన పోరాటంలో అమరులయ్యారని, అందులో చంద్రపుల్లారెడ్డి, సత్యనారాయణ సింగ్, దేవులపలి వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటేశ్వరరావు, తరిమెల్ల నాగిరెడ్డి, చార్ మజుందార్, కోళ్ల వెంకయ్య, జేసీఎస్ ప్రసాద్, నీలం రామచంద్రయ్య, శ్రీపాద శ్రీహరి, ఎల్లన్న, లింగన్న, బాటన్న, కోటన్న, దొరన్న లాంటి అందరూ అమరవీరులు ప్రాణాలను అర్పించారన్నారు. వారి ఆశయ సాధన కోసం అందరూ పోరాడాలని పిలుపునిచ్చారు. శ్రీను, నరసింహారావు, భాస్కర్, మల్లేష్, కొమ్ము నాగయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణ, సంపత్ కుమార్, రమేష్, వీరస్వామి, బీమ, వెంకన్న, నరేష్, శ్రీను పాల్గొన్నారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## మీ సేవలు మళ్లీ పాల్వంచకు కావాలి

**- అత్యున్నత పదవిని అధిరోహించాలి**

**- బదిలీపై వెళ్తున్న మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం**

పాల్వంచ టౌన్, నవంబర్ 1 - (ప్రభాతవార్త):



పాల్వంచ మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న దాకు నాయక్‌ను బహుజన్ సమాజ్ పార్టీ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు కోళ్లపూడి ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మున్సిపల్ కమిషనర్‌గా పట్టణ అభివృద్ధి, పరిశుభ్రత విషయంలో తనదైన ముద్ర వేసుకున్నారని, మళ్లీ అవకాశం వస్తే పాల్వంచకు విచ్చేసి తమ సేవలను మరోసారి పట్టణ ప్రజలకు అందించాలని కోరారు. భవిష్యత్తులో అత్యున్నత పదవిని అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ సరోజ, వాసు పాల్గొన్నారు.

## మెస్, కాస్మోటిక్స్ ఛార్జీల పెంపుదలపై హర్షం



పాల్వంచ టౌన్, నవంబర్ 1 - (ప్రభాతవార్త):
తెలంగాణలో రాష్ట్ర ప్రభుత్వం బీసీ గురుకులాలకు మెస్, కాస్మోటిక్స్ చార్జీల పెంపుదలపై పాల్వంచ జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులు సీఎం రేవంత్‌రెడ్డి, బీసీ వెల్ఫేర్ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ధన్యవాదాలు తెలిపారు. పెరిగిన కాస్మోటిక్స్ ఛార్జీలు శుక్రవారం నుంచే అమలు కావడంతో విద్యార్థినులు హర్షాతిరేకాలు వ్యక్తం చేసి సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ అరుణక్రాంతి, బీసీ గురుకుల పాఠశాలకు ఛార్జీల పెంపుదలపై సంతోషం వ్యక్తం చేస్తూ అనంతరం విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. బీసీ గురుకులాల్లో చదివే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా చార్జీల పెంచినందుకు గాను బాధ్యతతో కూడిన చదువును అభ్యసించి ఉన్నత స్థానాలకు చేరుకొని మన విద్యా సంస్థలు మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏటీపీ రమాదేవి, పాల్గొన్నారు.

## కేటీపీఎస్ 5,6 దశల కళాకారుడు దాసరి వీరమోహన్‌కు సన్మానం

పాల్వంచ టౌన్, నవంబర్ 1 - (ప్రభాతవార్త):




కేటీపీఎస్ 5,6 దశల్లో ఆర్టీజన్ గ్రేడ్2గా పనిచేస్తున్న దాసరి వీరమోహన్ ఇటీవల మంగళవారం త్యాగరాయ గానసభలో కల్తీ నరసయ్య దొర చారిటబుల్ ట్రస్టు ఖమ్మం ఆధ్వర్యంలో విశ్వవిఖ్యాత స్వర మధురమే అనే మెగా కల్చరల్ ఈవెంట్‌లో పాల్గొని పౌరాణిక నటన, గాయకులు కవి మొదలగు అంశాల్లో పోటీ పడి జాతీయ స్థాయిలో గౌతమీ బంగారు నంది పురస్కారం పొందారు. ఈ సందర్భంగా నంది అవార్డు గ్రహీత వీరమోహన్‌కు కేటీపీఎస్ 5,6 దశల సీఈ ఎం.ప్రభాకర్‌రావు సన్మానించి శాలువతో సత్కరించారు. కళాకారులను ప్రోత్సహిస్తే వారు ఎన్నో కళలను ప్రదర్శించి నైపుణ్యంతో ప్రజలకు మంచి సందేశాన్ని పంపుతారని అన్నారు.

## భారతమ్మను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



*చింతకాని నవంబర్ 01, ప్రభాతవార్త :*

టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య సతీమణి పెంట్యాల భారతమ్మను మండల టిఆర్ఎస్ నాయకులు శుక్రవారం పరామర్శించారు. ఇటీవలే టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్యను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడంతో ఆ క్రమంలో గుండెపోటుకు గురై అనారోగ్యంతో బాధపడుతున్న పెంట్యాల భారతమ్మను బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు మంకెన రమేష్, మాజీ ఎంపీపీ రత్నాకర్, మాజీ వైస్ ఎంపీపీ గురిజాల హనుమంతరావు, నాయకులు బొడ్డు వెంకటరామయ్య, వేముల నరసయ్య, గడ్డం శీను, నన్నక కోటయ్య, నరసింహారావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రానికి విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్ వితరణ

*బోనకల్, నవంబర్ 01, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రానికి కాంగ్రెస్ యువనేత బిపి నాయక్ ఫ్యాన్ వితరణగా అందజేశారు. 20 సంవత్సరాలుగా అంగన్‌వాడీ కేంద్ర నిర్వాహకులు తీవ్ర ఉక్కపోతతో గర్భిణులు, పిల్లలు, బాలింతలు ఇబ్బంది పడుతున్నారన్న విషయాన్ని బిపి నాయక్ దృష్టికి తీసుకొచ్చారు. అంగన్‌వాడీ కేంద్రానికి విద్యుత్ సౌకర్యం ఉందా అని అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ సౌకర్యం కూడా లేదని నిర్వాహకులు తెలపడంతో 48 గంటల్లో అంగన్‌వాడీ కేంద్రంలో ఫ్యాను తిరుగుతుందని మాట ఇచ్చారు. ఆ మాట ప్రకారమే రెండు రోజుల వ్యవధిలో ఆ అంగన్‌వాడీ కేంద్రానికి విద్యుత్ సరఫరాతో పాటు ఫ్యాన్‌ను అమర్చి కానుకగా ఇచ్చారని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, సహాయకురాలు, మహిళలు పాల్గొన్నారు.

## మానవ హక్కులు చట్టాలపై అవగాహన



*బోనకల్, నవంబర్ 01, ప్రభాతవార్త*

మండల పరిధిలోని రావినూతల గ్రామంలో బహుజన అభ్యుదయ సేవా సమితి అధ్యక్షురాలు హ్యూమన్ రైట్స్ సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఆదూరి మణి అధ్యక్షతన శుక్రవారం అంగన్ వాడీ టీచర్లకు మానవ హక్కులు -మహిళా చట్టాలపై అవగాహన నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ పనులు తామే చేసుకుంటూ కొంత సమయాన్ని మానవ హక్కులను ప్రచారం చేయడానికి స్వచ్ఛందంగా కేటాయించి ఆశా కార్యకర్తలు, డ్వాక్రా మహిళలకు, విద్యార్థులకు, అంగన్‌వాడీలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. హ్యూమన్ రైట్స్ సొసైటీ కొణిజర్ల మండలాధ్యక్షులు కొమ్ము భద్రయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన మహిళా హక్కులను దుర్వినియోగం చేయకుండా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సదస్సులో ఆదూరి ఆనంద్ మాట్లాడుతూ మహిళలకు సమాజంలో అనేక చట్టాలు ఉన్నాయని, వాటిని తెలుసుకుని మరికొంతమందికి తెలియజేయాలని కోరారు. ఈ సందర్భంగా మహిళా హక్కులు, వినియోగదారుల హక్కుచట్టం, పోక్సో చట్టం, పోలీసు చట్టం, బాల్యం వివాహాలు తదితర చట్టాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ టీచర్లు హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రమాదేవి, వివిధ గ్రామాల అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి




*మధిరరూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త:*

విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పృథ్వీరాజ్‌నాయక్ సూచించారు. జిల్లా వైద్యఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు శుక్రవారం మధిరలోని టీవీఎం హైస్కూల్ విద్యార్థులకు టుబాకో, యాంటీ స్మోకింగ్, గంజా, కొకైన్ లాంటి మత్తు పదార్థాలతోపాటు పాన్‌పరాగ్, మలీచంద్, విమల్, తంబాకు, తుమ్మాకు, జోడాబాయ్ తదితర పాన్‌మలాసాలు తీసుకోవడం వల్ల సంభవించే నష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకునే విద్యార్థులు సెల్‌ఫోన్ మోజులో పడి బెట్టింగ్, పబ్‌జీగేమ్‌లకు ఎక్కువగా బానిసలు అవుతున్నారని వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రముఖ జానపద కళాకారుడు, ఆరోగ్య పర్యవేక్షకుడు లంకా కొండయ్య జానపద, ఆరోగ్య గీతాలతో విద్యార్థులను అలరించారు. అనంతరం విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వడ్లమూడి వెంకటేశ్వర్లు, పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ఖాన్, ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది వి.విజయకుమారి, జె.విజయలక్ష్మి, సుజాత, మార్తమ్మ, పాపట్ల లక్ష్మి పాల్గొన్నారు.

## పేద విద్యార్థులభవిష్యత్ కోసమే గురుకులాలు

*మధిర,నవంబర్1ప్రభాతవార్త*



తెలంగాణలో ప్రజాప్రభుత్వం పేదబడుగు బలహీన మైనార్టీ వర్గాల విద్యార్థుల భవిష్యత్‌ను ఉజ్వలం చేసేందుకు గురుకులాలను మరింత పటిష్ట పరిచేందుకు చర్యలు చేపట్టిందని,వీటిని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నదని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోటలోకేష్,జిల్లా అధ్యక్షుడు గొల్లమండలశ్రీను పేర్కొన్నారు. శుక్రవారం మధిర మండలం రొంపిమళ్ళగ్రామంలో జిల్లా టిజిపిఎ కమిటీ, మండలాల కమిటిల బాధ్యులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్‌రెసిడెన్సియల్ పాఠశాలలను,కళాశాలలను ఏర్పాటుచేయడంతో పాటు పేదవర్గాల విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేందుకు ప్రస్తుతం ఉన్న గురుకులాలతో పాటు మరిన్నింటిని ఏర్పాటుచేయనున్నదన్నారు. అలాగే గురుకులాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించేదిశగా ప్రత్యేకమైన విధివిధానాలను అమలుచేయ సంకల్పించిందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును సద్వినియోగం చేసుకుంటూ ప్రతిమండలాల పరిధిలో ఉన్న గురుకులాలలో పేరెంట్స్‌కమిటీ ల ద్వారా పర్యవేక్షణను చేపట్టడం, ఏమైనా సమస్యలు ఉంటే వాటిని పరిష్కరించేదిశగా పేరెంట్స్ కమిటీలు,మండల,జిల్లా కమిటీల ద్వారా పనిచేయాలన్నారు. గడిచిన ప్రభుత్వ కాలంలో గురుకులాల ఏర్పాటు ప్రక్రియలో తలెత్తిన లోపాలను,సమస్యలను పరిష్కరించడం, విద్యార్థులకు అవసరమైన మౌళికసదుపాయాల కల్పన, మెస్‌ఛార్జీలు,కాస్మోటిక్‌ఛార్జీలను ప్రభుత్వం పెంచడం పట్ల వారు సిఎం రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్కలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అమలుచేసే సంక్షేమకార్యక్రమాలో బాగంగా ప్రత్యేకించి విద్యారంగంపై చేస్తున్న కృషిని ప్రతి పేదకుటుంబం అందిపుచ్చుకోవాల్సిన బాధ్యతను గ్రామస్థాయిలో ప్రచారం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా జిల్లా కోశాధికారిగా వంగవీడుకు చెందిన దర్శికిరణ్‌తో పాటు పలుమండలాల బాధ్యులను నియమించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర బాధ్యురాలు పరికలవిజయకుమారి, జిల్లా ప్ర.కార్యదర్శి పొట్టపింజరచిట్టిబాబు, ముత్యాలరాజు,చప్పిడిఅనూషవెంకట్రావ్,మాతంగిఅనిల్,కొల్లివర్మ,కనకపూడి రాము, సునీల్, సుదర్శన్, రవికుమార్, గుడేటి బాబూరావు, రవి, ఇరుగుపుల్లారావు,చాపలమడుగుకోటేశ్వరరావు,ఆదూరిబాబు,గుత్తికొండప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## చేకూరి కిషోర్‌బాబు లేనిలోటు తీర్చలేనిది

*మధిరరూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త:*



ప్రజాసేవకు అంకితమై వారి కష్టాలు, ఇబ్బందులు తీర్చేందుకు నిరంతరం శ్రమించే వ్యక్తి అమరజీవి తెలుగుదేశం పార్టీ మాజీ సర్పంచ్ చేకూరి కిషోర్‌బాబు అని అలాంటి ప్రజానాయకుడ్ని మధిర ప్రాంతం కోల్పోవడం బాధాకరమని తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, కాంగ్రెస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు సూరంశెట్టి కిషోర్, సూర్యదేవర కోటేశ్వరరావు పేర్కొన్నారు. మధిర మునిసిపాలిటీ పరిధిలోని ఇల్లెందులపాడు గ్రామంలో శుక్రవారం చేకూరి కిషోర్‌బాబు ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర్‌బాబు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజాహితం కోరుకొని అందుకోసం అనునిత్యం శ్రమించేవారు అరుదుగా ఉంటారని అలాంటి వ్యక్తుల్లో కిషోర్‌బాబు ఒకరని, కుటుంబ బాధ్యత కంటే సమాజ శ్రేయస్సుకే ప్రాధాన్యత ఇచ్చే వ్యక్తి కిషోర్‌బాబు అని ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్‌బాబు, డాక్టర్ వాసిరెడ్డి సతీష్, నాయకులు దారా బాలరాజు, అద్దంకి రవికుమార్, నిడమానూరి వంశీకృష్ణ, ఎస్.నాగేశ్వరరావు, మొండితోక సుధాకర్, మాదాల రామారావు, చీదిరాల వెంకటేశ్వరరావు, పుతుంబాక శ్రీకృష్ణప్రసాద్, వట్టికొండ రామ్మోహన్‌రావు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన ఏడీఏ

*మధిరరూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త:*



మండల పరిధిలోని దిడుగుపాడు గ్రామంలో శుక్రవారం పత్తి, మిర్చి పంటలను మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయ్‌చంద్ర పరిశీలించారు. ఇటీవల కురిసిన అధిక వర్షాలకు పత్తిలో రసంపీల్చు పురుగులు, గులాబీరంగు పురుగు ఆశించినట్లు గుర్తించారు. రసంపీల్చు పురుగుల నివారణకు ఎసిఫేట్ 1.5గ్రాములు లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.3నుంచి 0.4గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలన్నారు. గులాబీరంగు పురుగు నివారణకు వేపనూనె 1500పీపీఎం ఐదు మిల్లీలీటర్లు లేదా ప్రొఫెనోఫాస్ 2మిల్లీలీటర్లు లేదా లాండాసైహాలేత్రిన్ ఒక మిల్లీలీటరు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ప్రస్తుతం మిర్చిలో రసంపీల్చు పురుగులు, పొగాకు లద్దె పురుగులను గమనించటం జరిగింది. నివారణకు ఇమిడాక్లోప్రిడ్ రసంపీల్చు పురుగును నివారించవచ్చునన్నారు. 0.3-0.4, ఎసిఫేట్ 1.5గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పసుపు, నీలిరంగు అట్టలు ఎకరాకు 20పెట్టుకున్నట్లయితే రసంపీల్చు పురుగు నివారించుకోవచ్చునని చెప్పారు. రైతులు ఎప్పటికప్పుడు పైరును గమనించుకొని సస్యరక్షణ చర్యలు చేపట్టినట్లయితే వీటి నుంచి బయటపడే అవకాశం ఉందని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో టి.జిష్ణు, రైతులు పాల్గొన్నారు.

## సమాచార హక్కుచట్టం జిల్లా ప్రధాన కార్యదర్శిగా నాగరాజు

*మధిరరూరల్, నవంబర్ 1, ప్రభాతవార్త:*



సమాచార హక్కుచట్టం ఆక్టివిస్ట్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పగిడిపల్లి నాగరాజును నియమించారు. ఆదివారం ఖమ్మంలో జరిగిన ఆసొసైటీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు పటోళ్ల ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నాగరాజును ఎన్నుకున్నారు. నాగరాజు మాట్లాడుతూ ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారమయ్యేలా కృషిచేస్తానని తెలిపారు.

# సేవ్ 'షేవ్' భద్రాద్రి

## సేవ్ భద్రాద్రి చేతివాటంపై సర్వత్రా విమర్శలు

సేవ పేరుతో... వ్యక్తిగత ఆర్భాటాలు

ఆదుకుంటారని సహకరిస్తే ...

దాచుకున్నారా ?

సొమ్మొకరిది.. సోకొకరిది

దాతల సొమ్ముతో... సొంత వ్యాపార

కార్యకలాపాలా..?

వరద బాధితుల పేరుతో వసూళ్లు

అభాగ్యుల దరిచేరని దాతల సాయం

జనం సొమ్ముతో సొంత డప్పు

మల్టీపర్పస్ బిల్డింగ్ పేరుతో మరో నాటకం

సొంత నిధులతో నిర్మిస్తున్నట్లుగా బిల్డప్

నిర్మాణ పనుల జాప్యం వెనుక కారణమేమిటి

సేవ్ భద్రాద్రి చేతివాటంపై సర్వత్రా విమర్శలు





**భద్రాచలం, ప్రభాతవార్త :**

దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రిలో నివసించే ప్రజల హృదయాలలో ఆధ్యాత్మికం ... సేవా ధృక్పథం అనువణువునా కలిగి ఉంటారు. దేశంలో ఎక్కడ ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలుసంభంవించినా అక్కడి బాధితులకు తమ వంతు ఆపన్నహస్తం అందించడంలో ముందుంటారు. మానవ సమాజానికి ఆదర్శమూర్తి అయిన శ్రీరామచంద్రుడు నడయాడిన నేలలో నివసించే ప్రతి ఒక్కరూ సేవాదృక్పథంతో కలిగి ఉంటారు. అటువంటి ప్రదేశంలో నివసించే మంచి మనస్సు ఉన్న ప్రజల నుండి అనేక సార్లు అనేకమంది స్వచ్ఛంద సంఘ సేవకులు విరాళాలు సేకరించి ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన ప్రజలకు అవసరమయ్యే బట్టలు, నిత్యావసరాలు, వంట సామాగ్రి వంటి వాటిని అక్కడి ప్రజల అవసరాల రీత్యా చేయూత అందించేవారు. ఇట్టి ప్రజల మనోభావాలను ఆసరాగా తీసుకుని 2022 మూడవ త్రైమాసికంగా భద్రాచలంలో "సేవ్ భద్రాద్రి" పేరుతో ఒక కమిటీ ఏర్పాటు చేసుకుని ఆ కమిటీకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించారు. ఇట్టి కమిటీ ద్వారా పట్టణంలో ప్రముఖులుగా పేరున్న కొంతమంది భద్రాద్రిలో నిత్యం సంబవించే ప్రకృతి వైపరీత్యాలకు నష్టపోయే కుటుంబాలను ఆదుకోవాలని, వారికి ఆపన్నహస్తంగా నిలబడాలని ఒక ధృఢమైన సంకల్పంతో విశాల హృదయం కలిగిన భద్రాద్రి, సారపాక మరియు ప్రముఖుల పరిచయాలు ఉన్న ఇతర ప్రదేశాల నుంచి సేవ్ భద్రాద్రి ఆశయాల గురించి తెలియజేస్తూ సుమారు రూ.36లక్షలు విరాళాలు సేకరించారు. తదనునుగుణంగా మరొక సంవత్సరం కాలం తరువాత మరొక రూ.4లక్షలు విరాళాలు సమకూరాయి. అంటే సుమారు సేవ్ భద్రాద్రి కమిటీ వారి వద్ద ప్రజల నుంచి సేకరించిన సుమారు రూ.40లక్షలు నగదు ఉన్నట్లుగా కమిటీ సభ్యులే పత్రిక సమావేశాల ద్వారా తెలియజేసిన దాఖలాలు కలవు. అయితే ఈ విధంగా సేకరించిన విరాళాలను సొంత అవసరాలకు వాడుకుంటూ భద్రాద్రిలో దాతల ద్వారా వసూలు చేసిన నిధులకు షేవ్ చేసినట్లుగా విమర్శలు వినిపిస్తున్నాయి.

### –సేవ పేరుతో ... వ్యక్తిగత ఆర్భాటాలు

భద్రాచలం పట్టణంలో ఎక్కడ ఏ కార్యక్రమం జరిగినా అక్కడ మేమున్నాం ... అంటూ వాలిపోయే పెద్ద మనుషులు సేవ పేరుతో వ్యక్తిగత ఆర్భాటాలకు పోతున్నారని బహిరంగంగా ప్రజాసంఘాలు విమర్శిస్తున్నాయి. ఉదాహరణకు సుమారు 5 సంవత్సరాల క్రితం కేరళ రాష్ట్రంలో సంబవించిన ప్రకృతి వైపరీత్యాలకు భద్రాచలం నుంచి భారీ స్థాయిలో బట్టలు, వంట సామాగ్రి, నగదు రూపంలో విరాళాలు సేకరించి బాధితులను ఆదుకోవడంలో భద్రాద్రి వాసులు దేశానికి ఆదర్శమని నిరూపించుకున్నారు. అప్పటి కేరళ ముఖ్యమంత్రి పినరైకు రూ.25లక్షలు నగదును విరాళంగా ఇక్కడి నుంచి వెళ్ళిన దాతలు అందజేశారు. అప్పటి నుంచి భద్రాచలం వాసులు ఎక్కడ ఏ విపత్కర పరిస్థితులు సంబవించిన మానవ సేవనే మాధవ సేవగా భావించి విరాళాలు భారీ స్థాయిలో ఇస్తూనే ఉన్నారు. ఇది కాలక్రమేణా విరాళాలు సేకరించిన స్వచ్ఛంద సేవా సంఘం నాయకులు మానవ సేవ కాస్తా వ్యక్తిగత ఆర్భాట సేవగా మారుతూ వచ్చింది. 2022 గోదావరి వరదలు ఏజెన్సీ ప్రాంతంలో కనివినీ ఎరుగని రీతిలో ముంపుకు గురి చేస్తూ అనేక గృహాలతో పాటు గ్రామాలతో జలమయం అయ్యాయి. కట్టుబట్టలతో కన్నీటి పర్యంతమై ఎవరైనా దాతలు మమ్మల్ని ఆదుకోపోతారా అని అరచేతిలో ప్రాణాలను పెట్టుకుని ఏజెన్సీలోని అనేక గిరిజన గ్రామాల ప్రజలు ఎదురుచూశారు. కానీ ఎక్కడో కేరళలో ప్రకృతి విలయతాండవం చేస్తే మేమున్నామంటూ ఆపన్నహస్తం అందించిన సంఘ సేవకులు సేవ్ భద్రాద్రి పేరుతో వసూలు చేసిన సుమారు రూ.40లక్షల నిధులను దగ్గర ఉంచుకుని ఏ ఒక్క గిరిజన గ్రామానికి కానీ, పట్టణంలో ముంపు కాలనీ ప్రజలకు కానీ చేయూత అందించిన దాఖలాలు లేవు. దీనితో పట్టణ ప్రజలు, పలు స్వచ్ఛంద సంఘాలు,





ప్రజాసంఘాలు బహిరంగంగానే సేవ్ భద్రాద్రి సంస్థ వ్యక్తి ఆర్భాటాలకే తప్ప ప్రజా సేవకు నిధులు వినియోగించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ తతంగం అంతా గ్రహించిన పట్టణ ప్రజలు ఎవరి మెప్పు కోసం విరాళాలు ఇస్తున్నాం ... మన విరాళాలతో ఎవరు ప్రచార ఆర్భాటాలు చేస్తున్నారని తమకు తామే ప్రశ్నించుకుంటూ ఇకపై ఇటువంటి వారికి దూరంగా ఉండాలనే ఆలోచన చాలా మందిలో కలిగిందని సమాచారం.

### –దాతల సొమ్ముతో ... సొంత వ్యాపార కార్యకలాపాలా ..?

సేవ పేరుతో విరాళాలు అడిగితే వరదలకు నష్టపోయిన బాధితులను ఆదుకుంటారని సహకరిస్తే ... సేకరించిన నిధులను దాచుకుంటారా అని విరాళాలు ఇచ్చిన ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. మరికొంతమంది ఇట్టి సేకరించిన నిధులతో కమిటీలోని ఒక వ్యక్తి చిట్‌ఫండ్, వడ్డీ వ్యాపార కార్యకలాపాలను నిర్వహిస్తున్నాడని బహిరంగంగానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సేవ్ భద్రాద్రి పేరుతో పట్టణ ప్రముఖులుగా పేరొందిన వ్యక్తులు ఒక రిజిష్టర్ సంస్థను స్థాపించి ఉన్నతమైన ఆశయాలతో బాధితులకు సహాయ సహాకారాలు అందిస్తామని పేర్కొన్నారు. మరి ఇంత ఉన్నత ఆశయాలతో స్థాపించిన సంస్థ ఆచరణలో అనేక ఆరోపణలను మూటగట్టుకుంటుంది. ఇంత వరకు సంస్థ ద్వారా వసూలు చేసిన సుమారు రూ.40లక్షలు నగదు ఎక్కడ ఉన్నాయి ...? ఎవరి వద్ద ఉన్నాయి ..? ఆ నగదును ఇప్పటి వరకు దేనికి ఉపయోగిస్తున్నారు ..? అనే అనేక అను మానాలు ప్రజల్లో వ్యక్తమ వుతున్నాయి. నేటికి ఈ సం స్థకు బ్యాంకు ఖాతా తెరవలేదనే ఆరోపణలు సైతం లేకపోలేదు. విరాళాలుగా సేకరించిన నగదును వరద బాధితులకు ఎలాగో ఖర్చు చేయలేదు కనీసం బ్యాంకు ఖాతా తెరిచి బ్యాంకు ఖాతాలో వేసినా మూడు సంవత్సరాల కాలంలో బ్యాంకు వడ్డీ ప్రకారం రూ.40 లక్షలకు, మరో రూ.10లక్షల వరకు వడ్డీ వచ్చేదని, ఇది కమిటీలో ఎవరి స్వలాభం కోసం, ఎవరి అభివృద్ధి కోసం ఇన్ని రోజులు ఉపయోగించారో సమాధానం చెప్పాలని కమిటీలోని కొంతమంది సభ్యులతో పాటు, ప్రజాసంఘాలు నిలదీస్తున్నాయి. ప్రజల నుంచి సేకరించిన విరాళాలతో భద్రాద్రికి ఏదో గొప్ప చేసి వెలగబెడుతున్నామని వ్యక్తిగత ఆర్భాటాలు పోతున్న కమిటీలోని కొంతమంది సభ్యులు దీనికి సమాధానం చెప్పాలని మహిళా సంఘాలు నిలదీస్తున్నాయి.

### –మల్టీపర్పస్ పేరుతో వ్యక్తిగత అగ్రిమెంట్

ఆగష్టు నెలలో సేవ్ భద్రాద్రి కమిటీ పేరుతో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి సేవ్ భద్రాద్రి సేకరించిన నిధులతో వరద బాధితులకు, వరదలను సమర్ధవంతంగా ఎదుర్కోవడానికి వచ్చే సిబ్బందికి తాత్కాలిక నివాసం కొరకు పక్కా భవనాలు నిర్మిస్తున్నామని తెలియజేశారు. అతి కొద్ది రోజుల్లోనే తూచ్ ... వరద బాధితుల కొరకు కాదు .. పట్టణ ప్రజల వివాహాలు, శుభకార్యాలు, కల్చరల్ కార్యక్రమాల కొరకు (మల్టీపర్పస్) పక్కా భవనాలతో పాటు మరుగుదొడ్లు, త్రాగునీటికు సంబంధించిన పూర్తి సౌకర్యాలతో నిర్మాణాలు చేపడుతున్నామని ప్రకటనలు చేశారు. ఇట్టి మల్టీపర్పస్‌కు సంబంధించిన భవన నిర్మాణాలకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధీనంలో ఉన్న అభయ ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణంలో నిర్మించడానికి దేవస్థాన కమీషనర్ హనుమంతరావుతో అగ్రిమెంట్ చేసుకున్నారు. కానీ అసలు విషయం ఏమిటంటే ఆర్‌సీఎఫ్ : ఆర్‌సీ.ఎన్‌వో.ఏ4/644/2024, తేదీ.15.03.2024 డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎండోమెంట్ డిపార్టుమెంట్ వరంగల్ జోన్ వారితో చేసుకున్న అగ్రిమెంట్ కాపీలో కొన్ని నగ్న సత్యాలు ప్రభాతవార్త భద్రాద్రి ప్రజలకు తెలియజేస్తుంది.

"సేవ్ భద్రాద్రి కమిటీ చైర్మన్ పాకాల దుర్గాప్రసాద్ అనే దాత దేవాదాయ శాఖ నియమ నిబంధనలకు లోబడి ఆలయ నిధులు ఖర్చు చేయకుండా దాతల పథకం కింద దాత యొక్క వ్యక్తిగత నిధులతో మాత్రమే ఆంజనేయస్వామి ఆలయంలో కళ్యాణమండపం, బాత్‌రూంలు, మరుగుదొడ్లు, ఇంటి నిర్మాణ పనులను పూర్తి చేసి అప్పజెపుతానని, ఎటువంటి సంస్థల నుంచి కానీ, ఇతరుల నుంచి కానీ నిధులు వసూలు చేయనని, బేషరతుగా 9 నెలల కాలవ్యవధిలో నిర్మాణాలు పూర్తి చేసి అప్పజెపుతానని, అట్టి ఆస్తిపై తమకు ఎటువంటి హక్కు లేదని అగ్రిమెంట్ చేసుకున్నారు." కానీ వ్యక్తిగత నిధులతో నిర్మిస్తానని అగ్రిమెంట్ చేసుకుని సేవ్ భద్రాద్రి పేరుతో వసూలు నిధులతో కళ్యాణమండపాన్ని నిర్మించడం ఏంటని ప్రజాసంఘాలు ప్రశ్నిస్తున్నాయి.

### –నిర్మాణ పనుల జాప్యం వెనుక కారణమేమిటి

భద్రాద్రిలో ప్రజల ముంగిట మరో అద్భుతం ఆవిష్కృతం అవుతుందని సేవ్ భద్రాద్రి అంటేనే సేవ దృక్పథం కలిగిన సంస్థ అని చెప్పుకు వచ్చే పెద్దలు దానికి తగ్గట్టుగానే తేదీ.28.08.2024న ఉదయం 8.06 గంటలకు స్థానిక ఎమ్మెల్యే సమక్షంలో మల్టీపర్పస్ భవన నిర్మాణానికి అభయాంజనేయ దేవాలయం ప్రాంగణంలో శంకుస్థాపన నిర్వహిస్తున్నామని, పట్టణ ప్రముఖులు, పాత్రికేయులు, తదితరులు తప్పనిసరిగా హాజరు కావాలని ప్రచారాలు చేశారు. కానీ స్థానిక ఎమ్మెల్యే రాకముందే సంస్థ పెద్దలు పూజా కార్యక్రమాలు నిర్వహించడంపై అనేక విమర్శలు వెల్లువెత్తాయి. నిర్మాణం కొరకు శంకుస్థాపన చేసి రెండు నెలలు పూర్తి అయినా నేటికి శంకుస్థాపన చేసిన ప్రదేశంలో ఒక్క ఇటుక కూడా పెట్టలేదంటే కారణం ఏమిటని దాతలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఎండోమెంట్ కమీషనర్ హనుమంతరావుతో 9 నెలల్లో నిర్మాణాలు పూర్తి చేసి ప్రారంభోత్సవానికి అందజేస్తామని అగ్రిమెంట్ చేసుకున్న పుణ్యకాలంలో ఇప్పటికే రెండు నెలలు గడిచిపోయింది. మిగిలిన 7 నెలల కాలంలో ఈ నిర్మాణం పూర్తి అవుతుందా ..? లేక ఆర్భాటాలతోనే శంకుస్థాపన గొయ్యిగానే మిగిలిపోతుందా అని దాతలు ఆరోపణలు చేస్తున్నారు. అయితే సేవ్ భద్రాద్రి నిధులు ఈ నిర్మాణాలకు వెచ్చించడానికి వీలు లేదని చైర్మన్ వ్యక్తిగత నగదుతో నిర్మిస్తానని దేవస్థానం అధికారులతో అగ్రిమెంట్ చేసుకున్నాడని, ఇందులో ఎటువంటి దాతల విరాళాలతో నిర్మాణం చేయరాదని నిబంధనలో స్పష్టంగా పేర్కొని ఉండడం చేత కమిటీ సభ్యులు కొంతమంది నిలదీస్తున్నట్లు సమాచారం. అదేవిధంగా సేవ్ భద్రాద్రి నిధులు కూడా కమిటీలో ఒక సభ్యుడి వద్ద ఇరుక్కుపోయాయని, తాను నిధులను తిరిగి ఇవ్వడానికి జాప్యం చేస్తున్నాడనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నాయి.

# ఆటో డ్రైవర్ల సంక్షేమానికి చర్యలు

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ డ్రైవర్లకు 5లక్షల భీమా కల్పనకు కృషి



**ఖమ్మం, నవంబర్ 1, ప్రభాతవార్త:** ఆటోడ్రైవర్ల సంక్షేమానికి ప్రభుత్వం తరపున అవసరమైన చర్యలు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టర్, పాత డిఆర్డీఏ కార్యాలయ సందర్శన సందర్భంగా కార్యాలయ ఆవరణలో ఉన్న ఆటోడ్రైవర్ల వద్ద ఆగి వారితో ఆర్థిక స్థితిగతులు, సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆటోడ్రైవర్లతో వారు ఎక్కడి నుండి ఎక్కడికి ఆటో నడిపేది, స్వంత లేదా కిరాయి ఆటో, రోజువారి సంపాదన, పిల్లలు ఏం చదువుతున్నది, ఎక్కడ చదువుతున్నది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గుర్తించిన ఆటో అడ్డాల వద్ద అవకాశం ఉన్న చోట కార్పొరేషన్ ద్వారా టాయిలెట్ల నిర్మాణం చేస్తామని అన్నారు. ఖమ్మం నగరంలో ఆటోడ్రైవర్లకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని కలెక్టర్ అన్నారు. నగరంలోని ఆటోడ్రైవర్లకు 5లక్షల రూపాయల భీమా సౌకర్యం కల్పించడం జరుగుతుందని డ్రైవర్ మరణించినా, ప్రమాదం భారీన పడిన వైకల్యం వచ్చిన ఈ భీమా ఉపయోగపడుతుందని, దీనికోసం డ్రైవర్లు ప్రతి సంవత్సరం 500రూపాయల వరకు చెల్లించాలని, దీనితో ప్రతి ఆటోడ్రైవర్‌కు భీమా సౌకర్యం ఉండే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. ఆటోడ్రైవర్లకు ప్రభుత్వం తరపున ఎటువంటి సంక్షేమ పథకాలు వర్తిస్తాయి. వాటిని ఎలా పొందాలి, ఆరోగ్య సమస్యలు వస్తే ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్, సీఎం సహాయనిధి మొదలగు పథకాలను ఎలా వినియోగించుకోవాలి అనే అంశంపై అధికారులు అవగాహన కల్పిస్తారని కలెక్టర్ అన్నారు. ఒక కాలు లేని దారేడు గ్రామానికి చెందిన ఆటోడ్రైవర్ కొల్లు శ్రీనివాసరెడ్డిని కృత్రిమ కాలు గురించి అడిగారు. బరువు ఎక్కువగా ఉండడంతో కృత్రిమక కాలు అమర్చుకోలేదని తెలుపగా కలెక్టర్ వివరాలు తెలుసుకొని తేలికైన కృత్రిమ కాలు అమర్చుకోవాలన్నారు. ఆటోగేర్లు,నడిపే విధానం గురించి కలెక్టర్ ఆటోలో కూర్చొని పరిశీలించారు. ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని, ఒకసారి ప్రభుత్వ పాఠశాలలను పరిశీలించాలని, పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపాలని కలెక్టర్ కోరారు. జిల్లా మంత్రితో సమన్వయం చేసుకుంటూ రాబోయే రోజుల్లో అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ట, అధికారులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి



**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:**

నగరంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో గురువారం భారతదేశపు మొట్టమొదటి ఏకైక మహిళా ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ హాజరై పార్టీ శ్రేణులతో కలిసి ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తదుపరి నగరంలోని ఇందిరాగాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ దేశ అభివృద్ధికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. గరిబి హటావో నినాదంతో పేదరిక నిర్మూలనకు ఎంతో పాటుపడ్డారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు, జిల్లా ఓబిసి సెల్ అధ్యక్షులు పిఏసిఎస్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం యాదవ్, జిల్లా ఐఎన్‌టియుసి మహిళా సేవాదళ్, మైనారిటీ కిసాన్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొత్త సీతా రాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్‌గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కాశేఖర్‌గౌడ్, బొడ్డు బొందయ్య, కార్పొరేటర్ లకావత్ సైదులు నాయక్, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వ రరావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగా రావు, మద్దినేని రమేష్, ఎండి.వై.పాషా, కమతం రామకృష్ణ, బమ్మిడి శ్రీనివాస్‌యాదవ్, గజ్జి సూర్యనారాయణ, బ్లాకుఏ, బ్లాకుబి అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, దిరిశాల చిన్న వెంకటేశ్వరరావు, కందుల శ్రీనివాస్, సయ్యద్ మహమూద్, జహీర్‌బాయ్, రజిబాయ్, కిషోం నాయక్, హరినాయక్, వాసిం, కందుకూరి వెంకటనారాయణ, బోజెడ్ల సత్యనారాయణ, రం జాన్, మహముద్ మున్నా, షేక్ జానిపాషా, జా ని, బెజ్జం గంగాదర్, ముజాహిద్దీన్, ఏపూరి మల్లిఖార్జునరావు, తవిడబోయిన రవి పాల్గొన్నారు.

# 3న 20వేల మందితో ప్రభుత్వ ఉద్యోగుల
# ఆత్మీయ సమ్మేళన వన సమారాధన

### పాత్రికేయుల సమావేశంలో టిజిఇ జేఏసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు వెల్లడి



**ఖమ్మం అర్బన్, నవంబర్ 1, ప్రభాతవార్త:** ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజల వద్దకు చేర్చేందుకు నిత్యం పని ఒత్తిడితో ఉండే ఉద్యోగులలో మానసిక ఒత్తిడిని తగ్గించి ఉత్సాహాన్ని, ఐక్యతను పెంచేందుకు ఈనెల 3న తెలంగాణ ఉద్యోగుల, గెజిటెడ్ ఆఫీసర్స్,ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్స్ మొత్తం 20వేల మంది ఉద్యోగ కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనంతో పాటు వనసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిజిఇ జేఏసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం గొల్లగూడెం రోడ్డులోని చెరుకూరి మామిడితోటలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఈ కార్యక్రమ వివరాలు వెల్లడించారు. శుక్రవారం ఖమ్మంనగరంలోని చెరుకూరి వారి మామిడి తోటలో ఉపాధ్యాయ సంఘంఎస్టీఎఫ్ రాష్ట్ర నాయకులు దేవరకొండ సైదులు, నాగిరెడ్డి, టిజిఓ జిల్లా అధ్యక్షులు కాస్తాల సత్యనారాయణ, కార్యదర్శి వేలాద్రి, టిఎన్‌జివోస్ నాయకులు గుంటుపల్లి శ్రీనివాస్, కొణిదెన శ్రీనివాస్, జడ్ఎస్ జయపాల్, ఇతర ఏపిసి భాగస్వామ్య ఉద్యోగుల సంఘ నాయకులతో కలిసి ఏలూరి మాట్లాడారు. ఈ కార్యక్రమానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు సైతం హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. దీనికి జిల్లాకు చెందిన రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులతో పాటు జిల్లాకు చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్,పోలీస్ కమీషనర్‌లను ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించామని వివరించారు. అలాగే ఎంపిక చేసిన కొందరికి సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనంకు ఉద్యోగుల కుటుంబసభ్యులు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల కుటుంబాలకు వచ్చే వీలుగా ఖమ్మం నగరంలోని ఆరు సెంటర్ల నుంచి ప్రత్యేకంగా బస్‌సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటుతో ఉద్యోగులకు నమ్మకం పెరిగిందన్నారు. అపరిష్కృతంగా ఉన్న ఐదు డిఏలలో ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికి ఒక డిఏను మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఏర్పాటు తర్వాత ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీష్ ఉద్యోగుల 53 డిమాండ్లను ప్రభుత్వం ముందుంచి పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## టీచర్స్ ఎమ్మెల్సీ అభ్యర్థిబరిలోకి కొలిపాక వెంకటస్వామి

### ఓటర్ ఎన్రోల్మెంట్ నమోదు చేయించుకోండి



**ఖమ్మం విద్యావిభాగం, నవంబర్ 1, ప్రభాతవార్త:** ఖమ్మంజిల్లాలో ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్రోల్మెంట్‌లో ముందున్న సిపిఎస్ అభ్యర్థి ఫిబ్రవరి నెలలోజరగనున్న వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పాత పెన్షన్ సాధనే ధ్యేయంగా ఉపాధ్యాయ అధ్యాపక, ఆచార్యుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, యూనియన్లకు అతీతంగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కొలిపాక వెంకటస్వామి బరిలో నిలుస్తున్నారు. అర్హత గల ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ప్రొఫెసర్లు టీచర్ ఎమ్మెల్సీలో మీ యొక్క ఓటును తప్పక నమోదు చేసుకోవాలని ఆయన కోరారు. అలాగే ఓపిఎస్ ఉపాధ్యాయుల ఆశీర్వాదంతో సిపిఎస్ అధ్యాపకున్ని ఎమ్మెల్సీగా గెలిపించుకొని పాత పెన్షన్‌తో పాటు అన్ని సమస్యలు తీరే విధంగా కృషి చేస్తామన్నారు. మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వెంకటస్వామి గెలిపించుకోవలాని టీచర్ ఎమ్మెల్సీ ఓటర్ ఎన్రోల్మెంట్ కొరకు సందేహాల నివృత్తికై 8341341108 నెంబర్‌ను సంప్రదించాలని పలువురు అధ్యాపకులు ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కొలిపాక వెంకటస్వామి, ఎమ్మెల్సీ అభ్యర్థి రాజేందర్,వీరేశం, డా.కె.నర్సింహారావు, రమేష్, రవి, అశోక్, కుమారస్వామి, డా.రవిశంకర్ మొదలగు టీచర్స్, లెక్చరర్స్ ప్రొఫెసర్ పాల్గొన్నారు.

## ఘనంగా చిన్నజీయరు స్వామి జన్మదిన వేడుకలు

**ఖమ్మం కల్చరల్, నవంబర్ 1, ప్రభాతవార్త:**



శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్నశ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామి జన్మదినం సందర్భంగా వికాస తరంగిణి, ఖమ్మంజిల్లా ఆధ్వర్యంలో కాల్వొడ్డు, మోతీనగర్, ఎంఎస్ఆర్ ఫంక్షన్‌హాల్ సమీపంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ స్వామి వారికిజన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామివారి దివ్యశాసనములతో అనేక మంది భక్తులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. స్వామివారి కృప ఆశీస్సులు ఎల్లవేళలా భక్తులపై ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో వికాస తరంగణి ఖమ్మం అధ్యక్షులు పోలా శ్రీనివాసరావు, 35వ డివిజన్ కార్పొరేటర్ యల్లంపల్లి వెంకటరావు, కనకదుర్గ, కేసా సత్యం, వాణి, కృష్ణ ప్రసాద్, లక్ష్మీనారాయణ, కొణతం లక్ష్మణ్, పావని, బేబి రాణి, తాయారమ్మ, వికాస తరంగణి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పవర్‌ప్లాంట్ కార్మికుల వేతనాలు పెంచాలి

**-ఎస్ఎల్ఎస్ ప్రాజెక్టు యాజమాన్యానికి సమ్మె నోటీసు అందించిన కార్మికులు**

*దుమ్ముగూడెం,(ప్రభాతవార్త) ::*

దుమ్ముగూడెం గ్రామం వద్ద ఎస్ఎల్ఎస్ మినీ హైడెల్ పవర్ ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని, గతంలో కుదుర్చుకున్న ఒప్పందాలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కే.బ్రహ్మచారి తెలంగాణ రాష్ట్ర యూనైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొలగాని రమేష్ డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికులతో కలిసి పవర్‌ప్లాంట్ మేనేజర్ జనార్ధన్‌కు సమ్మె నోటీసును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... వేతన ఒప్పందం గడువు ముగిసి 18 నెలలు కావస్తున్నప్పటికి ఎస్ఎల్ఎస్ పవర్ ప్లాంట్ యాజమాన్యం కార్మికులకు వేతనాలు పెంచకుండా తీవ్ర జాప్యం చేస్తుందని, ఇప్పటికే పలు దఫాలుగా యాజమాన్యానికి వేతనాలు పెంచాలని స్కేల్ మార్పు చేయాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించారని, అయినప్పటికి యాజమాన్యం నుంచి ఎటువంటి స్పందన లేదని, అందుకే అందులో పనిచేస్తున్న కార్మికులు సమ్మె చేయడానికి నిర్ణయానికి వచ్చి యాజమాన్యానికి సమ్మె ఇచ్చినట్లు తెలిపారు. నవంబర్ 15వ తేదీ లోపు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో నవంబర్ 15 నుంచి కార్మికులు నిరవధిక సమ్మె చేయనున్నట్లు ఆయన హెచ్చరించారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు యాజమాన్యం తీరుకు నిరసనగా నవంబర్ 7న ప్రాజెక్టు గేటు వద్ద ధర్నా, నవంబర్ 13న ప్రాజెక్టు గేటు ముందు నిరాహార దీక్ష, నవంబర్ 15 నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్లు సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ సమ్మె నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఎస్ఎల్ఎస్ ప్రాజెక్టులో పనిచేస్తున్న కార్మికులు పోరాటాలు చేస్తే సీపీయం పార్టీ అండగా ఉంటుందని ఆ పార్టీ నాయకులు యలమంచి వంశీకృష్ణ, యలమంచి శ్రీనివాస్‌లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పవర్‌ప్లాంట్ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు కే.ప్రకాష్, కార్యదర్శి నాగేశ్వరరావు, నగేష్, నరేంద్ర, రాజు, సతీష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పాయం పర్యటనను విజయవంతం చేయండి

**కాంగ్రెస్ మండలాధ్యక్షులు గొడిశాల**

*పినపాక, నవంబర్ 01, (ప్రభాతవార్త*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శనివారం మండలంలో పర్యటించనున్నట్లు ఈ పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండలాధ్యక్షులు గొడిశాల రామనాథం పిలుపునిచ్చారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ శనివారం మండల పరిధిలోని పోట్లపల్లి, మల్లారం పంచాయతీలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభిస్తారని తెలిపారు. ఆయా పంచాయతీ కార్యాలయాల్లో స్థానికులతో ఏర్పాటు చేసిన ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా స్థానిక సమస్యలపై అధికారులతో సమీక్షిస్తారని తెలిపారు.

## ఉపాధ్యాయులకు సన్మానం

*పినపాక, నవంబర్ 01, (ప్రభాతవార్త*



మండల పరిధిలోని గోపాలరావుపేట ప్రాథమిక పాఠశాలలో దశాబ్దకాలం పాటు ఉపాధ్యాయులుగా పని చేసిన రాంబాబు, మోహన్‌లకు ఆ పాఠశాల నూతన ఉ పాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖాధికారి కొమరం నాగయ్య హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉద్యోగ జీవితంలో బదిలీలు అనేవి సర్వసాధారణమన్నారు. ఉపాధ్యాయులు ఏ పాఠశాలకు వెళ్లినా సమయ పాలన పాటిస్తూ విద్యార్థులకు అంకిత భావంతో విద్య క్రమశిక్షణను నేర్పాలన్నారు. పాఠశాలలో సుదీర్ఘకాలం పాటు విద్యార్థులకు ఉత్తమ బోధన చేసి బదిలీపై వెళ్లుతున్న ఉపాధ్యాయులు రాంబాబు,



మోహన్‌ల సేవలను కొనియాడారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ పుష్కర కాలం పాటు పాఠశాలలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్లడం సొంతింటిని వదిలి వెళ్లినట్లుగా ఉందని భావోద్వేగానికి గురయ్యారు. ఇంతకాలం విధి నిర్వహణలో సహాయ సహకారాలు అందించిన అధికారులకు, గ్రామస్తులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నూతన ఉపాధ్యాయులు వినయ్, లక్ష్మి, దీవెన, కుమారీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పినపాక స్కూల్‌కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయురాలు రమణ, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు రామిరెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బియ్యం వితరణ

*పినపాక, నవంబర్ 01, (ప్రభాతవార్త*



మండల కేంద్రానికి చెందిన సొంపల్లి సాయిబు కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పినపాక ఆటో యూనియన్ సభ్యులు మృతుని కుటుంబానికి అండగా నిలిచి 25 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు బోడ తిరుపతి, లింగమల్లు ఉస్మాన్, తోకల సతీష్, తోకల సాయికుమార్, కోడిరెక్కల సత్యం, బాలసాని విజయ్, సాయిరాం, వర సంకీర్త, సొంపల్లి ప్రశాంత్ పాల్గొన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థినికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

*భద్రాచలంటౌన్, (ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలం చిన్నఆర్లగూడెం గ్రామానికి చెందిన పెనుబల్లి హర్షిత అనే విద్యార్థిని ఇటీవల ఎంబీబీఎస్ సీటు సాధించిన విషయం విధితమే. ఈ తరుణంలో భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు ఆశీర్వాదం కొరకు శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసింది. గిరిజన కుటుంబంలో జన్మించిన హర్షిత ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని రాగా వెంటనే స్పందించి రూ.10వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదేవిధంగా ప్రతి సంవత్సరం చదువుకోవడానికి పుస్తకాలకు అయ్యే ఖర్చును తానే భరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావుకు హర్షిత కుటుంబసభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

## సాకేతపురి ఆంజనేయ స్వామి ఆలయంలో అన్నదాన కార్యక్రమం

*సారపాక, (ప్రభాతవార్త:*



భద్రాద్రికొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండలం సారపాకలోని సాకేతపురి ఆంజనేయస్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా సాకేతపురి ఆంజనేయ స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమంను ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం నుండి స్వామివారికి అభిషేకము, వస్త్రాలంకరణ, అష్టోత్రము, ఆకు పూజ, హనుమాన్ చాలీసా వంటి ప్రత్యేక పూజా కార్యక్రమాఉల నిర్వహించడం జరిగింది. అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న ప్రసాద వితరణ(అన్నదాన) కార్యక్రమం నిర్వహించారు. సుమారు 500 మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాకేతపురి ఆంజనేయ స్వామి సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ.. గత ఎనిమిది సంవత్సరాల నుండి భక్తుల సహాయ సహకారాలతో ప్రతి నెల అమావాస్య రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని, అదేవిధంగా దాతలు, భక్తులు ధన రూపేనా, వస్తురూపేనా, శ్రమ రూపమే, సహాయ సహకారాలు అందించి ఆలయ అభివృద్ధికి తోడ్పడవలసిందిగా కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సాకేతపురి ఆంజనేయస్వామి సేవ సమితి సభ్యులు, భక్తులు, అయ్యప్ప స్వాములు, మహిళా భక్తులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా పాలన లక్ష్యం

**-ఇంటింటి సంక్షేమ పథకాలు లబ్ధి**

**-రూ.కోటి 20లక్షలతో మోతె బిటి రోడ్డు పనులు ప్రారంభం**

**-పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

*బూర్గంపహాడ్ (ప్రభాతవార్త:*



అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన లక్ష్యమే పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోతె గ్రామంలో జాతీయ రహదారికి నుండి గ్రామంలోకి వెళ్లేందుకు నిర్మించనున్న బిటి రోడ్డు పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుమారు రూ.కోటి 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటి రోడ్డు పనులను ప్రారంభించడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. ఇటీవల నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధికి కావలసిన నిధులను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాని పలు అభివృద్ధి కార్యక్రమాలకు సానుకూలత వ్యక్తం చేశారని, నియోజకవర్గం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. సంక్షేమ పథకాలు నేరుగా పేదలకే చేరుతాయని, ఏ సమస్య ఉన్న నేరుగా తన దృష్టికి తేవాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఇల్లు విషయంలో దళారులు మాట నమ్మొద్దు అని పారదర్శకంగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు అందిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో అందని ద్రాక్షలా విద్యవ్యవస్థ

*చర్ల, (ప్రభాతవార్త :*



ఏజెన్సీలో విద్య అందని ద్రాక్షగా మారిపోతుందని, గుడిసెల కిందనే ఏజెన్సీలో పాఠ్యాంశాల బోధన జరుగుతుందని సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ చర్ల, దుమ్ముగూడెం సబ్ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఏర్పాటు సమావేశంలో సతీష్ మాట్లాడుతూ .. పూర్తిగా ఏజెన్సీ మండలమైన చర్లలో నాలుగు పంచాయతీలు బక్క చింతలపాడు, రామచంద్రాపురం, కిష్టారం, కొర్కట్పాడు గ్రామాలలో పాఠశాలలు ఉన్నప్పటికి అవి గుడిసెలకే పరిమితమయ్యాయని, బిల్డింగులు లేవని, టీచర్లు కూడా అరకొరగా ఉన్నారని అన్నారు. బిల్డింగులు నిర్మించాలని కోరుతూ ఎమ్మార్వో, ఎండీవో, ఎంఈవోలకు వినతిపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొంది యుయన్న, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు



**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
మాజీ ప్రధాని, పేదల సంక్షేమమే ఎజెండాగా పనిచేసిన మహానుభావురాలు ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను ఇల్లెందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి, అనంతరం గోవింద్ సెంటర్‌లోగల ఇందిరాగాంధీ విగ్రహానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య, పట్టణ పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతే కాకుండా ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో సైతం ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ దేశంలో ఇందిరమ్మ హయాంలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా గడిపారన్నారు. దేశం కోసం దేశ ప్రజల ప్రాణాల కోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా నిరంతరం ప్రజల్లోనే ఉండి పాలన కొనసాగించిన మహానేత ఇందిరాగాంధీ అని అన్నారు. హరిత విప్లవం, పేదిరిక నిర్మూలనకు విశేషంగా కృషి చేసిన వీరనారి ఇందిరాగాంధీ అని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం, దేశం కోసం ప్రాణాలను అర్పించిన కుటుంబం గాంధీ కుటుంబమని గుర్తు చేశారు. గరీబీ హఠావో నినాదంతో ముందుకు వెళ్లిన మహనీయులు గాంధీ కుటుంబం అని పేర్కొన్నారు. ఇందిరాగాంధీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు పట్టణ అధ్యక్షుడు దొడ్డ దానియేల్, మండల అధ్యక్షుడు పులి సైదులు, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు జె.వెంకటేశ్వర్లు, వైఎల్‌ఛైర్మన్ జానీ, మాజీ ఛైర్మన్ యాదల్లి అనసూయ, జాఫర్, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిల్ల శ్రీనివాస్, సతీశ్, సుదర్శన్‌కోరి, నాగన్న, శంకర్, సాల్మన్, వెంకన్న, సైదామియా, కమల్‌కోరి, చెంచమ్మ, పద్మ, బాబురావు, పోషం, మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## అమరుల ఆశయాల వెలుగులో పయనిద్దాం




**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**
భారత విప్లవోద్యమంలో అసువులు బాసిన అమరు ఆశయాల వెలుగులో ముందుకు పయనిద్దామని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, సిపిఐ ఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ అన్నారు. శుక్రవారం ఇల్లెందు పట్టణంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పగడాల వెంకన్న స్తూపం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ కార్యదర్శి షేక్ యాకూబ్‌షావలి అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో రెండు నిసిషాలు అమరవీరులకు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. గడిచిన 50 సంవత్సరాలలో సొంత జీవితాలను వదిలిపెట్టి కష్టాలు, కన్నీళ్ల, జైలు నిర్బంధాలను ఎదుర్కొని పీడిత ప్రజల పక్షాన నిలబడి కొట్లాడిన విప్లవకారులను దొరలు, భూస్వాములు, గుండాలు పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. పోలీస్ బూటకపు ఎన్‌కౌంటర్ల పేరుతో వందలాది మంది విప్లవకారులను నేలకూల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల ఆధీనంలో ఆయుధాలను ఎక్కుపెట్టి ఆత్మరక్షణ పోరాటం కొనసాగించిన కాచనపల్లి అమరవీరులు, ముస్కీ, గొందిగూడెంలో బత్తుల వెంకటేశ్వర్‌రావు, నీలం రామచంద్రయ్య, జంపాల చంద్రశేఖర్‌ప్రసాద్, దొరన్న, లడాయి గడ్డలో ఎల్లన్న, రోళ్లగడ్డలో లింగన్న, మురళి, బక్కచింతలపల్లిలో గణేష్, వీసం బాటన్న, రాయల చంద్రశేఖర్, గుండాల చేతిలో బొర్ర వీరాస్వామి, పావన్న, ధనుంజయ్, తుమ్మలపల్లి హనుమంతరావు ఇలా ఎంతో మంది అసువులు బాసారని అన్నారు. అమర వీరుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ ఇల్లెందు ఏరియా అధ్యక్షకార్యదర్శులు పాయం వెంకన్న, మల్లెల వెంకటేశ్వర్లు, శేషయ్య, మల్లేష్, రఘు, గురునాథం, విరన్న, రంజాన్, ఎలేందర్, భాజ్యు, శీను, రామారావు, సంపత్, మహేశ్, విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందులో దేదీప్యమానంగా దీపావళి సంబురాలు




**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:**
చెడుపై మంచి సాధించిన విజయాన్ని కాంక్షిస్తూ ప్రతియేటా జరుపుకుంటున్న దీపావళి పర్వదినాన్ని ఇల్లెందు ప్రాంతమంతా ప్రజలు సఖసంతోషాలతో జరుపుకున్నారు. దీపావళి పర్వదినం అనగానే ప్రజలు, ముఖ్యంగా వ్యాపార వర్గాలు ఎంతో భక్తి శ్రద్ధలతో తమ వ్యాపారాభివృద్ధి జరగాలనే కృతనిశ్చయంతో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహిస్తుంటారు. గురుశుక్రవారాలలో ఇల్లెందు ప్రాంతంలోని ఆలయాన్ని ప్రత్యేక పూజాకార్యక్రమాలను, అభిషేకాలు నిర్వహించగా ప్రజలంతా




ఎంతో భక్తి శ్రద్ధలతో ఇంళ్లను శభ్రం చేసుకుని లక్ష్మీదేవిని ప్రత్యేకంగా పూజించారు. అంతే కాకుండా ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సైతం తన క్యాంపు కార్యాలయంలో దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని పూజలను నిర్వహించారు. అనంతరం క్యాంపు కార్యాలయం ఆవరణలో బాణాసంచా కాల్చుతూ ప్రజలకు శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ దీపావళి పర్వదినం నియోజకవర్గ ప్రజల్లో చీకటిని పారదోలి వెలుగులు నింపాలని కోరుకున్నారు. ప్రజలంతా సుఖసంతోషాలతో నిండునూరేళ్లు అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలతో పరిఢవిల్లేలా భగవంతుడి ఆశీస్సులు ఉండాలని అన్నారు. ఇక బాణాసంచా పేళుల్లతో పట్టణంతోపాటుగా, గ్రామీణ ప్రాంతాలన్నీ సందడిగా తయారయ్యాయి. పట్టణంలోని పలు భవంతులకు ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. చిన్న, పెద్ద తేడాలేకుండా బాణాసంచాను కాల్చుతూ ఆనందంగా గడిపారు.

## జంపాల, రామచంద్రయ్యల ఆశయాలను కొనసాగిద్దాం




**ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:**
విద్యారంగ సమస్యలపై పోరాటం చేస్తున్న పీడీఎస్‌యూ నిర్మాత జంపాల ప్రసాద్, నీలం రామచంద్రయ్యలను ఎమర్జేన్సీ కాలంలో పోలీసులు పట్టుకుని ఇల్లెందు చీకటిగండ్ల ప్రాంతంలో చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపారని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జి.మస్తాన్ పేర్కొన్నారు. శుక్రవారం ఇల్లెందు మండలం కొమరారం హైస్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జంపాల చంద్రశేఖర్, రామచంద్రయ్యల త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ నవంబర్ 4వ తేదీన ఇల్లెందులో సంస్మరణ సభ, ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ సర్కార్ అధికారంలోకి వచ్చినప్పటికీ విద్యార్థులకు చెల్లించాల్సి న స్కాలర్‌షిప్‌లను ఇంకా విడుదల చేయలేదని అన్నారు. హాస్టల్స్‌లోఉండే విద్యార్థులకు అందించే మెస్‌ఛార్జీలను నామమాత్రంగా పెంచారని పెంచిన మెస్‌ఛార్జీలు ఎటూ సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఏర్పడి పదేండ్లు గడుస్తున్నప్పటికీ విద్యార్థుల జీవితాలు మారడం లేదని విద్యారంగా సమస్యలన్నీ పేరుకుపోతున్నాని అన్నారు. ప్రభుత్వ పాఠశాల భవనాలు చాలా శిథిలావస్థలోనే ఉన్నాయని వాటిని బాగుచేయాలనే ఆలోచన ప్రభుత్వాలకు పట్టడం లేదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని జంపాల చంద్రశేఖర్, నీలం రామచంద్రయ్యల శ్రీపాద శ్రీహరి లాండి అమరుల బాటలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థి నాయకుడు మోతీలాల్, గాంధీ, జోగా కృష్ణ, రవి, తదితరులు పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## అమరవీరుల ఆశయ సాధనకై పోరాడుదాం..



**టేకులపల్లి, ప్రభాతవార్త, నవంబర్ 01:**
భూమి కోసం భుక్తి కోసం తమ నూరేళ్ల జీవితాన్ని పేద ప్రజలకు అంకితం చేసిన అమరవీరుల ఆశయసాధనకై పోరాడాలని అలా పోరాడినప్పుడే వారికి అర్పించే నిజమైన నివాళి అని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు కల్తి వెంకటేశ్వర్లు ,భూక్య హర్ష,ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకులు డీ ప్రసాద్ అన్నారు. టేకులపల్లి మండలంలోని బస్టాండ్ సెంటర్ వద్ద అమరవీరుల స్మారక వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... పేద ప్రజల విముక్తి కోసం వారి సమస్యల పరిష్కారనికై పోరాడుతూ అమరులైన వీరులకు జోహర్లు అర్పించారు. పోడుభూముల పరిష్కరం కోసం, పేద ప్రజల అనేక సమస్యల కోసం నిస్వార్థంగా పనిచేస్తూ ప్రజల ఆధారభిమానలు పొందిన నాయకులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం నాయకులు ఎట్టి నరసింహారావు, గుగులోత్ రాంచందర్, బానోత్ వెంకట్రాం, చంద్య, వెంకన్న, శంకరాచారి,భూక్య నర్సింగ్, భూక్య కీర్యా, బోడ మంచా, బిచ్చ, లాలమ్మ, నోముల భానుచందర్ పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి: ఎమ్మెల్యే కోరం

**టేకులపల్లి, ప్రభాతవార్త, అక్టోబర్ 31:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని గంగారం గ్రామపంచాయతీలోని ఆశ్రమ పాఠశాలలో పరిసరాలు పరిశుభ్రంగా లేవని, వాటిని శుభ్రంగా ఉంచాలని ఆశ్రమ పాఠశాల హెచ్ఎంను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశించారు. టేకులపల్లి మండలంలోని సంపత్‌నగర్ గ్రామ పంచాయతీలో డీఎంఎఫ్‌టీ 21లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డ శంకుస్థాపన, ఆశ్రమ పాఠశాలను ఆయన గురువారం పరిశీలించారు. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడారు... గ్రామాలను అభివృద్ధి చేయడమే లక్ష్యమని, ప్రతి గ్రామ పంచాయ తీని సుందరంగా తీర్చిది ద్దుతామని అన్నారు. ఆశ్రమ పాఠశాలలో ఇబ్బందు ఉంటే చెప్పాలాలని విద్యార్థులను అడిగారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని హెచ్ఎంకు సూచించారు. పాఠశాలలో కావల్సిన వసతులను ఐటీడీఏ పీవోకు తెలియ జేస్తామన్నారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చదువు చెప్పాలని అన్నారు. విద్యార్థులను క్రమశిక్షణతో చదువుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవా నాయక్, కాంగ్రెస్ నాయకులు ఈది గణేష్, రెడ్యానాయక్, సర్దార్, మధు, సమ్మయ్య, శివాజీ, ఏఈ నవీన్ పాల్గొన్నారు.

# మండల కేంద్రంలో రైతు బజార్ ఏర్పాటు చేయాలి

**కూరగాయల దుకాణాల్లో అధిక ధరలు,ఎక్కడా దర్శనమివ్వని ధరల పట్టికలు**



దమ్మపేట,ఏజెన్సీ, ,ప్రభాతవార్త ;దమ్మపేట మండల కేంద్రంలో రైతు బజార్ ఏర్పాటుకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కృషి చేయాలని పలువురు కొరుతున్నారు.కూరగాయల దుకాణాల్లో అధిక ధరలు చెల్లించి ఇబ్బందులు పడుతున్నా పేద, మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రైతు బజార్లను ప్రవేశపెట్టారు.రైతు బజార్ ఏర్పాటు వల్ల రైతు పండించిన పంట నేరుగా రైతులే స్వయంగా వచ్చి కూరగాయలను విక్రయంచుకునే వెసులుబాటు ఉంది.ఇలా రైతు దళారులనునమ్ముకోకుండా నేరుగా విక్రయించటం ద్వారా రైతు లాభ పడటమే కాకుండా వినియోగదారుడికి లబ్ధి చేకురుతుంది.రైతులు తాము పండించిన కూరగాయలను నేరుగా విక్రయించటం ద్వారా దళారుల ప్రభావం లేకపోవటంతో కూరగాయల మార్కెట్‌లో కంటే రైతు బజారులో కూరగాయల రేట్లు తక్కువగా ఉండే అవకాశం ఉంది.ఈ పద్ధతి ద్వారా తాజా కూరగాయలు లభించటమే గాక వినియోగా దారుడికి తక్కువ ధరకు కూరగాయలు లభిస్తాయి.రైతు బజార్ వ్యవస్థ వల్ల ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో మేలు చేకూరుతుంది.దమ్మపేట మేజర్ పంచాయాతీలో సుమారు 15 వేల జనాభాతో పాటు మండల పరిధిలో సుమారు 10 గ్రామాల ప్రజలు మండల కేంద్రానికి ప్రతి రోజు వివిధ పనుల నిమిత్తం వచ్చిపోతుంటారు.ఇంత వివరంగా ఎందుకు ప్రస్తావించాల్సి అవసరం వచ్చిందంటే శతాబ్ది కాలంగా దమ్మపేటలో జరిగే వారాంతపు సంతకు చుట్టు ప్రక్కల గ్రామాలతో పాటు మేజర్ పంచాయతీ పరిధిలో అధికులే ఈ సంతలో చౌక ధరలకు కూరగాయలు కొనుక్కోవటానికి వస్తున్నారు అంటే అర్థం చేసుకోవచ్చు.మండల పరిధిలో రైతు బజార్ అవశ్యకతను గుర్తించి పాత సంతను నిర్వహించిన స్థలన్ని రైతు బజారుగా చేయాలని రైతు బజార్ కొరకు ప్రస్తుత ఎమ్మెల్యే కృషి చేయలని ప్రజలు కోరుతున్నారు. కూరగాయల దుకాణంలో ఒక్కొక్క దుకాణంలో ఒక్కో ధర ఉంటుంది.ఏ కూరగాయల దుకాణంలోను రేట్ల పట్టిక ఉండదు వాళ్ళు ఎంత అడిగితే అంతా వినియోగదారుడు ఇవ్వవలసిందే.ఈ దుకాణాలపై ఆధికారుల పర్యవేక్షణ లేదనే చేప్పాలి.అసలు మార్కెటింగ్ శాఖ ఉందా లేదా అనేది మనకు మనం ప్రశ్నించుకోవాలి.మండల పరిధిలో పేద, మధ్యతరగతి కుటుంబాలు అధికంగా ఉన్న ఈ ప్రాతంలో రైతు బజార్ అవశ్యకతను గుర్తించి అన్ని రాజకీయ పార్టీలు అలోచించాలని ప్రజలు కోరుతున్నారు.

**అధిక ధరలతో ఇబ్బంది పడుతున్నాం. నల్లగట్ల సత్యంబాబు రైతు ;**



కూరగాయల దుకాణాల్లో కనీసం ధరల పట్టిక కూడ ఏర్పాటు చేయరు.ఏ కూరగాయి ఎంత ధర ఉందో తెలియదు.వారు చెప్పినంత ధరకు కొనాల్సిందే.పేద,మధ్యతరగతి కుటుంబాలు ఎక్కువగా నివసిస్తున్న ఈ ప్రాంతంలో రైతు బజార్ ఏర్పాటు చేయాలి.రైతు బజర్ ఏర్పాటు వలన దళారి వ్యవస్థ పోయి కూరగాయలు పేద,మధ్యతరగతి ప్రజలకు ధరలు అందు బాటులోకి వస్తాయి.

**పాత సంత స్థలంలో రైతు బజార్ ఏర్పాటు చేయాలి ఎస్.కె.రెహమాన్,జనసేన మండల అధ్యక్షులు**

; సామాన్య మధ్య తరగతి కుటుంబాలు కూలీకి వెళ్ళి రోజంతా కష్టపడి సంపాదించినది సోమ్ము కూరగాయలకే పోతుంది.నిత్య అవసర ధరలు ఆకాశాన్నంటాయి సామాన్య మధ్యతరగతి కుటుంబాలు బ్రతికేది ఎలా.ఎటువంటి భేషజలకు పోకుండా రైతు బజార్ ఏర్పాటుకు ప్రభుత్వ యంత్రంగం పాత సంత నిర్వహించిన స్థలంలో నిర్మాణానికి కృషి చేయాలి.




## అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## నేషనల్ వాలీబాల్‌కు ఎంపికైన చీపురుగూడెం గిరిజన విద్యార్థి

దమ్మపేట రూరల్ ,నవంబర్ 01 ప్రభాతవార్త :



మట్టిలో మాణిక్యాలు ఉంటారనే విషయాన్ని మరొకసారి చీపురుగూడెం ఆశ్రమపాఠశాల విద్యార్థులు నిరూపించారు. గత నెల 28 వ తేదీనుండి 30వ తేదీవరకు పెద్దపల్లి జిల్లాలోని గోధావరి ఖనిలో జరిగిన అండర్ 17, రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో గిరిజన విద్యార్థులు పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న బాలికలు, బాలురు ఈ పోటీలలో పాల్గొనగా భద్రాచలం ఐటిడిఏ పరిదిలో ఉన్న ఆశ్రమ పాఠశాలల్లో ని విద్యార్థినిలు (బాలికలు) నలుగురు పాల్గొన్నారు. కాగా ఒకరు జాతీయ స్థాయికి ఎంపిక కాబడ్డారు. బాలురు ఏడుగురు పాల్గొనగా ఇద్దరు విద్యార్థులు జాతీయ స్థాయికి ఎంపిక కాబడ్డారు. వీరిలో దమ్మపేట మండలానికి చెందిన చీపురుగూడెం ఆశ్రమ పాఠశాల పదవతరగతి విద్యార్థి గొప్ప విష్ణువర్ధన్‌బాబు జాతీయ స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఎంపిక కాబడిన విద్యార్థులకు తమిళనాడులో ఈ నెల4వతేదీనుండి ఏడవ తేదీవరకు జరిగే జాతీయస్థాయి వాలీబాల్ పోటీలలో మన రాష్ట్రం నుండి పాల్గొననున్నట్లు స్పోర్ట్స్ ఆఫీసర్ బి. గోపాలరావు తెలిపారు. కాగా చీపురుగూడెం పాఠశాలనుండి జాతీయస్థాయిలో జరిగే వాలీబాల్ అండర్ 17 విభాగానికి ఎంపికైన విష్ణువర్ధన్‌బాబును పాఠశాల ప్రధాన ఉపాధ్యాయరాలు డి.సునీత, వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.వీరభద్రం , ఎ.వి మాస్టారు, జోగారావు, బోడయ్య, వెంకటేశ్వరరావు, గ్రామస్థులు తదితరులు అభినందనలు తెలిపారు.

## ఘనంగా ఎఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవం




అశ్వారావుపేట రూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త: మండల కేంద్రం అశ్వారావుపేటలో ఎఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద ఎఐటియుసి జెండా ఆవిష్కరించి అనంతరం పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కేక్ కట్ చేసిన అనంతరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి సయ్యద్ సలీమ్ మాట్లాడుతూ భారతదేశంలో ఎఐటియుసికి ఒక ఘనమైన చరిత్ర ఉందని, ఎన్నో పోరాటాలకు స్పూర్తిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి, సిపిఐ నాయకులు పఠాన్ జలాల్, గన్నెన రామకృష్ణ, దోమల అనిల్, నూకవరపు విజయ్‌కాంత్, వగ్గెల అర్జునరావు, సత్యవతి, సూర్యకుమారి, సైదా, మున్నా, ఖాదర్, జిలానీ, శ్రీను, బాలయ్య పాల్గొన్నారు.

## నందిపాడులో అమరవీరుల సంస్మరణ సభ

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త: మండల పరిధిలోని నందిపాడు గ్రామంలో అమరవీరుల సంస్మరణ సభ జరిగింది. ధర్మల శ్రీరాములు అధ్యక్షతన శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా పాల్వంచ డివిజన్ కార్యాదర్శి గోకినేపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ భూమి కోసం, ముక్తి కోసం పోరాడిన అమర వీరులను, పీడిత ప్రజల కోసం భారత విప్లవోద్యమంలో ప్రాణాలర్పించిన విప్లవ యోధులను తలుచుకుంటూ జోహార్లు అర్పించారు. దేశంలో నూతన ప్రజాతంత్ర్య విప్లవాన్ని పూర్తిచేసి తద్వారా సోషలిస్టు విప్లవాన్ని విజయవంతం చేయడం ద్వారానే ఆ వీరులకు నిజమైన వారసులుగా నిలబడతామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను ఎటువంటి కొర్రీలు లేకుండా అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసం బుచ్చిరాజు, పండ ముత్యాల, కుంజా అర్జున్, కారం మల్లేష్, కాక బాబు, ధర్మల రాంబాబు, జెట్ట నారాయణ, కొర్రి రాజు, లక్ష్ముడు, కారం అర్జున పాల్గొన్నారు.

## ఘనంగా దీపావళి వేడుకలు





అశ్వారావుపేట రూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త దీపావళి పర్వదిన వేడుకలను గురువారం అశ్వారావుపేట మండల వ్యాప్తంగా ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ నేపథ్యంలో



పట్టణంలోని పలు దేవాలయాల్లో భక్తులు విశేష పూజలు జరిపారు. వ్యాపారులు లక్ష్మిపూజలను ఘనంగా నిర్వహించారు. గృహాల్లో మహిళలు దీపాలు వెలిగించి ఆకర్షణీయమైన రూపాలతో ప్రదర్శింప చేశారు. వివిద రకాల పిండివంటలను తయారు చేసి అమ్మవారికి నైవేద్యం పెట్టారు. సాయంత్రం చిన్నారులు, పెద్దలు వివిధ రకాల బాణసంచా సామగ్రి కాల్చుతూ పండుగ వేడుకను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

## పొట్టిశ్రీరాములు ఘన నివాళి

అశ్వారావుపేట రూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త: ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. భద్రాచలం రోడ్‌లో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి ఆర్యవైశ్య నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్రరాష్ట్ర అవతరణ కోసం ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ డిస్ట్రిక్ జాయింట్ సెక్రటరీ శీమకుర్తి సుబ్బారావు, మండల ఆర్యవైశ్య సంఘ మాజీ అధ్యక్షులు కొణిజర్ల ఉమామహేశ్వరరావు, తోకల హరీష్, పోలేపల్లి శ్రీనివాస్, దూబగుంట్ల శ్రీనివాసరావు, దూబగుంట్ల నరేష్, ఉప్పల పవన్ కుమార్, శేఖర్, రవి, సత్యనాద్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి చిన్నారెడ్డిని కలిసిన యుగంధర్

దమ్మపేట, నవంబర్ 1 ప్రభాతవార్త:



మాజీ మంత్రి, తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డిని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. హైదరాబాద్‌లోని చిన్నారెడ్డి ఆఫీస్‌లో ఆయనను కలుసుకున్న యుగంధర్ పలు అంశాలపై మాట్లాడారు.

## మల్లారంలో నేటి నుండి జాతీయ సేవా పథకం శిబిరం

దమ్మపేట, నవంబర్ 1 ప్రభాతవార్త: మండల పరిధిలోని మల్లారం గ్రామంలో అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల విద్యార్థులచే నేటి నుండి జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. మల్లారం రైతువేదిక వద్ద ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామంలో నవంబర్ 2 నుండి 8వ తేదీ వరకూ వ్యవసాయ కళాశాల చివరి సంవత్సరం విద్యార్థులు పాల్గొని గ్రామంలో సమస్యలు వాటి పరిష్కారానికి అవలంభించవలసిన శాస్త్రీయ పద్ధతులపై అవగాహన కల్పిస్తూ విద్యార్థులు గ్రామ ప్రజలతో మమేకమై సేవా కార్యక్రమాలు చేపడతారని అన్నారు. ఈ 7 రోజులు గ్రామంలో ఉండే రోడ్లు, కార్యాలయాలను శుభ్రం చేయడం, మొక్కలు నాటడం, వైద్య శిబిరం, పశు వైద్య శిబిరం, భూసార పరీక్షలు, పంటల సాగులో ఉత్తమ మైన యాజమాన్య పద్ధతులపై అవగాహన నిర్వహించడం జరుగుతుందన్నారు.

## నీటి పారుదల శాఖ మంత్రితో తుమ్మల సమావేశం

దమ్మపేట, నవంబర్ 1 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హైదరా బాద్‌లో శుక్రవారం తెలం గాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమావేశమయ్యారు. ఈ క్రమంలో సత్తుపల్లి ట్రంక్‌కు సంబంధించి వచ్చే పంట కాలం లోపల నీరు వచ్చే విధంగా పనులు ప్రారంభించి సత్తుపల్లికి నీరు ఇవ్వాలని మంత్రి తుమ్మల ఉత్తమ్‌ను కోరారు. అదే విధంగా



ఇందుకు కావల్సిన భూసేకరణ, ఇతర పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు.

# సింగరేణి మండలలో దీపావళి వేడుకలు

**కారేపల్లి,నవంబర్ 1, ప్రభాతవార్త :**
సింగరేణి మండల వ్యాప్తంగా దీపాలు పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయాలను ఇళ్ళను విద్యుత్ దీపాలతో అలకంరించారు. ఇళ్ళ గుమ్మాలకు రంగురంగుల బంతిపూలతో తోరణాలుగా మార్చి రూపుదిద్దారు. మండల కేంద్రమైన కారేపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ప్రత్యేకంగా బాణసంచా దుకాణాలను ఏర్పాటు చేశారు. కాగా కారేపల్లి మార్వాడి సంఘం నాయకులు శివాలయంలో సురేందర్ మనియార్ దంపతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజజాంరి సాయిశర్మ లక్ష్మీ ప్రత్యేక పూజలు హోమం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.










# రహదారి మరమ్మత్తు పనులు

**కారేపల్లి,నవంబర్ 1, ప్రభాతవార్త :**
రొట్టే మాకు రేవు మాదారం గ్రామాల మధ్య గల బీటీ రహదారి మార్గం ఇరువైపులా చెట్లు అలుముకుని ప్రయాణించటానికి వీలు లేని దుస్దితి నెలకొంది. ద్విచక్ర వాహనాదారఉలు తరచుగా ప్రమాదాలకు గురి కావాలల్సి వస్తుంది. ఇటీవల ఈ రహదారి మార్గంలో ఒకరు మృతి చెందిన విషయం విధితమే. రహదారి పరిస్దితిని తెలుసుకున్న మాజీ ఎంపీటటీసీ భాగం రూపా నాగేశ్వరరావు సహకారంతో రహదారి మార్గాన్ని లెవెల్ ట్రాక్టర్ ద్వారా శుభ్రం చేశారు. రహదారికి ఇరువైపులా చెత్తా చెదారం తొలగించడంతో పాటు మూల మలుపుల వద్ద భూమిని లెవెల్ చేశారు. దీంతో గత కొన్ని రోజులుగా ఇబ్బందులు పడుతున్న వాహనదారులకు కొత ఉపశమనం కలిగింది. అయితే ఈ మార్గంలో పలు ప్రాంతాల్లో బీటీ రహదాంరి మార్గం వర్గాలకు కొట్టుకుపోవడంతో లోతైన గుంటలు ఏర్పడి వాహనాలకు తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయి. పంచాయితీరాజ్ అధికారులు తక్షణమే తాత్కాలిక మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉందది. కాగా వాహనదారుల ఇబ్బందులను గమనించిన మాజీ ఎంపీటీసీ రూప నాగేశ్వరరావుకు స్దానికులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు. అయితే రహదారి మార్గాన్ని శుభ్రం చేసే క్రమంలో వడ్డే వెంకన్న, గుర్రం నర్సింహారావు, తన్నీరు శేఖర్, రాయల రామారావు, తాళ్ళూంరి రాంబాబు, కావేటి నాగేశ్వరరావుల పర్యవేక్షణలో పనులు నిర్వహించారు.



## నాయ్యవాధి మాధవరావుకు మాతృవియోగం



**కారేపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త :**
భద్రాద్రికొత్తగూడెం జిల్లాకు చెందిన ప్రముక న్యాయవాధి కారేపల్లి మండల చీమలపాడుకు చెందిన భాగం మాధవరావుకు మాతృవియోగం కలిగింది. భాగం భ్రమరాంబ (75) మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న భ్రమరాంభ పరిస్దితి విషమించి మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంభశివరావు సందర్శించి నివాళ్ళులర్పించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.... చీమలపాడు ప్రాంతంలో సీపీఐకి భాగం వారి కుటుంబం కొండంత అండగా ఉంటూ పార్టీ అభివృద్ధి పాటు పడుతుందన్నారు. ఎన్నో నిర్బందాలను ఎదురించి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకుపోవటంతో భాగం వారి కుటుంబం చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. భాగం భ్రమరాంబిక సీపీఐ కార్యకర్తలను తల్లిగా భాగం రంగయ్య కుమారులు భాగం వెంకటనారాయణ, భాగం మాధవరావు, కూతురు చైతన్యలను ఎమ్మెల్యే పరామర్శించి సానుభూతి తెలిపారు. భ్రమరాంబికకు నివాళులర్పించిన వారిలో సీపీఐ నాయకులు ఉంగరాల సుధాకర్, వేల్పుల ధన్‌రాజ్, కరుణాకర్, పాటటి అనంతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రవీణ్ ఇంట్లో దీపావళి సంబరాలు



**వైరా, నవంబర్01,ప్రభాతవార్త:**
యువజన కాంగ్రేస్ నాయకుడు గ్రంధి ప్రవీణ్ నివాసంలో దీపావళి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ దీపావళి సంబరాల్లో పిసిసి కార్యదర్శి కట్ల రంగారావుతో పాటు వైరా పట్టణ కాంగ్రేస్ నాయకుడు దార్న రాజశేఖర్, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాత అభిమాన సంఘం నాయకులు పాల్గొనాననరు. ఈ సందర్భంగా అందరూ క్రాకర్స్ ను వెలిగించి దీపాలు సంబరం జరుపుకున్నారు. పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు మాట్లాడుతూ చెడుపై మంచి గెలిచే విధంగా దీపావళి మంచికి ప్రతిరూపంగా నిలిచిందని అనాననరు. ప్రవీణ్ ఇంట్లో సంబరాలు చేయడం ఎంతో శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో మిట్టపల్లి శ్రీనివాసరావు, మిట్టపల్లి రాఘవరావు, అనుమోలు భాస్కర్‌రావు, తాటికొండ రాము, మైలవరపు శ్రీనివాస్‌రావు, జనార్ధన్, గుండెల రవి, పెనుగొండ ఉపేందర్, మిట్టపల్లి సత్యనారాయణ, బండారి క్రిష్ణారావు, పసుమర్తి శేఖర్, రాయల నాగేశ్వరరావు, రాజారావు పాల్గొన్నారు.

## బీద విద్యార్థికి కొండబోలు ఆర్థిక సహాయం

**వైరా, నవంబర్01,ప్రభాతవార్త:**
బ్రాహ్మణపల్లికి చెందిన కాంద్ర కిరణ్ అనే విద్యార్థి కరీంనగర్ ప్రతిమ వైద్య కళాశాలలో ఎంబిబిఎస్‌లో సీటు సాధించాడు. హాస్టల్ పుస్తకాలు, ఇతర ఖర్చులు ధాతల సహకారం ఉంటే తప్ప భరించే స్థితి లేదు. కిరణ్ పరిస్థితిని తెలుసుకున్న సోమవరం గ్రామానికి చెందిన ప్రముఖ ప్రవాస భారతీయులు కొండబోలు సురేష్, వారి అక్క కొండబోలు లలిత కిరణ్‌కు ప్రతి సంవత్సరం రూ.15వేలు ఇస్తానని పేర్కొని ఈ సంవత్సరం రూ.15వేలను ఉపాధ్యాయులు జివి.సూర్యప్రకాశరావు ద్వారా పంపించారు. ఈ మొత్తాన్ని కిరణ్‌కు అందజేశారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## ర్త్రాష స్దాయి గిరిజన సమ్మేళనం జయప్రదం చేయండి...

**కారేపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త :**



తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గుగులోత్ ధర్మా ప్రథమ వర్దంతి సందర్బంగా నవంబర్ 5న ఖమ్మంలో జరిగే రాష్ట్ర స్దాయి గిరిజన సమ్మేళనాన్ని జయప్రదం చేయాలని సింగరేణి మండల గిరిజన సంఘం అద్యక్షులు అజ్మీర శోభన్ నాయక్ శుక్రవారం పిలుపునిచ్చారు. కారేపల్లి మండలంలో ముఖ్య కార్యకర్తల సమావేశం మాలోతు బాలు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్బంగా శోభన్‌నాయక్ మాట్లాడుతూ.... గిరిజనుల సమస్యల పైన స్పందించాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందన్నారు. ప్రభుత్వాలు ఏజన్సీ ప్రాంతాలలో గిరిజన చట్టాలను ప్రతిష్టంగా అమలు చేసి గిరిజనుల అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. ఖమ్మం జరగే రాష్ట్ర స్దాయి గిరిజన సమ్మేళనానికి ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సమావేశానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బానోత్ కిషన్ నాయక్, భూక్యా పవన్‌నాయక్, వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరాగాంధీ వర్దంతి వేడుకలు



**కారేపల్లి, నవంబర్ 1, ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన కారేపల్లి కాంగ్రెస్ పార్టీ కారేపల్లి టౌన్ ప్రెసిడెంట్ పొలగాని శ్రీను ఆధ్వర్యంలో ఇందిరాగాంధీ వర్దంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్బంగా నేతలు మాట్లాడుతూ.... దేశం కోసం పోరాడిన వీరవనిత, సంక్షోభాలను ఎదుర్కొన్న ఉక్కు మహిళ దివంగత ప్రధాని ఇందిరాగాంధీ అని కొనియాడారు. దేశ అభివృద్దిలో మాజీ ప్రదాని ఇందిరా పాత్ర పర్వాలలేదన్నారు. గరీబి హటావో నినాదంతో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు రాజ్యావరణాల రద్దు బ్యాంకుల విలీనం ఇలాంటి ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్న ఘనత మాజీ ప్రధానికి దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తెలంగాణ రాష్ట్ర మహిలా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, జిల్లా వాణిజ్య ఉపాధ్యక్షుడు సురేందర్‌మనియార్, మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ మేదరి టోనీ, మండల నాయకులు ఆదేరన్ల రాములు, మైనార్టీ నాయకులు ఎండి హనీఫ్, ఎస్‌కె షంషుద్దీన్, మజీద్ పాష, ఎస్‌కె షఫీ, కేసగాని రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఉద్యోగానికి దరఖాస్తు చేసుకొండి...

**కారేపల్లి,నవంబర్ 1, ప్రభాతవార్త :**
కారేపల్లి ఎస్ఆర్ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న వైరా తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలో ఔట్ సోర్సింగ్ పద్దతిలో ఉపాధ్యాయ ఉద్యోగానికి ధరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శైలజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో తెలుగు ఫోస్టు గ్రాడ్యుయేట్ టీచర్ స్దానం ఖాళీగా ఉందని, వాటిని ఔట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేసేందుకు ఔత్సాహికుల నుంచి ధరఖాస్తులు కోరుతున్నామన్నారు. ధరఖాస్తు చేసుకునేందుకు సంబంధిత సబ్జెక్టులో గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి డిగ్రీ, పీజీ, బీఈడి, చదివి 55శాతం ఉత్తీర్ణత, 3సంవత్సరాల బోధన అనుభవం కలిగి ఉండాలన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు నవంబర్ 4న సాయంత్రం 5గంటల లోపు కారేపల్లిలోని ఎస్ఆర్ఆర్ కాలేజీలో నిర్వహిస్తున్న గురుకుల పాఠశాలలో సంబంధిత దృవీకరణ జిరాక్స్ ప్రతాలు తీసుకొని ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన దిరిశాల వెంకట రామయ్య



*తల్లాడ, నవంబర్ 01, ప్రభాతవార్త*

తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా కార్యదర్శిగా 38 సంవత్సరాల పాటు ఉపాధ్యాయుడుగా పనిచేసిన దిరిశాల వెంకట రామయ్య ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన టీఎన్‌యూఎస్ జిల్లా అధ్యక్షులు జీవి. సూర్యప్రకాశరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు నాగబత్తిని భాస్కర్ కొనియాడారు. బిల్లుపాడులోని ఎల్ఎఫ్ఎల్‌హెచ్ఎంగా పనిచేస్తున్న దిరిశాల వెంకట్రామయ్య పదవీ విరమణ సందర్భంగా వెంకట్రామయ్యకు జ్ఞాపిక అందజేసిన అనంతరం మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో వెంకట రామయ్య కృషిచేశారని, పాఠశాలలకు శాశ్వత భవనాలు మంజూరులో కూడా దివంగత జక్కంపూడి కృష్ణమూర్తితో సమన్వయంగా ఉంటూ పాఠశాల అభివృద్ధికి కృషిచేశారని కొనియాడారు. ఈ సందర్భంగా వెంకట్రామయ్య మాట్లాడుతూ గ్రామస్థుల సహకారంతో పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారం అందించానని, జక్కంపూడి కృష్ణమూర్తి మరణం తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని, తన ఎదుగుదలలో కృష్ణమూర్తి సహకారం ఎనలేనిదని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సామినేని రామప్పారావు, ఉపాధ్యాయులు దిరిశాల వెంకట నర్సయ్య, ఆర్అండ్‌బి రిటైర్డ్ డిఈ దిరిశాల వెంకట్రామయ్య, దిరిశాల సత్యనారాయణ, దిరిశాల వెంకటేశ్వర్లు, రాంబాబు, సహచర ఉపాధ్యాయులు పాల్గొని సన్మానించారు.

# మత్స్యకారుల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

*సత్తుపల్లి ప్రభాతవార్త:*



మత్స్యకారులు అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయంగా పెట్టుకున్నారని ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందులు అన్నారు. మండల పరిధిలోని బేతపల్లి పెద్ద చెరువులో మూడు లక్షల 30 వేల చేపలను శుక్రవారం విడుదల చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా కోటి 70 లక్షల చేప పిల్లలను చెరువుల్లో విడుదల చేయడానికి టార్గెట్‌గా పెట్టుకున్నామని, ఇప్పటివరకు 95 లక్షలు చేపలను విడుదల చేయడం జరిగిందని, మిగతాయి త్వరలో చెరువుల్లో విడుదల చేయనున్నట్లువారు అన్నారు. సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా 50 లక్షల చాప పిల్లలను చెరువుల్లో విడుదల చేయడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇప్పటివరకు లంక సాగర్, బేతపల్లి చెరువులలో పది లక్షల చాప పిల్లలు విడుదల చేయడం జరిగిందని ఎమ్మెల్యే రాగమయి దయానంద దంపతులు అన్నారు. మిగిలినవి త్వరలో పెద్ద చెన్నా చెరువులలో విడుదల చేయనున్నట్లు వారు తెలిపారు. అధికారులు కూడా చాప్టర్లు విడుదల చేయటంలో శ్రద్ధ చూపి మత్స్యకారులకు సహకరించాలని వారు కోరారు. ఇటీవల కురిసిన వర్షాలు ప్రభావం మూలంగా మత్స్యకారులు వలలో వారి సామాగ్రి దెబ్బతిన్నటువంటి వారందరినీ ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకోనాలను దృష్టిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కొక్క లబ్ధిదారునికి రూ.10వేలు చొప్పున అందించడం ఉన్నట్లు వారు వివరించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో లంక సాగర్‌లో 60 మందికి బేతి పెల్లి మందికి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున ప్రభుత్వం త్వరలో అందించి వారిని ఆదుకోనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గంగారం గ్రామంఒల మాజీ మండల ఉపాధ్యక్షులు దాసరి చిట్టి నారాయణ తనయుడు వ్యాపారవేత్త మండల యువ కాంగ్రెస్ నాయకుడు దాసరి మధుమోహన్ రెడ్డి గ్రామంలో చేసిన ప్రతి అభివృద్ధి వెనుక వారి పాత్ర అమోఘమైనదని ఈ సందర్భంగా తండ్రి కొడుకులను ఎమ్మెల్యే దంపతులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ ఏడి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఎంపీడీవో సిహెచ్.నాగేశ్వరరావు, గిరిజన మత్స్య సహకార సంఘం అధ్యక్ష ఉపాధ్యక్షులు ఒకే కన్నారావు, పొదిలి మారేశ్వర రావు, గ్రామ ప్రముఖులు కొలిగొట్ల చెన్నారావు, ఊకె రమేష్, కే.అప్పారావు, అధికారులు, అనాధికారులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలి

*పెనుబల్లి, నవంబర్ 01, ప్రభాతవార్త*




రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించాలని సిపిఐ ఎం పెనుబల్లి మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు శుక్రవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ హయాంలో సొంత స్థలాలలో గృహాలు మంజూరైన లబ్ధిదారులకు కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయనున్న ఇందిరమ్మ ఇళ్ళలో అవకాశం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సొంత స్థలాలు ఉన్న పేద కుటుంబాలకు గత ప్రభుత్వ హయాంలో ఇంటి నిర్మాణ జీవో విడుదల చేసిన క్రమంలో అప్పటి కలెక్టర్ ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ఇండ్ల నిర్మాణాల కోసం మూడు లక్షల రూపాయలు మంజూరు చేస్తూ ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు కలెక్టర్ అందించారన్నారు. ఆ ప్రొసీడింగ్ కాపీలను అందుకున్న లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను ప్రారంభించారని, చాలా వరకు నిర్మాణ దశలో ఉన్నాయని తెలిపారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం అట్టి జీఓను రద్దు చేయడంలో లబ్ధిదారులకు అన్యాయం జరిగే అవకాశం ఉన్న దృష్ట్యా ఇందిరమ్మ ఇళ్ళ మంజూరులో గతంలో ప్రొసీడింగ్ కాపీలు అందుకున్న గృహ లబ్ధిదారులకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

# సోషలిస్టు సమాజాన్ని సాధించడమే అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి



*తల్లాడ, నవంబర్ 01, ప్రభాతవార్త*

సోషలిస్టు సమాజాన్ని సాధించడమే అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి అని టియుసిఐ ఖమ్మం జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా అన్నారు. మండల కేంద్రమైన తల్లాడలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నవంబర్ 1 నుండి 9 వరకు అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టియుసిఐ తల్లాడ ఏరియా అధ్యక్షులు పఠాన్ నాగుల్‌మీరా అధ్యక్షతన అమరవీరుల చిత్రపటాలకు పూలో నివాళులర్పించి జోహార్లర్పించారు. ఈ సందర్భంగా లాల్‌మియా మాట్లాడుతూ పెట్టుబడీదారి, దోపిడిదారుల సమాజాన్ని ఓడించి, కార్మిక, కర్షక, కష్టజీవుల, స్త్రీలకు సమాన హక్కులను సాధించడమే అమరవీరులకు అర్పించే నిజమైన నివాళి అన్నారు. భారత విప్లవ ఉద్యమంలో తరిమెల నాగిరెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, చంద్ర పుల్లారెడ్డి, రాయల సుభాష్ చంద్రబోస్, టివి కృష్ణ, కొల్లా వెంకయ్య, పంచాయితీ నిర్మల, ఎల్లన్న దొరన్న, బాటన్న ధర్మన, పొట్ల రాము నరసయ్య, పొట్లపల్లి శ్రీశైలం, సుశీల, చింతా లక్ష్మి, కోటన్న, పరశురాములు వారి ఆశయ సాధన కోసం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో పోరాడాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఏరియా కమిటి నాయకులు రమేష్, సోందు, కృష్ణ, అబ్రహం, వెంకటి, సుబ్బారావు, ద్వారక నాగేశ్వరరావు, శేఖర్, దేవా, నాగరాజు, ప్రసాద్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతిపై కేసు నమోదు

*క్రైమ్ ఖమ్మం నవంబర్ 01, ప్రభాతవార్త :*

ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుర్తు తెలియని వ్యక్తి మృతిపై కేసు నమోదు చేసిన వివరాలు ఇలా ఉన్నాయి...పోలీసె కథనం ప్రకారం ఖమ్మం నుండి ఇల్లందు రోడ్డు మార్గంలో కైకొండాయిగూడెం స్టేజి సమీపాన రోడ్డు పక్కన చనిపోయి ఉన్న గుర్తు తెలియని శవాన్ని కనుగొన్నారు. 108 అంబులెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చురీలో ఉంచారు. మృతుని శరీరంపై బచ్చులపండు రంగు టీ షర్టు లైట్‌గ్రీన్ కలర్ పాయింట్ ధరించి ఉన్నాడు ఎడమ కాలుకు గాయమై ఉన్నట్లు గుర్తించారు. మృతుని వయసు 50 నుండి 55 సంవత్సరాలు ఉండొచ్చని ఫిర్యాదు రిపోర్టు ఆధారంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.






సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

# కార్తీకమాసం సందర్భంగా అన్నవరం, పంచారామాలకు ప్రత్యేక బస్సులు

*సత్తుపల్లి, నవంబర్ 1,ప్రభాతవార్త:*



కార్తీకమాసం సందర్భంగా సత్తుపల్లి డిపో నుండి అన్నవరం పంచారామాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్నవరంకు నవంబర్ 3,10,14,17,24 తేదిలలో 64099 సర్వీస్ నెంబర్‌తో డిలక్స్ బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆమె వివరించారు. అన్నవరంకు సత్తుపల్లి నుండి చార్జీ 530 రూపాయలుగా నిర్ణయించినట్లు ఆమె తెలిపారు. అదే విధంగా పంచారామాల్లైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, సామర్లకోట, ద్రాక్షారామం క్షేత్రాలకు నవంబర్ 3,10,17,24తేదిలలో 64097 సర్వీస్ నెంబర్ డిలక్స్ బస్సులు ఏర్పాటు చేశామని, సత్తుపల్లి నుండి చార్జీ 1500రూపాయలు ఉంటుందన్నారు. అన్నవరం, పంచారామాలకు బస్సులకు ఆన్‌లైన్ రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు ఆమె తెలిపారు. 30-40 మంది భక్తులు ఉన్నట్లయితే వారు అడిగిన తేదిలలో పుణ్యక్షేత్రాలకు బస్సులు సమకూర్చుతామన్నారు. శబరిమల వెళ్లే అయ్యప్ప భక్తుల సౌకర్యార్థం అద్దె ప్రాతిపదికన సూపర్‌లగ్జరీ బస్సులు ఇవ్వనున్నట్లు ఆమె వివరించారు. తమిళనాడులోని అరుణాచలగిరి ప్రదక్షిణ, కాణిపాకం, వేలూరు గోల్డెన్ టెంపుల్ పుణ్యక్షేత్రాల దర్శనానికి నవంబర్ 13 రాత్రి బస్సులు బయలుదేరి 16వ తేది ఉదయం సత్తుపల్లికి చేరుకుంటాయన్నారు. సత్తుపల్లి డిపో పరిధిలోని భక్తులందరూ ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సత్తుపల్లి డిపో మేనేజర్ కోరారు.

# గంగారం పిహెచ్‌సిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే



*సత్తుపల్లి, నవంబర్ 11,ప్రభాతవార్త:*

సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలోని ప్రభుత్వ మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో మాట్లాడారు. వారికి చేసిన సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని ఎమ్మెల్యే అన్నారు. రోగులకు ఎప్పుడు వైద్యులు అందుబాటులో ఉండాలని తెలిపారు. రోగుల ఓపి వైద్యులు హాజరు రిజిస్టర్ పరిశీలించారు. టీకా కోసం వచ్చినవారికి సరైన పద్ధతిలో టీకాలు ఇవ్వాలని సూచించారు. ఆసుపత్రిలో పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్‌బాబు, గంగారం వైద్యాధికారి డాక్టర్ అవినాష్, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

*తల్లాడ, నవంబర్ 01, ప్రభాతవార్త*



తల్లాడ టౌన్ ఫీడర్‌లో మరమ్మత్తుల దృష్ట్యా నేడు అనగా శనివారం ఉదయం గం. 9.00ల నుండి మధ్యాహ్నం గం. 12.00ల వరకు తల్లాడ, నారాయణపురం, మల్లారం గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తల్లాడ ట్రాన్స్‌కో ఏఈ రాయల ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి, సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజలకు నిస్వార్ధంగా సేలు చేసేది కమ్యూనిస్టులే

## -సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని






*నేలకొండపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:*

ప్రజలకు నిస్వార్ధంగా సేలు చేసేది కమ్యునిస్టులేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు వెల్లడించారు. దేశంలో మతోన్మాద శక్తుల పై పోరాటం చేయాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. సిపిఐ పార్టీ వందేళ్ళ ఉద్యమ ప్రస్తావనను పురస్కరించుకుని శుక్రవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బైరవునిపల్లి గ్రామం నందు పార్టీ ఉద్యమ ప్రస్దానం ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో సిపిఐ పార్టీ బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్బంగా సిపిఐ పార్టీ జండాను ఆపార్టీ సీనియర్ నాయకుడు బాలిన పెదనారాయణ ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ముఖ్యఅతిథి కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ ఎర్రజండా పుట్టిందే పేద ప్రజల కోసమని ఆయన చెప్పారు. సిపిఐ పార్టీకి ఎటువంటి స్వార్ధం లేదన్నారు. నిత్యం ప్రజల మధ్యనే ఉంటూ వారికి జరిగే అన్యాయాన్ని పాలకులు చేస్తున్న తప్పులను ప్రశ్నిస్తూ ఉద్యమిస్తుందని ఆయన చెప్పారు. కమ్యునిస్టు పార్టీలను అంతం చేస్తామని చెప్పిన వారు కాలగర్బంలో కలిసి పోయారని ఆయన చెప్పారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్రమోడి హిట్లర్ లాగా, అమిత్‌షా ముస్సోలినిని మరిపిస్తున్నారని ఆయన అన్నారు. మతాన్ని అడ్డుపెట్టుకుని బిజేపి ప్రజల మద్యన ఘర్షణలు సృష్టిస్తోందని ఆయన విమర్శించారు. ప్రజల కష్టాలు ఉన్నంత వరకు కమ్యునిస్టులు ఉంటారని ఆయన చెప్పారు. ప్రజల సమస్యల పై సిపిఐ శ్రేణులు నిత్యం ఉద్యమించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జాతీయ సభ్యుడు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్‌మౌలానా, సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాదు, జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, సూర్యాపేట జిల్లా ఏఐవైఎఫ్ నిర్మాణ బాధ్యులు బద్దం కృష్ణారెడ్డి, నేలకొండపల్లి మండల సిపిఐ కార్యదర్శి కర్నాటి భానుప్రసాదు, మండల సిపిఐ నాయకులు కనకబండి సీతారాములు, పాల్తియా శ్రీనివాస్, ఏఐవైఎఫ్ పాలేరు నియోజకవర్గం కార్యదర్శి మామిండ్ల శ్రీనాధరెడ్డి, బైరవునిపల్లి గ్రామ మాజీ సర్పంచ్ పెద్దపాక గురవమ్మ, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి పోలంపల్లి నారాయణ, సహాయ కార్యదర్శులు మల్లెబోయిన ఉపేందర్ , చట్టు వెంకన్న, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*కూసుమంచి, నవంబర్ 1 (ప్రభాతవార్త) :*

విద్యుత్‌లైన్ మరమ్మతుల కారణంగా నేడు (శనివారం) విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని పాలేరు సెక్షన్ ఏఈ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటలనుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరాఫరా నిలిపివేస్తామని తెలిపారు. విద్యుత్ సిబ్బందికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## భద్రయ్యను పరామర్శించిన మాజీ ఎంఎల్‌ఏ కందాళ



*నేలకొండపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:*

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రేస్ నాయకుడు నెల్లూరి భద్రయ్యను శుక్రవారం మండ్రాజుపల్లికొత్తూరు గ్రామం నందు పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి పరామర్శించారు. గాయపడిన నెల్లూరి భద్రయ్య ఆరోగ్య పరిస్దితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, పైనంపల్లి, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షులు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, మండల బిఆర్ ఎస్ నాయకులు నంబూరి సత్యనారాయణ, అనగాని నర్సింహరావు, మస్తాన్‌రెడ్డి, రాంబాబు, వెంకన్న, ప్రశాంత్, శ్రీకాంత్, మాదాసు ఆదాం, కాసాని వెంకట్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఇందిరాగాంధీ వర్ధంతి వేడుకలు

*నేలకొండపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:*



మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 40వ వర్ధంతి వేడుకలు గురువారం కాంగ్రేస్ ే స ఎ ా ద ్ ల ్ నియోజకవర్గం కన్వీనర్ బచ్చల కూరి నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు పిఎస్సార్ సెంటర్ నందు స్వర్గీయ ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద పలువురు కాంగ్రేస్ నాయకులు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. దేశానికి స్వర్గీయ ఇందిరాగాంధీ చేసిన సేవలను వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, బొడ్డు బొందయ్య, జెర్రిపోతుల అంజనీ, రేగూరి వాసవి, వంగవీటి నాగేశ్వరరావు, రాయపూడి నవీన్, మామిడి వెంకన్న, మైసా శంకర్, లక్కం ఏడుకొండలు, జెర్రిపోతుల సత్యనారాయణ, దోసపాటి చంద్రశేఖర్, గుడిబోయిన వెంకటేశ్వర్లు, ఆరెకట్ల గురవయ్య, జంగం లక్ష్మినారాయణ, యడవల్లి నాగరాజు, తేజావత్ రామదాసు, తేజావత్ శివాజీ, దేవరశెట్టి రాము, యం.రామకృష్ణ, ఆర్.బాబురెడ్డి, వడ్డె జగన్, మామిడి సుభద్ర, మోర మల్లయ్య, అయితనబోయిన శ్రీనివాసరావు, చెరుకు రంగయ్య, వేల్పుల కృష్ణ, గుండా బ్రహ్మం, కడియాల నరేష్ పాల్గొన్నారు.

## కొత్తకొత్తూరులో సమస్ర దీపాలంకరణ

*నేలకొండపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:*

దీపావళి పర్వదినోత్సవంను పురస్కరించుకుని కొత్తకొత్తూరు గ్రామం లోని శ్రీప్రసాన్నాంజనేయస్వామి దేవాలయ ం నందు గురువారం ఆగ్రామ మాజీ సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ ఆధ్వర్యంలో సహస్ర దీపాలంకరణ చేసారు. అనంతరం శ్రీప్రసాన్నాంజనేయస్వామి దేవాలయ ం నందు ఆయన ప్రత్యేక పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొని పూజలు చేసారు.

## యువత డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలి



*దమ్మపేట, నవంబర్ 1 ప్రభాతవార్త:*

యువత డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలని అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మండల పరిధిలోని లింగాలపల్లి గ్రామంలో గ్రామ పెద్దల సహకారంతో గ్రామ పంచాయతీ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీల ముగింపు కార్యక్రమంలో జారె పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడాకారులను వెన్నుతట్టి ప్రోత్సహిస్తానని క్రీడల వలన శారీరక మానసిక ఆనందమే కాకుండా మెరుగ్గా రాణిస్తే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఆడే గొప్ప అవకాశం వస్తుందని అన్నారు. ఇసేకసడే అంతర్జాతీయ స్థాయిలో వివిధ క్రీడలలో పాల్గొంటున్నవారు ఎక్కువగా గ్రామీణ ప్రాంత మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే అధిక శాతం ఉన్నారన్నారు. ఆటలలో ధనిక, పేద అనే తేడా ఉండదని పట్టుదల శ్రమ ఉంటే ఎవరైనా ఉన్నత స్థానానికి వెళ్ళొచ్చన్నారు. ఇదే క్రమంలో యువత గంజాయి, డ్రగ్స్, మందు, పేకాట లాంటి చెడు వ్యవసనాలకు దూరంగా ఉండాలన్నారు. మైనర్‌లు వాహనాలు నడుపుతూ ప్రమాదాల బారిన పడవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం

*దమ్మపేట, నవంబర్ 1 ప్రభాతవార్త:*



భారత దేశ మొట్టమొదటి మహిళ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ వర్థంతి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇందిరాగాంధీ ప్రధానిగా దేశానికి చేసిన సేవలు మరువలేనివని అన్నారు. దేశానికి ఆమె ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అందించారని అన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిన్నంశెట్టి యుగంధర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 3న రాజేశ్వరపురంలో ఉచిత వైద్య శిబిరం

*నేలకొండపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:*

ఈ నెల 3వ తేదీన ఉదయం 10గంటలకు రాజేశ్వరపురం గ్రామం లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణ నందు భక్తరామదాసు సర్వీస్ సొసైటి ఆధ్వర్యంలో ఉచి వైద్య శిభిరం నిర్వమించనున్నట్లు ఆసొసైటి అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తెల్లగొర్ల చినలింగస్వామి, కోశాధికారి దండా రవీంద్రబాబు శుక్రవారం స్దానిక విలేకరులకు తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు ఉచిత వైద్య శిభిరం కొనసాగుతుందని వారు చెప్పారు. ఈ అవకాశంను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు చెప్పారు.

## వరిలో కంకినల్లి పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఏవో

*కూసుమంచి, నవంబర్ 1 (ప్రభాతవార్త) :*

వరిరైతులు కంకినల్లి పట్ల అప్రమత్తంగా ఉండాలని కూసుమంచి మండల వ్యవసాయాధికారిణి రామడుగు వాణి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెరికసింగారం గ్రామంలో వరిపొలాలను ఆమె రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో కంకినల్లి ఆశించినట్లు గమనించడం జరిగిందన్నారు. దీని నివారణకు స్పైరోమిసిఫెన్ 1మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలనితెలిపారు. కొన్ని పొలాలలో మానిపండు తెగులు కూడా ఆశించినట్లు గమనించడం జరిగిందని నివారణకు ప్రొపికోనజోల్ 1మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అదేవిధంగా వరికోతలు మొదలైన నేపథ్యంలో కోతల విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు పాటించవలసిన నాణ్యత ప్రమాణాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏవోతో పాటు రైతులు పాల్గొన్నారు.

## దమ్మపేటలో దీపావళి సందడి

*దమ్మపేట, నవంబర్ 1 ప్రభాతవార్త:*







మండలంలో దీపావళి పర్వదినాన్ని మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. భక్తులు ప్రత్యేక పూజలు జరిపి ఇంటి ఆవరణలను వివిధ రకాల దీపాళతో ఘనంగా అలంకరించారు. పట్టణ పరిధిలోని గాయత్రీ ఆశ్రమంలో దీపావళి పర్వదినాన్ని పురష్కరించుకొని గాయత్రీ అమ్మవారికి వివిధ రకాల తీపి పదార్ధాలతో అలంకరించారు. అనేక మంది భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలు జరిపారు. యువత పెద్ద ఎత్తున సాయంత్రం వివిధ రకాల బాణసంచా సామగ్రిని కాల్చుతూ సంతోషంగా గడిపారు. బాణసంచా దుకాణాల వద్ద ప్రజల రద్దీ నెలకొంది. మండలంలోని పలు గ్రామాల నుండి వచ్చినవారు పలు రకాల టపాసులను కొనుగోలు చేసి వెళ్ళారు. గండుగులపల్లి తన స్వగృహంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దీపావళి వేడుకల్లో కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. జారె ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. తాటిసుబ్బన్నగూడెంలో మాజీ ఎమ్మెల్యే మెచ్చా దీపావళి వేడుకల్లో పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థికి ఆంగ్లభాష పరిజ్ఞానం అందేలా చర్యలు





**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**మత్తు పదార్థాల అలవాటుపడిన పిల్లలకు కౌన్సిలింగ్**

**వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**మామిళ్లగూడెం పాఠశాలలో ఆంగ్లం పాఠ్యాంశం బోధిస్తున్న తీరును పరిశీలించి**

**విద్యార్థులతో మధ్యాహ్న బోజనం చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, నవంబర్ 01, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి విద్యార్థికి ఆంగ్ల పరిజ్ఞానం అందేలా ఉపాధ్యాయులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. శుక్రవారం మామిళ్లగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలు ఆంగ్ల పాఠ్యాంశం బోధిస్తున్న తీరును జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తరగతిగదిలో విద్యార్థినులతో కలసి కూర్చొని పరిశీలించారు. ఆంగ్ల భాష పట్ల భయం అవసరం లేదని, ప్రతిరోజు ఒకరికొకరు కొంతసేపు ఆంగ్లంలో మాట్లాడుకుంటే భాషను సులువుగా నేర్చుకోవచ్చని అన్నారు. కలెక్టర్ విద్యార్థులతో మమేకమై వారిని ఆంగ్లంలో మాట్లాడించి వారిని చైతన్యపరిచారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై, బోధన ప్రమాణాలు, పాఠశాల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ పాఠశాలల విద్యార్థులు ఆంగ్లం సులువుగా అర్థం చేసుకొని మాట్లాడే విధంగా యూకెస్ లెర్న్ స్పోకెన్ ఇంగ్లీష్ కార్యక్రమాన్ని మన ఖమ్మంజిల్లాలో అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి తరగతిలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి సైతం ఆంగ్ల పదాలు సరిగ్గా ఉచ్చరించి మాట్లాడే విధంగా బోధించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో 80శాతం కంటే తక్కువగా అటెండెన్స్ ఉన్న విద్యార్థుల వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హైస్కూల్ చదివే బాలికలకు పిరియడ్స్ టైంలో పాఠశాలకు గైర్హాజరు కాకుండా పాటించాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. బేస్‌లైన్ పరీక్షను పక్కాగా నిర్వహించి క్రమపద్ధతిలో విద్యార్థుల ప్రమాణాలు పెంచేలా చూడాలన్నారు. పాఠశాలలో పిల్లల, ఉపాధ్యాయుల హాజరు, నాణ్యమైన బోజనం, పాఠ్యాంశాల బోధన విధానం, తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సాధారణంగా ఉపాధ్యాయులకు బాగా చదివే పిల్లలపై శ్రద్ధ ఉంటుందని మన పాఠశాలల్లో తరగతి గదులలో వెనుకబడిన విద్యార్థులపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలలో బాలికల టాయిలెట్ల నిర్వహణపై శ్రద్ధ వహించాలని టాయిలెట్లను రెగ్యులర్‌గా శుభ్రం చేయాలన్నారు. పిల్లలకు చిన్నతనం నుంచి చేతులు కడుక్కునే అలవాటు వచ్చేలా చూడాలన్నారు. పాఠశాలల్లో కొంతమంది విద్యార్థులు మందు, మత్తు పదార్థాలకు అలవాటు పడినట్లు గుర్తించామని, వారి తల్లిదండ్రులకు సమాచారం అందించి కౌన్సిలింగ్ ఇచ్చేందుకు ప్రయత్నించినప్పటికి సఫలీకృతం కాలేదని పాఠశాల హెడ్ మాస్టర్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. పాఠశాలకు పిల్లల హాజరు తక్కువగా ఉందని, రెగ్యులర్‌గా పాఠశాలకు వచ్చేలా చూడాలని, పిల్లలను మానిటర్ చేయాలని కలెక్టర్ సూచించారు. మత్తు పదార్థాలకు బానిస పడిన పిల్లలకు వెంటనే కౌన్సిలింగ్ ఇవ్వాలని, ఇది సులువు కానప్పటికి టీచర్లు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు. మత్తుకు బానిసైనా విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని, మన పిల్లలుగా భావించి ఓపికతో పిల్లలను బాగు చేయాలని, వారికి మత్తు పదార్థాల వల్ల కలిగే నస్టాలను వివరించాలని, క్రీడలు చదువులో వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న బోజనం చేశారు. పాఠశాలలో డైనింగ్‌హాల్ లేకపోవడం, ప్లేగ్రౌండ్ లేకపోవడంతో ప్రత్యామ్నయ ప్రదేశానికి ఆలోచన చేయాలన్నారు. పాత డిఆర్డీవో కార్యాలయ భవనాలను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భవనాల సద్వినియోగం చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్‌శ్రేష్ట, ఏఎంఓ రవి, పాఠశాల హెచ్ఎం లక్ష్మి, ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.



## జాతి ఐక్యతకు పునాదులు వేసిన వల్లభాయ్ పటేల్

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్, అక్టోబర్ 1 – ప్రభాతవార్త:**




జాతి ఐక్యతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ పునాదులు వేశారని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా గురువారం ఐడీవోసీ కార్యాలయంలో రాష్ట్రీయ ఏక్తా దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి కలెక్టర్ జితేష్ వి పాటిల్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పూలమాలలు వేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... జాతి ఐక్యతపై అధికారులు, సిబ్బందితో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ప్రజలంతా బేధాభిప్రాయాలను విడిచిపెట్టి జాతీయ ఐక్యత భావంతో మెలగాలని చెప్పారు. దాస్య శృంఖాలలో చిక్కుకొని సంక్షోభంలో ఉన్న భారత దేశానికి స్వాతంత్ర్యం కావాలని భగత్‌సింగ్ నుంచి మహాత్మాగాంధీ, సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి గొప్ప నాయకులు ఎన్నో ఉద్యమాలు చేశారని అన్నారు. రవి అస్తమించని సామ్రాజ్యాన్ని పారదోలిన గొప్ప మహనీయులు భారత్‌లో ఉన్నారని అన్నారు. స్వాతంత్ర్యం ఇచ్చినట్లు బ్రిటీష్ వారు ప్రకటించినప్పటికీ 500 సంస్థానాలకు అధికారాలు ఇవ్వడంతో ఎన్నో సమస్యలు ఉత్పన్నమయ్యాయని అన్నారు. వందలాది మంది మృత్యువాత పడటంతో ఎంతో చాకచక్యంగా భారత తొలి ఉప ప్రధాని, కేంద్ర హోంశాఖా మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ వ్యవహరించారన్నారు. సంస్థానాలపై సాహసోపేతమైన నిర్ణాయాలు తీసుకొని ఉక్కుమనిషిగా సైనిక చర్యలతో జాతి ఐక్యతకు బాటలు వేశారని అన్నారు. ఆయన చూపిన ఐక్యత మార్గంలో భారత్ నడుస్తూ ప్రపంచ దేశాల సరసన ఐదవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఏర్పడిందని అబివర్ణించారు. ఈ కార్యక్రమంలో సీపీవో సంజీవరావు, బీసీ సంక్షేమాదికారి ఇందిరా, ఏవో రమాదేవి, డీఎంహెచ్‌వో భాస్కర్‌నాయక్‌లు పాల్గొన్నారు.

## తప్పిదాలకు తావులేకుండా పక్కాగా ఇంటింటి సర్వే

**కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**

**ఖమ్మం, నవంబర్ 1, ప్రభాతవార్త:**



రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్ధిక, విద్య, ఉపాధి, రాజకీయ,కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ఈ నెల 6వ తేది నుండి ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను జిల్లాలో పక్కాగా నిర్వహించేలా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఇంటింటి కుటుంబ సర్వేకు సంబంధించి నియోజకవర్గ అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా నివాస ప్రాంతాల్లో ఇళ్ల జాబితాల రూపకల్పన,త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. సర్వేకు కావాల్సిన ఎన్యుమరేటర్ల గుర్తింపు ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. సర్వేకు సంబంధించి బ్యాగులు, స్టేషనరీ సామాగ్రి సేకరణ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఏ ఒక్క నివాస గృహం సైతం మినహాయించబడకుండా పక్కా పరిశీలనతో హౌస్ లిస్టింగ్ చేయాలని, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ముఖ్యంగా మున్సిపల్ పట్టణాల పరిధిలో ప్రత్యేక దృష్టిని కేంద్రికరించాలన్నారు. సర్వేకోసం ఎన్యుమరేషన్ బ్లాక్‌లోని ప్రతి ఇంటికి క్రమానుగత సంఖ్యను కేటాయించాలని ఇళ్ల జాబితా పక్కాగా రూపొందితే సర్వే సమగ్రంగా చేపట్టబడుతుందని అన్నారు. నిర్దేశిత సర్వేప్రణాళికను అనుసరిస్తూ మూడు రోజుల్లోపు హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. ఎక్కడ కూడా డూప్లికేషన్ లేకుండా హౌస్ లిస్టింగ్ చేయాలని ప్రభుత్వ మార్గదర్శకాలను తుచ తప్పకుండా పాటిస్తూ జిల్లాలో సర్వే ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

# పిల్లల సంరక్షణకు పక్కా చర్యలు

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీజ**

**విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్ కమిటీల ఏర్పాటు**

**పిల్లల సంరక్షణపై తీసుకుంటున్న చర్యలను సమీక్షించిన అదనపు కలెక్టర్**



**ఖమ్మం, నవంబర్ 1, ప్రభాతవార్త:**
పిల్లల సంరక్షణకు పక్కా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ అన్నారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో పిల్లల సంరక్షణపై తీసుకుంటున్న చర్యల గురించి సంబంధించిన అధికారులతో సమీక్షించారు. జిల్లాలో పిల్లల సంరక్షణ కోసం తీసుకుంటున్న చర్యలను ప్రతి మూడున ఎలలకు ఒకసారి సమీక్షిస్తున్నట్లు గత 3నెలలుగా తీసుకున్న చర్యల వివరాల నివేదికను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా.పి.శ్రీజ మాట్లాడుతూ జిల్లాలోని విద్యా సంస్థలలో మత్తు పదార్ధాలకు బానిస కావడం వల్ల కలిగే నస్టాలను వివరిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యా సంస్థలో డ్రగ్స్ నిర్మూలన కోసం విద్యాశాఖ, సంక్షేమశాఖ, వైద్యశాఖ, పోలీస్‌శాఖల ఆద్వర్యంలో యాంటిడ్రగ్ యాక్షన్ కమిటీలు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఫోక్సో కేసుల వివరాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఫోక్సో కేసుల ఫైలింగ్, వైద్యుల నివేదికల సేకరణ పక్కాగా జరగాలన్నారు. జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలకు చిన్నారి కార్యక్రమ అమలుపై సర్క్యులర్ జారీ చేయాలని విద్యాశాఖ అధికారికి అదనపు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు పనిచేస్తేవారిని గుర్తించి వెంటనే పాఠశాలలో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. బాల్య వివాహాల నివారణకు పటిష్టకార్యచరణ అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి సోమశేఖరశర్మ, జిల్లా బిసి అభివృద్ది అధికారిణి జి.జ్యోతి, కార్మికశాఖ డిప్యూటీ కమీషనర్ కెవిబి.రెడ్డి, స్కోప్‌స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ప్రసాద్,జాగృతి స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

### శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే కఠినచర్యలు

## 'ట్రాన్స్‌జెండర్'లకు ఎస్ఐ కౌన్సిలింగ్



*మధిర,నవంబర్1(ప్రభాతవార్త*

మధిర పట్టణంలో ప్రజల పట్ల అనుచితంగా వ్యవహరించడం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే కఠికచర్యలు తీసుకుంటామని మధిర పట్టణ ఎస్ఐ ఎన్.సంధ్య ట్రాన్స్‌జెండర్‌లను హెచ్చరించారు. శుక్రవారం టౌన్‌పోలీస్‌స్టేషన్ ఆవరణలో మధిర పట్టణ పరిధిలో ఉన్న పలువురు ట్రాన్స్‌జెండర్‌లను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. దీపావళి సందర్భంగా పట్టణంలోని దుకాణాల వద్ద గుంపులుగా వెళ్లిన ట్రాన్స్‌జెండర్‌లు వీరు అడిగినంత డబ్బులు ఇవ్వకపోతే అసభ్యకరమైన రీతిలో ప్రవర్తించడంతో పాటు అసభ్యపదజాలంతో దూషిస్తూ ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీసేవిధంగా శాపనార్థాలు పెడుతూ వాగ్వివాదానికి దిగినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ వీరిని కౌన్సిలింగ్‌కు పిలిచినట్లు తెలిసింది. ఇకపై మధిర పట్టణ పరిధిలో ఇబ్బందికరమైన చర్యలకు పాల్పడినా, అసభ్యకరరీతిలో వ్యవహరించినా, అర్ధరాత్రి వేళల్లో అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడినా, వివాహాలు,విందులు,ఇతర కార్యక్రమాల వద్దకు వెళ్ళి డబ్బులు డిమాండ్‌చేసినట్లు ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలను తీసుకుంటామని హిజ్రాలకు హెచ్చరించారు. గతంలో కూడా ఇలాంటి హెచ్చరికలు చేసినప్పటికీ,మరోమారు మీ వ్యవహారతీరుల్లో మార్పులు చేసుకోవాలని మరో అవకాశం ఇస్తున్నట్లు ఎస్ఐ సంధ్య తెలిపారు. కాగా మధిర ప్రాంతంలో ఉంటున్న సంచరిస్తున్న స్థానిక స్థానికేతరులుగా ఉన్న హిజ్రాల వివరాలనుపోలీసులు సేకరించారు.

## కార్తీకమాస ప్రత్యేక పూజలకు సిద్ధమైన

### శ్రీశ్రీశ్రీ యంత్రరాజ సహిత కాళేశ్వర స్వామి దేవాలయం






*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త:*

మండల పరిధిలోని వినాయకపురంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ యంత్రరాజసహిత కాళేశ్వర స్వామి దేవాలయం కార్తీక మాస ప్రత్యేక పూజలకు సిద్ధమైంది. ఈ మేరకు దేవాలయ అధ్యక్షులు మోతీ భిక్షం దంపతులు మాట్లాడుతూ అన్ని మాసాల్లో కన్నా అతి పవిత్రంగా భావించే కార్తీక మాసం పురస్కరించుకొని ఆలయంలో స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయన్నారు. నవంబర్ 2 నుండి 30వ తేదీ వరకూ నెలరోజుల పాటు జరిగే కార్తీక మాసంలో భక్తులు భక్తి శ్రద్ధలతో స్నానాలు ఆచరించి పూజా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రతీ రోజు ఉదయం 6గంటల నుండి మద్యాహ్నం 12గంటల వరకూ అభిషేకాలు జరుగుతాయని కావున రెండు తెలుగు రాష్ట్రాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్తీక మాస పూజా కార్యక్రమాలను విజయవంతం చేయాలని స్థల నిర్మాణ ధర్మకర్త అధ్యక్షలు భూక్య భిక్షం, మోతీ తెలిపారు.

## టిటిడి మెంబర్‌ను కలిసిన టిడిపి నాయకులు

*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త:*



తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్‌గా నియమితులైన తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డిని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శుక్రవారం కలుసుకున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నర్సిరెడ్డిని టిటిడి మెంబర్‌గా నియమించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనను కలుసుకొని పుష్పగుచ్చం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ టిడిపి నాయకులు కాట్రం స్వామిదొర, నార్లపాటి శ్రీనివాసరావు, నిమ్మగడ్డ శ్రీనివాసరావు, సుగు అక్షయ్ కుమార్ తదితరులు ఉన్నారు.

## అమరుల సంస్మరణ, వర్థంతి సభను జయప్రదం చేయండి




*గుండాల, ప్రభాతవార్త:*

నవంబర్ 4వ తేదీన ఇల్లెందులో నిర్వహించనున్న జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, నీలం రామచంద్రయ్య సంస్మరణ, వర్ధంతి సభను జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయకార్యదర్శి మస్తాన్, పివైఎల్ జిల్లా ప్రధానకార్యదర్శి పర్శక రవి పిలుపునిచ్చారు. శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, నీలం రామచంద్రయ్యలు నిరుపేద విద్యార్థుల పక్షాన అనేక పోరాటాలు ఉద్యమాలు చేశారని అన్నారు. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం విద్యార్థుల సమస్యలను అనేకం వారు పరిష్కరించారని తెలిపారు. పీడీఎస్‌యూను ఎంతో బలోపేతంగా ముందుకు తీసుకెళ్తున్న సమయంలో ఇరువురిని బూటకపు ఎన్‌కౌంటర్‌పేర కాల్చిచంపారని తెలిపారు. వారి ఆశయాల సాధనకై ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని 50 సంవత్సరాల కాలంలో పీడీఎస్‌యూ ఎన్నో విద్యార్థి ఉద్యమాలకు ముందుండి నడిపిందని గుర్తు చేశారు. నవంబర్ 4న జరిగే సభను ప్రతి ఒక్కరూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రేవంత్ సర్కారు అధికారంలోకి వచ్చి విద్యార్థులకు చేసిందేమీ లేదని అన్నారు. విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీవైఎల్ మండల అధ్యక్షుడు తాటి రమేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

### కార్తీకమాసం పరమ పవిత్రం -కార్తీక మాసం విశిష్టత

*వైరా, నవంబర్01,ప్రభాతవార్త:*



కార్తీక మాసం అన్ని మాసాల్లోకెల్లా అత్యంత పవిత్రమైన మాసం కార్తీక మాసం తెలుగు సంవత్సరంలో వచ్చే 8వ మాసం. ఇది చంద్రుడు కృత్రిక నక్షత్రం ఉండటం ఈ మాసానికి కార్తీకమాసం అనే పేరు వచ్చింది. పరమేశ్వరుడికి అత్యంత ప్రీతికిరమైన మాసం ఇది. ఈ నెల రోజులు శివారాధన చేస్తూ కార్తీక సోమవారాలు ఉపవాసాలు ఆచరిస్తూ ఆ బోలా శంకరుడు అనుగ్రహం పొందడం కోసం ప్రయత్నిస్తారు. ఈ ఏడాది కార్తీక మాసం ఈరోజు నుండే ప్రారంభమవుతుంది. అత్యంత మహా మాన్వితమైన మాసం ఇది. పూజలు, వ్రతాలు ఉపవాసాలు వన భోజనాలతో ఈ మాసం మొత్తం భక్తి పారవశ్యంతో మునిగిపోతుంది. ఈ మాసంలో శివలింగానికి బిల్వ దళాలతో అర్చన చేయడం వలన స్వర్గలోక ప్రాప్తి కలుగుతుందని భక్తులు విశ్వసిస్తారు. కార్తీక మాసంలో వచ్చే పౌర్ణమి కూడా చాలా విశిష్టత ఉంటుంది. ఈ రోజు పవిత్ర నది స్నానం ఆచరించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పున్నమి వెలుగుల్లో కార్తీక దీపాలను వెలిగిస్తారు. వాటిని పారే నీటిలో లేదా చెరువులో విడిచిపెడతారు. ఇక సోమవారాలు అత్యంత విశిష్టమైనవిగా పిలుస్తారు. శివాలయానికి వెళ్లి పూజలు చేసిన వారికి దోషాలు తొలగిపోతాయని ఈతి బాధలు ఉండవని నమ్ముతారు. శివారాధన ప్రదోషకాలంలో చేసే శివారాధనకు విశేషమై ప్రాముఖనయత ఉంటుంది. అలాగే కార్తీక సమాపంలో చేసే దీపారాధన చాలా మహిమ కలిగింది. సాయంత్రం వేళ భక్తులు గుడికి వెళ్లి దీపారాధన చేస్తారు. ఇలా చేయడం వలన జన్మజన్మల పాపాలు తొలగిపోతాయి. కొంతమంది కార్తీక సమాపంలో సోమవారం నాడు 365 వొత్తులతో దీపం వెలిగించి శివుడిని దర్శించుకుంటారు. మాంసాహార నిషిద్ధం కార్తీకమాసంలో భక్తులు మాంసాహారానికి దూరంగా ఉంటారు. ఉల్లి వెల్లుల్లి అంటే వాటిని కూడా దూరం పెడతారు. ఈ మాసం మొత్తం కేవలం పూజలు వ్రతాలు, నోములు జరుపుకునేందుకే విశిష్టమైంది. కార్తీక పురాణం చదివిన వారికి విన్నవారికి ఏడేడు జన్మల పుణ్యఫలం దక్కుతుందని వివాహిత స్త్రీలకు వైధవ్యం రాదని నమ్ముతారు. ఉసిరి పూజ కార్తీక సమాపంలో తప్పనిసరిగా ఉసిరి చెట్టుకు పూజ చేస్తారు. ఉసిరి లక్ష్మీదేవికి ఎంతో ఇష్టమైన నివాసంగా పేర్కొంటారు. అందుకే ఉసిరి చెట్ల క్రింద భోజనం చేయడం చేస్తారు. వీటిని వన భోజనాలు అంటారు. అలాగే ఉసిరి చెట్టు క్రింద దీపం వెలిగిస్తారు. అయ్యప్ప దీక్ష కార్తీక మాసం తొలగి రరోజు నుంచి అయ్యప్ప దీక్షలో ప్రారంభమవుతాయి. 41 రోజులపాటు భక్తులు మండల పూజ దీక్ష చేపడతారు. ఈ సమయంలో భక్తులు కఠినమైన నియమాలు ఆచరిసూనత ఉపవాసం పాటిస్తారు. నలుపు రంగు దుస్తులు ధరించి భక్తులు నిత్యం పూజలు భజనలు పాల్గొంటారు. మకర సంక్రాంతి రోజు మకర జ్యోతి దర్శనం చేసుకొని భక్తులు పునీతులు అవుతారు.

### విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలి




*ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త:*

దేశంలో నరేంద్రమోదీ ఫాసిజానికి రక్షణగా విద్యను కాషాయికరిస్తూ మనువాద భావజాలాన్ని పెంచి పోషిస్తున్న క్రమంలో శాస్త్రీయ దృక్పథంత విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని పీడీఎస్‌యూ ఇల్లెందు పట్టణ కార్యదర్శి ఏ.పార్థసారథి అన్నారు. శుక్రవారం ఇల్లెందు పట్టణం చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్‌లో పీడీఎస్‌యూ పట్టణ ముఖ్యనాయకులు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉస్మానియా యూనివర్సిటీ అరుణతార జార్జిరెడ్డి వారసత్వాన్ని పునికి పుచ్చుకుని విద్యార్థి ఉద్యమ నిర్మాతగా జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ పీడీఎస్‌యూ విద్యార్థి ఉద్యమాన్ని ముందుకు నడిపిస్తూ బడుగు, బలహీన విద్యార్థుల కోసం ఎనలేని పోరాటాలను చేశారని అన్నారు. విద్యార్థుల సమస్యల పట్ల గలమెత్తుతున్న జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, నీలం రామచంద్రయ్యలను రూపుమాపేందుకు 1975లో ఆనాటి ఇందిరా ప్రభుత్వం ఇల్లెందు చీకటిగండ్ల అడవుల్లో చిత్రహింసలకు గురిచేసి కాల్చిచంపారని తెలిపారు. వారి ఆశయాలను కొనసాగిస్తూ వారి బాటలో ముందుకు నడిచే విధంగా వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని ఉద్దేశ్యంతో ఈ నెల 4వ తేదీన ఇల్లెందులో వారి సంస్మరణ సభ,ర్యాలీలను భారీ ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలకు విద్యార్థులు, యువత ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగాధర్ గణేశ్, వినిత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామగ్రామాన అమరుల వర్థంతి సభను నిర్వహిద్దాం



*గుండాల, ప్రభాతవార్త:*

పేద ప్రజల సమస్యలపై తమ జీవితాలనే పనంగా పెట్టి ప్రాణాలను త్యజించిన విప్లవకారుల ఆశయాల సాధనకు వారి స్మృతులను గుర్తు చేసుకుంటూ గ్రామగ్రామాన అమరవీరుల వర్ధంతి వేడుకలను నిర్వహిద్దామని సిపిఐఎంల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు కొమరం సీతారాములు, గుండాల మండల కార్యదర్శి ఆరెం నరేష్ పిలుపునిచ్చారు. గుండాల మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ 1969 ఏప్రిల్ 29వ తేదీన సిపిఐఎంఎల్ పార్టీ ఆవిర్భవించిందని అన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు గోదావరిలోయ పరివాహక ప్రాంతలో దున్నేవారికే భూమి నినాదంతో వేల ఎకరాల పోడు భూములను నరికించి వాటి పట్టాల కొరకు ప్రభుత్వంతో రాజీలేని ఎన్నో పోరాటాలు చేసిందని అన్నారు. ఆపోరాటాలలో భూస్వాముల గుండాల చేతుల్లో, పోలీసుల బూటకపు ఎన్‌కౌంటర్‌లలో అనేక మంది విప్లవకారులు తమ ప్రాణాలను విడిచారని అన్నారు. పేద ప్రజల కోసం తమ ప్రాణాలను త్యజించిన విప్లవకారుల వర్ధంతి వేడుకలను జరుపుకోవడం ఎంతో అవసరమని ఈ నెల 8వ తేదీన కాచనపల్లి అమరవీరుల స్తూపం వద్ద జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు యాసారపు వెంకన్న, పర్శక రవి, బచ్చులసారన్న, ఈసం కృష్ణ, ఈసం మంగన్న, మానాల ఉపేందర్, పూనెం పొట్టేయ్య, గొగ్గెల శ్రీను, కల్తీ నరసింహారావు, భూక్య వెంకన్న పాల్గొన్నారు.

## మూడు మొబైల్ ఫోన్‌లను బాధితులకు అందచేసిన పోలీసులు

**ముదిగొండ నవంబర్ 01, ప్రభాతవార్త :** ముదిగొండ మండలంలో మేడేపల్లికి చెందిన పగిల్ల భూలక్ష్మి, ముదిగొండకు చెందిన దోమల జగదీశ్, అద్దంకి రమేష్‌లు వారి యొక్క మొబైల్ ఫోన్‌లను వివిధ ప్రదేశాలలో పోగొట్టుకోగా వాటిని సిఇఐఆర్ వెబ్‌సైట్ నందు అప్లోడ్ చేసి, సిఇఐఆర్ వెబ్‌సైట్ ద్వారా మొబైల్ ఫోన్‌లు ఆచూకీ కనుగొని అవి వాడుతున్న వారి దగ్గరనుండి సెల్ ఫోన్‌లను రికవరీ చేసి సెల్‌ఫోన్‌లు పోగొట్టుకున్న ముగ్గురు బాధితులకు ఈ రోజు ముదిగొండ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఓ.మురళి పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారి మొబైల్ ఫోన్‌లను అందచేసినారు.

## జాతీయ స్థాయి వాలీబాల్‌పోటీలకు ఎంపికైన కొత్తపల్లి ఆశ్రమ విద్యార్థి

### -విద్యార్థి వరుణ్‌తేజ్‌ను అభినందించిన కొత్తపల్లి హెచ్.ఎం.నర్సింహారావు సిబ్బంది

దుమ్ముగూడెం,ప్రభాతవార్త ::



దుమ్ముగూడెం మండలంలో కొత్తపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న వరుణ్‌తేజ అనే విద్యార్థి అండర్ 17లో జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు పాల్గొనేందుకు ఎంపిక అయ్యాడు. కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న పూసం వరుణ్‌తేజ అనే విద్యార్థి ఇటీవల జరిగిన అండర్ -17లో జరిగిన వాలీబాల్ పోటీల్లో జిల్లా స్థాయిలో రాణించారు. అతని ప్రతిభను చూసి రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేయగా ఇటీవల కరీంనగర్ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో ఆ విద్యార్థి ఉత్తమ ప్రతిభను కనపరిచారు. దీంతో నవంబర్ 6,7,8 తేదీలలో తమిళనాడులో జరిగే జాతీయ స్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీలకు పూసం వరుణ్‌తేజ్‌ను అధికారులు ఎంపిక చేశారు. జాతీయ స్థాయిలో ఎంపిక కావడం పట్ల పాఠశాల హెచ్.ఎం పూనెం నర్సింహారావు, పలువురు సిబ్బంది వరుణ్‌తేజను అభినందించారు. జాతీయ స్థాయిలో కూడా రాణించి కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలకు మంచిపేరును తీసుకురావాలని వారు ఆకాంక్షించారు.

## ప్రభుత్వ పాఠశాలలో సంతోషకరమైన అభ్యసనం

### -కాంప్లెక్స్ నోడల్ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు

దుమ్ముగూడెం,ప్రభాతవార్త ::



విద్యార్థులకు సంతోషకరమైన అభ్యసనంకావాలంటే తప్పనిసరిగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదవాలని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని నర్సాపురం కాంప్లెక్స్ నోడల్ అధికారి బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. నర్సాపురం కాంప్లెక్స్ పరిధిలో వడ్డుగుంపు, రామారావుపేట పాఠశాలలను రిసోర్స్ పర్సన్స్ జీ.దుర్గారావుతో కలిసి శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో మమేకం అయ్యి వారి యొక్క అంతర్గత సామర్థ్యాలను సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులచే తరగతి అభ్యసన సామర్థ్యం తెలుసుకుని పాఠాలు చదివించడం, డిక్టేషన్‌లు రాయించడాన్ని ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఐటీసీ ఎమ్మెల్సీ నిర్మించిన ప్రహరీ గేటు, మరుగుదొడ్లు పిల్లల హ్యాండ్ వాష్ ఉపయోగకరంగా ఉన్నాయని స్వచ్ఛంద సంస్థలు పాఠశాలలను దత్తత తీసుకుని మౌళిక సదుపాయాలు కల్పించాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. అనంతరం పాఠశాల సిబ్బంది విద్యార్థులు, గ్రామస్తులు బెక్కంటి శ్రీనివాసరావును సన్మానించారు. పాఠశాల హెచ్ఎంలు జ్యోతి, ధనలక్ష్మి, పలువురు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వామినాథన్ కమీషన్ సిఫార్సులు అమలు చేయాలి

దుమ్ముగూడెం,ప్రభాతవార్త ::

రైతులు తాము పండించిన పంటలకు మద్దతు ధర అందేలా స్వామినాథన్ కమీషన్ సిఫార్సులను ప్రభుత్వం అమలు చేయాలని సీపీఐ(ఎం.ఎల్) మాస్‌లైన్ ప్రజాపంథ అనుబంధ సంఘ రైతు సంఘం ఏఐకేఎంఎస్ మండల కమిటీ ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. ఆ సంఘం భద్రాచలం డివిజన్ అధ్యక్షుడు సున్నం వీరభద్రం, డివిజన్ నాయకుడు సాయన్న ఆధ్వర్యంలో దుమ్ముగూడెం మండల తహసిల్దార్ మామిడి అశోక్‌కుమార్‌కు శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో రైతు సమస్యలపై ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. స్వామి నాధన్ కమిషన్ సిఫార్సుల మేరకు రైతులు పండించిన పంటలకు సమగ్ర ఖర్చుల ప్రాతిపదికన మద్దతు ధరలు ప్రకటించాలని, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను పెంచి వాటి పనితీరును వేగవంతం చేయాలని, దళారుల అక్రమ దోపిడిని అరికట్టాలని వారు డిమాండ్ చేశారు. ఆ సంఘం నాయకులు రామిచిట్టి, పాల్గొన్నారు.

## ఆనంద దీపావళి

### పటాకుల మోతలు... వెలుగుల దీపాలు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్01:



మండలంలోని దీపావళి పండుగను ప్రజలు అత్యంత ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు. ఇందులో భాగంగా ఇళ్లలో బొమ్మల కొలువులు ఏర్పాటు చేసుకుని నూనె దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలతో ఇంట్లోకి లక్ష్మీదేవిని ఆహ్వానించారు. ఇంటిల్లి పాది పటాకులు కాల్చి దీపాంతలు వెలిగించి ఆనందంగా దీపావళి జరుపుకున్నారు. మనిషి జీవితానికి అద్దం పట్టే చీకటి వెలుగుల రంగేళి దీపావళి పటాకులు, దీపాల వెలుగులతో ప్రజలు సందడి చేశారు. చిన్న పెద్ద అందరూ ఆనందంతో పటాకులు కాల్చారు.ఇండ్ల ముంగిట దీపాలు వెలిగించి కొత్త దుస్తులు ధరించి పండుగ జరుపుకున్నారు.పినపాక ఎమ్మెల్యే పాయంవెంకటేశ్వర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి దీపావళి పండుగ జరుపుకున్నారు. మణుగూరు సబ్ డివిజన్ పోలీస్ అధికారులు ఎమ్మెల్యే పాయంను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ వర్ధంతి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్01:



మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు భారతదేశ తొలి మహిళా ప్రధాన మంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసిన మహానాయకురాలు ఇందిరా గాంధీ అని, ఆమె ఆశయాలను ఆదర్శంగా తీసుకుని అందరం నడవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పిర్నాకి నవీన్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్లకు సర్వే స్టిక్కర్స్

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్01:



మణుగూరు మండలంలో సాంఘీక, ఆర్థిక సర్వే భాగంగా శుక్రవారం ఇండ్లకు సర్వే స్టిక్కర్స్‌వేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. మణుగూరు తహాసీల్దార్ రాఘవరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వర్లు మండలంలో పర్యటించి ఇండ్లకు వేసిన సర్వే స్టిక్కర్స్‌ను పరిశీలించారు. మణుగూరు పట్టణంలో 70, మణుగూరు మండల రూరల్‌లో 106 బ్లాకులలో సర్వే ఉంటుందని, ఈ నెల 3 వరకు ఇండ్లకు స్టిక్కర్స్ వేసి, ఈ నెల 6నుంచి ఇంటింటి సర్వే నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.

## మణుగూరు నుంచి పంచారామాలకు ప్రత్యేక బస్సులు

### - ఆర్టీసీ డిపో మేనేజర్ శ్యామ్‌సుందర్

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్01:



మణుగూరు డిపో నుండి కార్తీక మాసం సందర్భంగా పంచారామాలకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ శ్యామ్ సుందర్ తెలిపారు. ఆయన శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. ఈ నెల 3 నుంచి ప్రతి ఆదివారం రాత్రి 8, 9 గంటలకు మణుగూరు సురక్షా బస్టాండ్ నుంచి బస్సులు బయలుదేరుతాయని ఆయన తెలిపారు. పుణ్యక్షేత్రాను సోమవారం దర్శించుకుని తిరిగి మణుగూరుకు వస్తాయన్నారు. భక్తుల సౌకర్యార్థం సూపర్ లగ్జరీ బస్సులు ఏర్పాటు చేసినట్లు పెద్దలకు రూ.1860, పిల్లలకు రూ.960 రానుపోను ప్రయాణ టికెట్ ధర నిర్ణయించినట్లు, అదేవిధంగా అన్నవరం వెళ్లే భక్తులకు సౌకర్యార్థం డీలక్స్ బస్సులను ఏర్పాటు చేసినట్లు పెద్దలకు రూ.800, పిల్లలకురూ.430 టికెట్ ధరగా నిర్ణయించినట్లు పూర్తి వివరాలకు 9959225963 అనే ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## మణుగూరులో పోలీస్‌ల స్పెషల్ డ్రైవ్

### 56 బైక్‌లు, రెండు ఆటోలు, ఒక ట్రాక్టర్ సీజ్

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్01:



మణుగూరులో శుక్రవారం పోలీస్‌లు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. మణుగూరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో సీఐ సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో నలుగురు ఎస్సైలు సిబ్బందితో కలిసి స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నెంబర్ ప్లేట్‌లేని వాహనాలను, హెల్మెంట్ ధరించకుండా నడుపుతున్న వాహనాలను స్వాధీనం చేసుకుని అన్నింటినీ స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనంతరం మణుగూరు సీఐ సతీష్ కుమార్ వాహన యజమానులకు కౌన్సిలింగ్ నిర్వంచారు. ఈ స్పెషల్ డ్రైవ్‌లో 56 ద్విచక్రవాహనాలు, రెండు ఆటోలు, ఒక ట్రాక్టర్ సీజ్ చేసినట్లు తెలిపారు.

## వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి

### -మణుగూరు పీహెచ్‌సీని పరిశీలించిన జిల్లా వైద్య అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్01:

మణుగూరు మండలంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ భాస్కర్‌నాయక్ శుక్రవారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా మణుగూరు పీహెచ్‌సీని సందర్శించి ఆస్పత్రి పరిసరాలను, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య సిబ్బంది సమయ పాలన పాటించాలని, అన్ని ఆరోగ్య ఉపకేంద్రాలను ఉదయం 9గంటల నుంచి సాయంత్ర 4 గంటల వరకు తెరిచే ఉంచాలని, అందరూ సమన్వయంతో ఇండికేటర్స్‌ను రీచ్ కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఐవో డాక్టర్ బాలాజీ నాయక్, పీవో-ఎన్‌సీడీ మధు, డాక్టర్ శివకుమార్, డాక్టర్ నిశాంత్‌రావు, హెచ్ఈవో గొంది వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

